ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, నవంబరు 15, 2007

12 వ శా. స. XII స. వాల్యూం -- X నంబరు --1

శక సంవత్సరము - 1929, కార్తీకం - 24

## THURSDAY, THE 15th NOVEMBER, 2007

**12 L.A. XII S. VOL-- X No. - 1**

**24 - Kartik, 1929 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాథ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శులు | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ టి.రామచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజా సుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ ఎన్.కె. బెంజమిన్ |
| | | శ్రీ కె. జగన్నాథరావు |
| | | మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
(పన్నెండవ సమావేశము : ఏడవ రోజు)
**గురువారము, నవంబరు 15, 2007**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమము(వాయిదా తీర్మానములను గురించి )
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(అనుబంధము–1)
3. సభాకార్యక్రమము
    1. నోడల్ ఏజన్సీ ఏర్పాటు గురించి
    2. కర్నూలు జిల్లాలో విలేకరులపై జరిగిన దౌర్జన్యం మరియు అరెస్టు గురించి
4. సభా సమక్షము నందు ఉంచిన పత్రము
5. సభాకార్యక్రమము

    కర్నూలు జిల్లాలో విలేకరులపై జరిగిన దౌర్జన్యం మరియు అరెస్టు గురించి (కొనసాగింపు)
6. ప్రభుత్వ బిల్లులు
    1. 2007, ఆంధ్రప్రదేశ్ జీతముల, పింఛను చెల్లింపు, అనర్హతల తొలగింపు (మూడవ సవరణ) బిల్లు
    2. 2007, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విద్యా సంస్థల నిర్వహణ గ్రాంటు (క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినవి)
7. నోడల్ ఏజన్సీ ఏర్పాటుపై గౌరవ ముఖ్యమంత్రిగారి సమాధానం


-------

## సభా కార్యక్రమం
## (వాయిదా తీర్మానములను గురించి )

(వికలాంగులకు పెన్షన్ రు.1000లు ఇవ్వాలి, వికలాంగులకు చేయూత లేదు అనే ప్లకార్డ్స్‌ను టిడిపి సభ్యులు సభలో ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

(సమాధి స్థలాల కేటాయింపుకు సంబంధించిన ప్రభుత్వ జిఒను అమలు చేయాలనే ప్లకార్డ్స్‌ను టిఆర్ఎస్ సభ్యులు సభలో ప్రదర్శిస్తూ అంతరాయం కలిగించసాగారు.)

MR. SPEAKER: First, let me read out the Notices given for various Adjournment Motions.

1) Adjournment Motion given notice of by Sri K Kala Venkat Rao Garu and others regarding " Non-filling up of the vacant posts meant for Physically Handicapped Persons and also the need to enhance pensions and special facilities to them. "

2) Adjournment Motion given notice of by Sri Nayani Narsimha Reddy Garu and others regarding the " Need to implement the Government GO with regard to the allotment of land for Bariyal Grounds to Christians."

3) Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding the " Need to improve the medical facilities in Government Hospitals at District and Taluk Levels for better treatment to the Public."

4) Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu and others regarding "Increase of ISI Acticities in Hyderabad City in the wake of recent Bomb Blast occurred in Mecca Masjid, Gokul Chat and Lumbini Park."

5) Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu Garu regarding "Re-shifting pof Tirumala Engineering College to Metpalli Constitutency which was shifted to Hyderabad"

All the above Adjournment Motions have been Disallowed.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): ఆసుపత్రులలో మందులు లేవు.

శ్రీ ఇ. దయాకర్ రావు (వర్ధన్నపేట): వికలాంగుల సమస్య అండీ ఇది.

(అంతరాయం )

MR. SPEAKER: The Adjournment Motion has been already disallowed. You can raise it utilizing other forms.

శ్రీ నాయని నర్సింహారెడ్డి (ముషీరాబాదు) : గ్రేవ్‌యార్డ్స్‌కు స్థలాలు ఇవ్వాలని చెప్పండి. క్రిస్టియన్సుకు గ్రేవ్‌యార్డ్ లేదు. హైదరాబాదు చుట్టుప్రక్కల 200 ఎకరాల స్థలాన్ని గ్రేవ్‌యార్డ్‌కి ఇప్పించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మీకు జీరో అవర్‌లో అవకాశం వస్తుంది. యు కెన్ రెయిజ్ ది మ్యాటర్. వికలాంగుల ఇష్యూ పైన వుమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ తోబాటు డిజేబుల్డ్ వెల్ఫేర్‌ను కలిపి శాసనసభ కమిటీ ఏర్పాటు చేశాము. ప్రత్యేకంగా వారి సంక్షేమం చూడడానికి ఆ ఫోరమ్‌ను ఉపయోగించుకోవచ్చు. ఈ రోజు ఈ అంశాన్ని లేవనెత్తాలంటే జీరో అవర్‌లో రెయిజ్ చేయండి.

(అంతరాయం )

శ్రీ చాడా వెంకట రెడ్డి: నూటికి 70, 80 శాతం మంది ప్రజలు సర్కారు ఆసుపత్రులలో వైద్యం చేయించుకుంటున్నారు. రోగులు చెట్ల క్రింద ఉంటున్నారు. సర్కారీ వైద్యం మెరుగు చేయడానికి చర్చించవలసిన అవసరం ఉంది. మన్యం అంతా జ్వరాలతో అల్లాడిపోతుంది.

మిస్టర్ స్పీకర్: జీరో అవర్‌లో యు ప్లీజ్ టేక్ ఇట్ అప్. ఈ రోజు ఎమ్ఎస్‌పి రిప్లై ఉంది. నోడల్ ఏజన్సీ స్టేట్‌మెంట్సు ఉన్నాయి. మీరంతా సహకరించండి. క్వశ్చన్ అవర్ కాగానే అవి టేకప్ చేద్దాము. పత్రికా విలేకరుల ఇష్యూ కూడా ఈ రోజు పూర్తి చేద్దాము. దయాకర్‌రావుగారు మీకు ఆప్షన్సు ఇచ్చాను. కైండ్లీ అవైల్ దోజ్ ఆప్షన్స్. జీరో అవర్‌లో టేకప్ చేయండి. వేరే రూపంలో చర్చించాలంటే దానికి మార్గాలున్నాయి. జీరో అవర్‌లో రెయిజ్ చేయండి. రికార్డ్సులోకి వస్తారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) : ఈ బాంబు బ్లాస్ట్‌ల మీద ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి.

శ్రీ నాయని నర్సింహారెడ్డి: రెవిన్యూ మంత్రిగారిని చెప్పమనండి. వారికి 200 ఎకరాలు ఇస్తామని చెప్పమనండి.

శ్రీ జె. రత్నాకర్ రావు: గౌరవసభ్యుడు ఈ ప్రశ్నను నాకు మూడవసారి వేశారు. ఈ ప్రశ్న అయిన తరువాత మాట్లాడండి.

మిస్టర్ స్పీకర్: జీరో అవర్‌లో రెయిజ్ చేస్తే గవర్నమెంట్ విల్ రియాక్ట్ సమ్ హౌ. స్టేట్‌మెంట్సు ఇన్‌కంప్లీట్ ఉన్నాయి. అవన్నీ పూర్తి చేయాలి.

ఉ 8.40

( అంతరాయం )

'' సమాధి స్థలాల కేటాయింపుకు సంబంధించిన ప్రభుత్వ జీవోను అమలు చేయాలి.

క్రైస్తవ సమాధి తోటల కోసం ప్రభుత్వ స్థలాలను కేటాయించాలి.

క్రైస్తవ సమాధి తోటల కోసం గ్రేటర్ హైదరాబాద్ నలువైపులా ఒక్కొక్క చోట 50 ఎకరాల స్థలాన్ని కేటాయించాలి ''

( పై విధంగా రాసిన ప్ల-కార్డులను పట్టుకొని తెలంగాణా రాష్ట్ర సమితి శాసన సభ్యులు నినాదాలు చేయసాగారు )

'' వికలాంగులకు పెన్షను నెలకు వెయ్యి రూపాయిలు ఇవ్వాలి.

వికలాంగులకు లేదు చేయూత.

వికలాంగులకు ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయాలి ''

( పై విధంగా రాసిన ప్ల-కార్డులను పట్టుకొని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు నినాదాలు చేయసాగారు )

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు హౌస్ టైం వేస్ట్ కాకుండా వుండడానికి you can meet me in the Chamber. మినిష్టరు గారితో మాట్లాడి we will find out the way.

SRI G. KISHAN REDDY : I will come to you sir,

MR. SPEAKER : You are welcome. మీరు కూడా. మీకు కూడా అదే చెప్పాను కదా.

శ్రీ నాయని నర్సింహారెడ్డి : మాకు అదే చెప్పండి సర్. ఒక్క మాట రెవిన్యూ మినిష్టరు గారిని చెప్పమనండి. మీ ఛాంబర్‌కు రెవిన్యూ మినిష్టరు గారిని పిలవండి.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

## దేవాదాయ నిధులను ఇతర రంగాలకు మళ్లించుట

ప్రశ్న నెం. 61 (8409)

శ్రీ దేవినేని రాజశేఖర్(కంకిపాడు) - గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని తిరుమల తిరుపతి దేవస్థానాల నిధులతో, ప్రభుత్వం సెంట్రల్ సిలబస్ పబ్లిక్ స్కూళ్లను స్థాపించాలని యోచిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) దేవాదాయ నిధులను వేరే రంగాలకు తరలించకూడదని గౌరవ కోర్టు తీర్పు ఇచ్చిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

**దేవాదాయ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి ( శ్రీ జె. రత్నాకరరావు ):**

అ) లేదండి.

ఆ) అవునండి.

ఇ) 1987, ఆంధ్రప్రదేశ్ ధర్మాదాయ, హిందుమత సంస్థలు, దేవాలయాల చట్టం (చట్టం నెం.30/87) యొక్క 111వ విభాగం క్రింద లేదా చట్టంలోని ఏవైనా ఇతర నిబంధనల క్రింద గాని, పేర్కొనని ఏవేని ఇతర కార్యక్రమాలకు తిరుమల తిరుపతి దేవస్థానాల నిధులను నినియోగించుకూడదని గౌరవ హైకోర్టు ఉత్తరువులు జారీ చేసింది.

శ్రీ దేవినేని రాజశేఖర్ : అధ్యక్షా, ఇప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు క్రింద నవోదయ తరహాలోనే ఏమైనా స్కూల్స్ నిర్మించేటటువంటి ఆలోచన వున్నదా అని మీ ద్వారా అడుగుతున్నాను. అది కాకుండా నవోదయ స్కూల్స్‌ను నిర్మిస్తే వాటికి ఎంత ఖర్చు అవుతుంది? ఎందుకంటే ఇంతకుముందు ~~ఈనాడు~~ పేపర్లోనో, దేనిలోనో చూడడం జరిగింది. స్కూల్స్ నిర్మిస్తే దాదాపు పన్నెండు కోట్ల రూపాయలు సంవత్సరానికి ఖర్చు అవుతాయని రావడం జరిగింది. అదే విధంగా ఇప్పుడు దేవస్థానాల తరపున సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌ను రన్ చేస్తున్నారు. అదే విధంగా మాది కనకదుర్గ దేవాలయం వుంది. చాలా ఇన్‌కం వుంటుంది. మాకు కూడా అక్కడ వున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు ఏమైనా డైవర్షన్ ఇచ్చి అక్కడి హాస్పిటల్ డెవలప్ చేయడానికి ఏమైనా ఆలోచన ప్రభుత్వానికి వుందా అని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ జె. రత్నాకరరావు : అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం వారు 20.5.2007 నాడు బాలాజీ నవోదయ పాఠశాలలను జిల్లాకు ఒకటి చొప్పున ఇవ్వాలని అక్కడ ట్రస్ట్ బోర్డులో నిర్ణయం చేయడం జరిగింది. అయితే, ఆ ట్రస్టు బోర్డు తీర్మానం ఏదైతే ఉందో అందులో ఐ.వి. సుబ్బారావు, విజయసారథిరెడ్డి అని బోర్డు మెంబర్స్ ఇద్దరితో ఒక కమిటీ వేసి, ఆ కమిటీ ద్వారా ~~ఈ~~ బాలాజి నవోదయ పాఠశాలకు సంబంధించిన వివరాలు ఖర్చు ఎంత అనే వివరాలను కూడా వారు అడగడం జరిగింది. కాని, నివేదిక వారి ద్వారా ఇప్పటివరకూ రాలేదు. కాబట్టి, దాని గురించి ఇప్పటికి ఏమి నిర్ణయం తీసుకోలేదు. కాని జిల్లాలకు ఒకటి ఇవ్వాలనే ఆలోచన ఉన్న మాట వాస్తవం. తిరుమల తిరుపతి దేవస్థానం వారు తిరుపతిలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేశారు. అదే విధంగా విజయవాడ అమ్మవారి టెంపుల్ ఉంది. అక్కడ ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కావాలని వారు కోరడం జరిగింది.

అధ్యక్షా, నిబంధనల ప్రకారంగా ఉన్నప్పుడు మేము తప్పకుండా వారి సూచనలకు టి.టి.డి ట్రస్ట్ బోర్డు వారికి తెలపడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

**ప్రభుత్వ ఆసుపత్రులలో కుటుంట ఆరోగ్య సమాచాం నిర్వహణా వ్యవస్థ**

ంపశ్న నెం. 62 (8307)

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి) - గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలో కుటుంబ ఆరోగ్య సమాచార నిర్వహణ విధానం (ఎఫ్ హెచ్ ఐ ఎం ఎస్) పథకాన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అమలు చేయడానికి సుమారు రూ.25.00 కోట్లు మొత్తాన్ని ఖర్చు చేసినప్పటికీ, ఈ పథకం ప్రభుత్వ ఆసుపత్రులలో అమలు జరగడం లేదనే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

**ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ సంభాని చంద్రశేఖర్ ):**

అ) లేదండి. కుటుంబ సంక్షేమ, ఆరోగ్య సమాచార నిర్వహణ విధానం అప్లికేషన్ సాఫ్ట్‌వేరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల (పి హెచ్ సి లు)లో మాత్రమే ఉపయోగించడానికి ఉద్దేశించబడింది, ప్రభుత్వ ఆసుపత్రులలో వినియోగించడానికి ఉద్దేశించినది కాదు.

ఆ) ఈ ప్రశ్న వర్తించదు.

శ్రీ కొమిరెడ్డి రాములు ( మెట్‌పల్లి): అధ్యక్షా, ప్రైమరీ హెల్త్ సెంటర్స్ అంటే ఇవి కూడా ప్రభుత్వ హాస్పిటల్స్ అనే భావనతో ఈ క్వశ్చన్ వేయబడింది. బహుశ ఇది ఈ మంత్రి గారికి సంబంధించింది కావచ్చు. లేదా, ఇంకొక మంత్రి గారికి సంబంధించింది కావచ్చు. ఏదేని కాని 25 కోట్ల రూపాయలు వెచ్చించినప్పటికీ రిజల్ట్స్ అంత సరిగ్గా ఇవ్వలేదు. పి.హెచ్.సిలు గ్రామాలలో ఏవైతే ఉన్నాయో అక్కడ ఈ సాఫ్ట్‌వేర్ అంతగా పనిచేయడంలేదని ముఖ్యంగా నా నియోజకవర్గంలో ఉన్నటువంటి హాస్పటల్స్ విషయం ఒకసారి మంత్రి గారి దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది. ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉందని వ౦నవి చేసున్నాను. ఇబ్రహీంపట్నం పి.హెచ్.సిలో డాక్టర్స్ లేరు, ఏ.ఎన్.ఎమ్ నర్సులు లేరు. ఇంకా కొన్ని గదులు అవసరం ఉంది. అవి కూడా ఇంతవరకూ రాలేదు. మెట్‌పల్లిలో కూడా ఇంతవరకూ గైనకాలజిస్టులు లేరు. కాన్పులు లేకపోతే మహిళలకు ఇబ్బంది జరుగుతుంది. ఒక గైనకాలజిస్టు కావలసి ఉంది. ఇంకా స్పెసిఫిక్ గా 5 గురు డాక్టర్లు కావలసి ఉంది. అట్లాగే ఇబ్రహీంపట్నంలో హెడ్‌క్వార్టర్ గైనకాలజిస్ట్ కావాలి. దేముడు గారు వాళ్ల నియోజకవర్గంలో కూడా ఒక గైనకాలజిస్ట్ కావాలని కోరుతున్నారు.

మిస్టర్ స్పీకర్: ఫ్యామిలీ హెల్త్ ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్స్ హాస్పటల్‌లో ఉన్నాయా లేవా అనేది క్వశ్చన్.

శ్రీ కొమిరెడ్డి రాములు: ప్రైమరీ హెల్త్ సెంటర్ల కోసమని చెప్పాను సార్ వాటిలో. మెట్‌పల్లి ప్రభుత్వ హాస్పటల్‌లో ఒక గైనకాలజిస్ట్, ఒక యం.డి డాక్టర్, 5 డాక్టర్ల పోస్టులు వేకెంట్‌గా ఉన్నాయి. అట్లాగే, ఏడు స్టాఫ్ నర్సుల పోస్టులు వేకెంట్‌గా ఉన్నాయి. బిల్డింగ్స్ విషయమై ఏ మంత్రి గారు చూస్తారో తెలియదు.

మిస్టర్ స్పీకర్: రాములు గారు, ఇప్పుడు డాక్టర్లు లేరని అంటున్నారు. సాఫ్ట్‌వేర్ రిలేటెడ్ క్వశ్చన్ ఇది.

శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా, సార్ మీ స్వంత గ్రామమైన అంబర్ పేట గ్రామంలో అప్పుడు కట్టించిన బిల్డింగే తప్ప ఇంకొక హాస్పిటల్ బిల్డింగ్ ఆ గ్రామంలో లేదు. అట్లాగే మల్లాపూర్, కత్లాపూర్‌లలో కూడా లేవు.

మిస్టర్ స్పీకర్: మీరు అడుగుతున్నారు కాని. ఇది ప్రశ్నకు సంబంధం లేని ఉపప్రశ్న. మీకు సమాధానం రావాలంటే ఇబ్బంది ఉంటుంది.

శ్రీ కొమిరెడ్డి రాములు: ఇది ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌కి సంబంధించినది. ఈ పి.హెచ్.సిలను ఏ మంత్రి గారు చూస్తారో నాకు తెలియదు. ఒకసారి వారు చెప్పినట్లయితే ప్రైమరీ హెల్త్ సెంటర్ మంత్రి గారిని అడుగుతాను.

మిస్టర్ స్పీకర్: రాములు గారు మీరు పూర్తి చేయండి.

శ్రీ సంభాని చంద్రశేఖర్: ప్రశ్నకు సంబంధించినటువంటి అంశాల మీద గౌరవసభ్యులు మాట్లాడలేదు. అయినప్పటికీ రిలవెంట్ విషయాలు వుంటే ప్రశ్నను పరిశీలిస్తాము సార్.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : డీవియేషన్ వద్దు.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఇటీవల మంత్రివర్గ విస్తరణ జరిగింది సార్. విద్యా మంత్రి, వైద్య మంత్రులు ఎవరు, ఏది చూస్తారు, ఎవరు ఏ శాఖకు మంత్రులు అనేది ఒకసారి శాసనసభకు పరిచయం చేసుకోమనండి. ముఖ్యమంత్రి గారు ఉన్నారు. లాస్ట్ టైం కూడా మీకు చెప్పాను. కొత్త మంత్రులను పరిచయం చేస్తామని అన్నారు. మాకు అనుమానంగా ఉంది సార్. ఎవరు ఏ శాఖను చూస్తారు? ఇప్పుడు విద్యా, వైద్య శాఖలకు ఎంత మంది మంత్రులనే విషయం తెలియదు. ఒకసారి ఈ డిపార్ట్‌మెంట్స్ వీళ్లు , ఆ డిపార్ట్‌మెంట్స్ వీళ్లు చూస్తారని మాకు సర్క్యులేట్ చెయ్యమనండి.

మిస్టర్ స్పీకర్: కిషన్‌రెడ్డి గారు, మీరు ఇంతకు ముందు ఇచ్చిన సూచనకు మంత్రులు అందరూ హౌస్‌లో ఉన్నారు. ఇక్కడ హౌస్‌లోనే ఉన్నారు ఆ రోజు. పరిచయం చేసుకోడానికి నిజానికి రెండు సార్లు ప్రయత్నాలు జరిగాయి. మనకు ప్రారంభమే అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌తో స్టార్ట్ అవుతున్నాము కాబట్టి దాని వల్ల కొంత డిలే అవుతుంది.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఒక్క శాఖకు నలుగురైదుగురు మంత్రులున్నారు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: కిషన్‌రెడ్డి గారు, ఇక్కడ ఏదో హాస్యంగా మాట్లాడాలని మాట్లాడుతున్నారు గాని బులిటెన్ అనేది, ఎవరెవరు ఏ ఏ శాఖకు మంత్రులు, ఏమేమి చూస్తారనేది మెదటి రోజే అసెంబ్లీలో ప్లేస్ చెయ్యడం జరిగింది.

ఉ.8.50

విషయాలను ఆషామాషీగా మాట్లాడి సిస్టమ్‌ను బలహీనం చెయ్యడం సరైనది కాదని నా ఫ్రెండ్‌కి మనవిచేస్తున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా, మేడిపల్లి, అంబర్‌పేట, ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్ విషయంలో మంత్రి గారు స్పెసిఫిక్‌గా సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. చంద్రశేఖర్: అధ్యక్షా, ప్రశ్నకు సంబంధంలేని విషయాలు అడిగారు. అయినా, సభ్యులు చెప్పిన దానిని దృష్టిలోపెట్టుకొని తప్పనిసరిగా అమలు చెయ్యడానికి ప్రయత్నం చెస్తాము.

## ప్రయివేటు ఆసుపత్రులు వైద్య సేవల జాబితాను ప్రదర్శించుట

ప్రశ్న నెం.63 (8511)

శ్రీ ఎస్. ఉదయభాను,(జగ్గయ్యపేట) – గౌరవనీయులైన వైద విద్య, ఆరోగ్య బీమా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. ప్రైవేట్ ఆసుపత్రులలో వారు అందిస్తున్న వైద్య సేవల జాబితాను ప్రదర్శించవలసిందింగా వారిని ఆదేశిస్తూ ప్రభుత్వం ఒక జీవోను జారీ చేసిన విషయం వాస్తవమేనా,

ఆ. అయితే, సదరు జీఓ వివరాలేమిటి?

ఇ. సదరు ప్రభుత్వ ఉత్తర్వులను ప్రైవేటు ఆసుపత్రులు ఖచ్చితంగా పాటించేటట్లుగా చూడడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**వైద విద్య, ఆరోగ్య బీమా శాఖ మంత్రి (శ్రీమతి గల్లా అరుణకుమారి)**

అ. అవునండీ.

ఆ. 2002, ఆంధ్రప్రదేశ్ అల్లోపతి ప్రైవేట్ వైద్య సంరక్షణా సంస్థలు (రిజిస్ట్రేషన్, రెగ్యులేషన్) చట్టంలోని 18వ విభాగం క్రింద లభ్యమైన అధికారాలను పురస్కరించుకొని, 2007, ఆంధ్రప్రదేశ్ అల్లోపతి ప్రైవేట్ వైద్య సంరక్షణ సంస్థలు (రిజిస్ట్రేషన్, రెగ్యులేషన్) నియమావళిలోని 9వ నియమం ప్రకారం ప్రైవేట్ వైద్య సంరక్షణా సంస్థలు, రోగుల ప్రయోజనం కోసం వారికి అందించిన ప్రతి రకం సేవకు ఛార్జీ చేసిన రేట్లను రిసెప్షను కౌంటరు వద్ద స్థానిక భాష, ఇంగ్లీషు భాష రెండింటిలోను ప్రదర్శించాలని ఆదేశిస్తూ 28.4.2007 తేదీగల ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ (కె2) శాఖ జీ.ఓ.ఎం.ఎస్.నెం. 135లో ఉత్తర్వులు జారీ చేసింది.

సర్వీసులు, రేట్ల వివరాలను స్పష్టంగా అడ్మిషను సమయంలో రోగులు లేదా వారి సహాయకులకు వివరించాలి.

ప్రైవేటు సంస్థలు ప్రదర్శించవలసిన కనీస సర్వీసుల జాబితా, వాటి రేట్లను సభా సమక్షంలో ఉంచమయింది. అట్టి జాబితా ప్రతిని, రికార్డు కోసం ప్రతి సంవత్సరం జూన్ 1వ తేదీ నాటికి సంబంధిత జిల్లా రిజస్టరింగు అధికారి అయినట్టి జిల్లా వైద్యం ఆరోగ్య శాఖ అధికారికి పంపాలి.

ఇ) చట్టంలోని నిబంధనలు, నియమాల అమలును పర్యవేక్షించడానికి జిల్లా స్థాయి సలహా సంఘాలు (DLC) రాష్ట్ర స్థాయి ` సలహా సంఘాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నది.

శ్రీ ఎస్. ఉదయభాను(జగ్గయ్యపేట): అధ్యక్షా, రాష్ట్రంలో ఇటీవల కాలంలో ప్రైవేట్ నర్సింగ్ హోమ్స్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ కార్పొరేట్ హాస్పిటల్స్ సామాన్య ప్రజానీకానికి అందించే సేవల విషయంలో, ఛార్జెస్ ఎక్కువగా పెంచుతున్నారు. ఒక హాస్పిటల్‌కు, మరొక హాస్పిటల్‌కు ఛార్జెస్ విషయంలో పొంతన ఉండడం లేదు. ఒకే రకమైన జబ్బుకు ఒక హాస్పటల్ ఒక రకంగా ధర చెబితే మరొక హాస్పిటల్ మరొక ధర చెబుతుంది. దానిని ప్రభుత్వం ఏ విధంగా నియంత్రిస్తుంది? ఎస్టిమేట్స్ ఇవ్వడంలో కూడా వ్యత్యాసం ఉంది. జిల్లాలో డిస్ట్రిక్ట్ మెడికల్ ఆఫీసర్ వంటి అధికారులు ఈ కార్పొరేట్ హాస్పిటల్స్ మీద చర్య తీసుకోవడానికి వారికి ఏమైనా అనుమతులున్నాయా? ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ సంఖ్య పెరిగింది. వాటికి తగ్గట్లు , ఇన్ని బెడ్స్ ఉండాలి, ఇంత మంది డాక్టర్లు ఉండాలి, ఈ విధమైన ఫెసిలిటీస్ ఉండాలని ఏమైనా సూచికలు చేస్తున్నారా?. చట్టంలో నిబంధనలు చక్కగా ఉన్నాయి. కాని, వాటి అమలులో వ్యత్యాసం ఉంది. చట్టం అమలులోకి వచ్చిన తరువాత నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కార్పొరేట్ హాస్టిటల్స్ మీద ఇప్పటి వరకూ ఏ విధమైన చర్య తీసుకున్నారు? అలాగే ప్రైవేట్ కార్పొరేట్ హాస్టిటల్స్‌లో రోగులకు అలాట్ చేసే గదుల విషయంలో కొన్ని చోట్ల అయిదు వందల రూపాయల రూమ్ రెంట్ వసూలు చేస్తున్నారు. లక్సరీ ట్యాక్స్ వెయ్యాలని ప్రభుత్వ నిబంధనలలో ఉంది. ఇతర ఛార్జెస్ రోగి మీద వేసి లగ్జరీ ట్యాక్స్ ఎగ్గొట్టడానికిఅవకాశాలున్నాయి. వాటి మీద ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు. ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్‌లో వైద్య సేవలకు ఇతర ఫీజులు చెల్లించడానికి ప్రభుత్వ పరంగా నియంత్రణ చేసే ప్రతిపాదనలు ఏమైనా ప్రభుత్వం వద్ద ఉన్నాయా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి: అధ్యక్షా, ప్రైవేట్ అస్పత్రులలో 28.4.2007 నాడు ఆరోగ్య, వైద, కుటుంబ సంక్షేమ శాఖ ఒక జీవో జారీచేసింది. ప్రైవేట్ ఆసుపత్రులు ఏర్పరచుటకు మరియు ఆస్పత్రులలో ఉండవలసిన వైద్య పరికరాలు, ప్రజలకు అందుబాటులో ఉంచవలసిన సేవలు, వాటి ఛార్జెస్ వివరాలు తెలియపరచడానికి 135లో ఉత్తర్వుల ద్వారా రూల్స్ జారీ చేయడం జరిగింది. ఇటీవల పుట్టగొడుగుల లాగ పుట్టుకొస్తున్న నర్సింగ్ హోమ్స్, ప్రైవేట్ ఆసుపత్రులు వీటన్నిటిలో వైద్య సేవ విధానాలలో ఎక్కువగా మార్పులు ఉన్నందువల్ల ఈ జీవో పాస్ చేసాము. బెడ్ ఛార్జెస్, నర్సింగ్ ఛార్జెస్, మెడిసిన్ ఛార్జెస్ ఇవన్నీ కూడా ఒక ప్యాకేజ్‌గా నిర్ణయించి డిస్‌ప్లే చెయ్యడం జరుగుతోంది. అది చూసిన తరువాత అక్కడ డబ్బు చెల్లించగలమంటే ఆ పేషంట్స్ ఆయా అసుపత్రులలో చేరుతారు. ఆ విధంగా డిస్‌ప్లే చెయ్యకపోతే వారిని ప్రాసిక్యూట్ చెయ్యాలని ఒక జీవో పాస్ చెయ్యడం జరిగింది. ఇంతకు ముందు 2002లో పాస్ చేసినటువంటి విధానాలలో జైలుకు

పంపించాలని రూల్ ఉండేది. దానిని రిలాక్స్ చేస్తూ 2007లో జీవో జారీచేసాము. రూల్స్ రిలాక్స్ చేసి, కమిటీలను వేసి, పొరపాట్లు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని నిర్ణయించడం జరిగింది.

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూలు): అధ్యక్షా, ప్రజలలో హెల్త్ అవేర్‌నెస్ బాగా పెరిగింది. మధ్యతరగతి ప్రజలు కూడా ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి, గవర్నమెంట్ హాస్పిటల్స్‌కి వెళ్తే న్యాయం జరగదని చాలా మంది కార్పొరేట్ హాస్పిటల్స్‌కి వెళ్తున్నారు. వైద్య దోపిడీకి అవి ప్రతిరూపాలుగా మారాయి. వైద్య వృత్తికి అవమానం చేసే విధంగా చాలా మంది బిహేవ్ చేస్తున్నారు. కొంతమంది మాత్రమే సర్వీస్ చేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం ఈ కార్పొరేట్ హాస్పిటల్స్ మీద కొంత నియంత్రణ పెట్టి, తెల్ల కార్డులున్న వారికి, పేద వారికి ఉచితంగా వైద్యం చేసేలా గతంలో మేము ఒప్పించాము. వాళ్లు అంగీకరించామని ఇదే సభలో చెప్పారు. ఆ నిబంధన ఏమైనా ఉందా లేదా? రెండవది, 2007, ఏప్రిల్ 28 న ఒక జీవో జారీ చేసామని మంత్రి గారు అన్నారు. జూన్ 1వ తేదీ లోగా డిస్‌ప్లే చెయ్యాలని, ఆ తరువాత దాని కాపీ డి.యం అండ్ హెచ్.ఓకి పంపించాలని అందులో ఉందని చెప్పారు. ఎన్ని జిల్లాలలో ఇంప్లిమెంట్ చేస్తున్నామని మీకు రిపోర్ట్ అందిందని మంత్రి గారిని అడుగుతున్నాను. ఎన్ని జిల్లాల నుండి అందకుండా ఉంది? ఆ విధంగా చెయ్యని వారిపై ఏ విధమైన చర్యలు తీసుకున్నారు. సలహాసంఘాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సలహాసంఘాల యొక్క విధివిధానాలు ఏమిటి, అందులో ఎవరు ఉంటారు, వారికి ఉండే అధికారాలు ఏమిటి? ఎన్ని జిల్లాలలో ఏర్పాటు చేశారు? దురదృష్టకరమైన పరిస్థితి ఏమిటంటే, గౌరవ ముఖ్యమంత్రి గారు సియంఆర్‌ఫ్ లిబరల్‌గా ఇస్తున్నారు. అందుకు నేను వారిని అభినందిస్తున్నాను. ఈ ప్రైవేట్ ఆసుపత్రులు వాళ్లిచ్చే బిల్స్ ఎన్‌హ్యాన్స్ చేస్తున్నారు. ఎన్‌హ్యాన్స్ చేసి సి.యం.ఆర్.ఎఫ్ నిధులు దుర్వినియోగం చేస్తున్నారు. వాటిని ఎట్లా అదుపులో పెడతారు? గౌరవ ముఖ్యమంత్రి గారు వందల కోట్ల రూపాయలు ఇస్తున్నారు. ఇవి కూడా కార్పొరేట్ హాస్పటల్స్ యొక్క లాభాలలోకి వెళ్తున్నాయి. దయచేసి ప్రభుత్వం స్పందించాలి. చాలా దోపిడీ జరుగుతుంది. వైద్య వృత్తిని దుర్మార్గంగా దోపిడీ వృత్తిగా మారుస్తున్నారు. దయచేసి నియంత్రించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.
ఉ 9.00

శ్రీ టి. హరీష్‌రావు (సిద్దిపేట) : అధ్యక్షా, ఈ రోజు కార్పొరేట్ హాస్పిటల్స్‌లో పేద వారికి అసలు వైద్యం దొరకనటువంటి పరిస్థితి వుంది సార్. ముఖ్యంగా మంత్రిగారు చెప్పినట్లు ఏయే దానికి ఎంత ఛార్జ్ చేస్తున్నారనేది డిస్‌ప్లే పెట్టమని చెప్పమని చెప్పారు మంత్రిగారు. మనకు ఎక్కడో అవసరం లేదు. అసెంబ్లీకి ఫర్లాంగు దూరంలో నాలుగైదు కార్పొరేట్ హాస్పిటల్స్ వున్నాయి. ఏ ఒక్క హాస్పిటల్ లోనైనా కనీసం ఇంతవరకూ దానిని డిస్‌ప్లే పెట్టారా అని మంత్రి గారిని అడుగుతున్నాను. ఈరోజు జీవోలు అమలు జరిపించే బాధ్యత ప్రభుత్వం పై ఉంది. ఏ కార్పొరేట్ హాస్పిటల్‌లో కూడా వాటిని పెట్టిన దాఖలాలు లేవు. ఎందుకంటే, ఇప్పుడు అవసరం ఉన్నా లేకున్నా పేషెంట్లను టెస్టులు చేస్తున్నారు. ఈరోజు అవసరం లేనటువంటి టెస్టులు ఇచ్చి, ఆ టెస్టులన్నీ చేయించి ప్రజలను నానా ఇబ్బందులు పెడుతున్నాయి ఈ కార్పొరేట్ హాస్పిటల్స్. ముఖ్యంగా గౌరవసభ్యులు గఫూర్ గారు చెప్పినట్లు సి.యం రిలీఫ్ ఫండ్‌లో కూడా ఎలాగూ ముఖ్యమంత్రి గారి రిలీఫ్ ఫండ్ వస్తుందని చెప్పి అవసరం లేని శస్త్ర చికిత్సలను వాళ్లు రాస్తూ ఎక్కువగా ఎస్టిమేట్స్ ఇస్తూ ప్రభుత్వ డబ్బును ఈరోజు దుర్వినియోగం చేస్తున్నటువంటి పరిస్థితులు రాష్ట్రంలో నెలకొని ఉన్నాయి. కొన్ని సందర్భాలలో అయితే కార్పొరేట్ హాస్పటల్స్‌లో చనిపోతే డెడ్‌బాడీకి పూర్తి బిల్లు కడితే తప్ప ఇవ్వరు. ఆ డెడ్ బాడీని పెట్టుకొని వాళ్ల బంధుమిత్రులు ధర్నాలు చేస్తున్నటువంటి సందర్భాలు ఈరోజు హైదరాబాద్ కార్పొరేట్ హాస్పటల్స్‌లో చాలా సందర్భాలలో జరుగుతున్నాయి. ముఖ్యంగా కార్పొరేట్ హాస్పటల్స్‌లో కొంత పర్సెంటేజ్ సుమారు 25 శాతం

పర్సెంటేజ్ పేదలకు ఉచితంగా ఇవ్వాలనేటువంటి నిబంధనల మీదనే ఆ హాస్పిటల్స్‌కు ఫెసిలిటీస్‌ను, ప్రభుత్వ స్థలాలను గవర్నమెంట్ తరపున కల్పించినటువంటి సందర్భాలున్నాయి. ఆ ఫెసిలిటీస్ తీసుకున్నప్పుడు చెబుతున్నారు తప్ప తరువాత అటువంటివి అమలు జరిగినటువంటి పరిస్థితి ఎక్కడా కనబడడం లేదు. ముఖ్యంగా ఈ సలహా సంఘాల విషయమై మంత్రి గారు చెబుతున్నారు. ఏ ఒక్క జిల్లాలో అయినా, ఎక్కడైనా రాష్ట్ర స్థాయిలో అయినా సలహా సంఘం అనేది ఏర్పాటు చేశారా? ఆ సలహాసంఘాల సభ్యులను ఏ విధమైనటువంటి వాళ్లను వేస్తారు? దానికి ఏ విధమైన విధివిధానాలున్నాయని మీ ద్వారా మేము ప్రభుత్వాన్ని అడుగుతున్నాము.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, కార్పొరేట్ హాస్పిటల్స్ చాలా దారుణంగా ప్రవర్తిస్తున్నాయి. ఈ మధ్య కాలంలో ప్రభుత్వం ఆరోగ్య శ్రీ అనే కార్యక్రమం పెట్టింది. అందులో మా శ్రీకాకుళం జిల్లాలో కూడా ఒకటి వుంది. అవసరం లేకుండా గ్రామీణ ప్రాంతాలలో శిబిరాలు పెట్టి పేషెంట్లను తీసుకెళ్లి చాలా డబ్బు, ప్రభుత్వ డబ్బు చాలా దుర్వినియోగం అవుతుంది. ఇది మంత్రి గారి దృష్టిలో కూడా పెట్టాము. వివరాలు కూడా ఇచ్చాము. చాలా మందికి అవసరం లేకుండా తీసుకెళ్లి ఆపరేషన్లు చేస్తున్నందువల్ల ప్రభుత్వ డబ్బు దోపిడి జరుగుతుంది. మంత్రి గారికి ఉదాహరణలతో సహా ఇచ్చాము. అయినా సరే ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దీని మీద మీరు దృష్టి పెట్టండి. ఈ డబ్బు, ఏదైతే మీరు ఆరోగ్యశ్రీ లో ఖర్చుపెడుతున్న డబ్బు ప్రభుత్వ హాస్పిటల్స్ మీద ఖర్చు పెడితే సామాన్యుడికి వైద్యం అందడానికి అవకాశం ఉంటుంది. కాని, ఈ డబ్బు వృధాగా ఈ ఆరోగ్యశ్రీ పథకంలో అవసరం లేకుండా చాలా డబ్బు దుర్వినియోగం అవుతుంది. దీని మీద తప్పనిసరిగా ప్రభుత్వం దృష్టి పెట్టాలి. దీనిని నియంత్రణ చెయ్యమని చెప్పి మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: అన్నీ సిమిలర్‌గా వస్తున్నాయి మినిస్టర్ గారు, జస్ట్ నోట్ ఇట్ డౌన్.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలో చెప్పింది ఏమిటంటే, ఈ కార్పొరేట్ హాస్పిటల్స్‌కి సంబంధించినటువంటి వివరాలలో సర్వీసులకు సంబంధించి ఛార్జీల లిస్ట్ ఇచ్చామని అన్నారు. సర్వీసులకు సంబంధించిన వివరాలు ఇచ్చారు కాని దేనికేమి ఛార్జీలు అనే సమాచారం ఇందులో, ఈ టేబుల్‌లో పొందుపరచలేదు. అంటే, ఇక్కడే అర్థం అవుతుంది. అంటే, ఏ హాస్పిటల్‌లో కూడా ఛార్జీలకు సంబంధించిన లిస్టులు డిస్‌ప్లే చెయ్యలేదని అర్థం అవుతుంది. కార్పొరేట్ హాస్పిటల్‌లో ఎంతటి దుర్మార్గాలు సాగుతున్నాయంటే, ఒక రకంగా పేద వాళ్లు వెళ్తే వాళ్లకున్నటువంటిది, ఏదైనా ఉంటే మొత్తం అమ్ముకునే పరిస్థితి ఏర్పడుతుంది. నా నియోజకవర్గంలో స్వయంగా నేను రెండు, మూడు హాస్పిటల్స్‌లో మాట్లాడాను. ఫర్ ఎగ్జాంపుల్ ఒక వైరల్ ఫీవర్ వస్తే, అరవై వేలు, యాభై వేలు, డెబ్బై వేలు ఇట్లా తీసుకోవలసి వస్తుంది. సి.యం గారు ఉదారంగా ఉన్నారు కాబట్టి మేము వెళ్లి మేలు చేయవలసి వస్తుంది తప్ప ఎంత ఘోరంగా ఉందంటే చెప్పడానికి వీలు లేదు. అందువల్ల దానిపై ప్రభుత్వానికి నియంత్రణ ఉండవలసిన అవసరం ఉంది. దీనిపై సలహాసంఘాల సమావేశాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. కమిటీలు వేశామని చెబుతున్నారు. సలహాసంఘాల కమిటీ ఫంక్షనింగ్ అయితే లేదు. రాష్ట్ర స్థాయిలో ఒకసారైనా అవుతున్నాయా లేదా? జిల్లా స్థాయిలో కమిటీలు అవుతున్నాయా లేదా? అసలు దీనిపై నిఘా ఉందా లేదా? దీని పైన పర్యవేక్షణ ఉందా లేదా? అలాంటి పర్యవేక్షణ లేకపోతే మొత్తం ఈ హాస్పిటల్స్‌లో ఎట్లా అవుతుందంటే మొత్తం కార్పొరేట్ హాస్పటల్స్ డీల్ చేస్తున్నాయి. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో డాక్టర్స్ సరిగ్గా లేనందువల్ల, మనకు వైద్యం అందించే పరిస్థితి లేనందువల్ల, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేనందువల్ల వీటి కొరకు ప్రజలంతా కార్పొరేట్ హాస్పటల్స్ పైన

ఆధారపడుతున్నారు. నమ్మకం కుదిరిపోయింది అందువల్ల ఇక్కడ దోపిడి పెరిగిపోయింది. అందువల్ల ఇప్పటికైనా పరిశీలిస్తుందా లేదా అని చెప్పి దానికి సంబంధించిన విషయాలను తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి: అధ్యక్షా, ఈ కార్పొరేట్ హాస్పిటల్స్‌లో దేనికి ఎంతెంత ఛార్జి చేస్తున్నారనేది ఏమీ డిస్‌ప్లే చెయ్యలేదని చెబుతున్నారు. ఛార్జీలు మనం నిర్ణయించేవి కావు. కార్పొరేట్ హాస్పటల్స్‌లో వాళ్లు ఇస్తున్నటువంటి సర్వీసుకు గాను వాళ్లు ఏమేమి చేస్తున్నారో వాళ్లే నిర్ణయించి, డబ్బులు ఇంత ఖర్చు అవుతుందని డిస్‌ప్లే చేస్తున్నారు. దానికి సమ్మతం అయితేనే రోగి ఆ హాస్పిటల్‌లో చేరుతాడు లేకపోతే లేదు. రాష్ట్ర కమిటీలు కొంత ఆలస్యం అవుతున్న మాట నిజం. ఎందుకంటే, ఇంతకుముందు 2002లో పెట్టినటువంటి జీవోకి, 2007లో పెట్టినటువంటి జీవోకి కొంత వ్యత్యాసం ఉంది. ఈ నర్సింగ్ హోమ్స్‌లో ఎవరో ఒకరు చేస్తే, ప్రయివేటు హాస్పిటల్స్‌లో ఎవరో ఒకరు చేస్తే అందరినీ తీసుకొని హాస్పిటల్స్‌ను రద్దు చెయ్యడం, క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుంది. నర్సులు ఒకరిద్దరినీ కమిటీలలో మెంబర్లుగా వెయ్యాలని చెప్పినందుకు దానిని పరిశీలించడం జరుగుతుంది. తొందరలోనేఆ కమిటీలను వెయ్యడం జరుగుతుంది. అదే విధంగా కార్పొరేట్ హాస్పిటల్స్‌లో అయిదు శాతం ఉచిత సేవ అందించడానికి కార్పొరేట్ హాస్పిటల్స్‌కు ఆర్డర్ ఇవ్వడం జరిగింది. ఆరోగ్యశ్రీ గురించి అచ్చన్నాయుడు గారు చెప్పింది నూరు శాతం శుద్ధ అబద్ధం అధ్యక్షా. ఎందుకంటే, ఒకసారి ఏరుకోటలో ఉన్నప్పుడు కలిసి ఈ విధంగా ఆరోగ్యశ్రీలో అంతా దుర్వినియోగం జరుగుతుందని జనరల్‌గా చెప్పారు. అప్పుడు నేను కూడా స్పందించి వారిని అడిగాను. మీరు సాక్షాధారాలను కూడా తీసుకురండి, కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పాను. ఆరోగ్యశ్రీ అంతా శుద్ధ దండగ అని చెప్పడమే సరిపోతుంది వాళ్లకు. కనీసం ఆరోగ్యశ్రీ ఎందుకు పెట్టారు, ఏ విధంగా జరుగుతుందనేది ఒకసారి చూస్తే చాలా బాగుంటుంది. శ్రీకాకుళంలోని పాలకొండ విలేజ్‌కి నేను వెళ్లాను. అక్కడున్న ఒక పేషెంట్ హార్ట్ సర్జరీ చేసుకున్న వారిని చూసాను. చాలా సంతోషపడ్డామని చెప్పారు అధ్యక్షా. ఆ పేషెంట్ మాట్లాడుతూ నేను ఎంతో మంది దగ్గర పని చేసాను, ఎంతో మందికి సేవ చేసాను కాని ఎవరూ నా గురించి పట్టించుకోలేదు. నేను మెడికల్ క్యాంప్‌కి వెళ్లినప్పుడు నువ్వు ఏ పార్టీ, ఏమి అని అడగకుండా నీకు ఏమి జబ్బు అని అడిగి, నాకు నయం చేశారు, నేను ఎప్పుడూ మీకు ఋణపడి ఉంటానని చెప్పి, ఆ పేషెంట్ చెప్పారు. ఈ విషయం పత్రికలలో కూడా వచ్చింది. ఎక్కడైనా సరే, ఈరోజు చెబుతున్నాను. ఆరోగ్యశ్రీని ఎంతో ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి గారు తీసుకొని పేదవాళ్లందరికీ కూడా మంచి జరగాలని, వైద్య సేవలు అందించాలని ఎంతో ఖర్చు అవుతున్నా పేషెంట్స్ అందరికీ బాగు చెయ్యాలనే ఉద్దేశ్యంతో పెట్టింది. అందుకని, మేమందరమూ దీనిలో చాలా ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకుంటున్నాము. ఆ విధంగా కొన్ని విషయాలు నా దృష్టికి వచ్చిన వాటివి, ఎనిమిది హాస్పటల్స్ మేము రద్దు చెయ్యడం జరిగింది. ఏమైనా సరే, ప్రతిపక్షం వారు ఎవరైనా సరే , విషయం ఏదైనా ఉంటే, సాక్షాధారాలతో మాకు ఇవ్వమనండి. తగు చర్యలు తీసుకుంటాము. అంతేకాని, ఆరోగ్యశ్రీ మీద బురద చల్లడం బాగా లేదని చెబుతున్నాము.

(అంతరాయం)

అదే విధంగా సి.యం రిలీఫ్ ఫండ్‌లో దుర్వినియోగం జరుగుతుందని చెప్పడం జరిగింది.

మిస్టర్ స్పీకర్: కమిటీస్ నియామకం గురించి అడిగారు.

శ్రీమతి గల్లా అరుణ కుమారి: వాళ్లు అడిగినందుకు కూడా చెప్పనివ్వండి. వాళ్లు అడిగింది జనం చూసారు. దానికి మేము కూడా సమాధానం చెబితే వాళ్లు కూడా వింటారు. ముఖ్యమంత్రి గారి రిలీఫ్ ఫండ్‌లో మొత్తం రెండు,మూడు లక్షలు ఖర్చు అయినా మేమిచ్చేది ఇరవై, ముప్పై వేలు అధ్యక్షా. కాని, ఇరవై వేలలో ఏమి దుర్వినియోగం జరుగుతుందో వాళ్లను చెప్పమని నేను అడుగుతున్నాను. ఈ కమిటీల నియామకం గురించి అడిగారు. రాష్ట్ర స్థాయి సలహా కమిటీలలో వైద్య, విద్య డైరెక్టర్ సభ్యుడు కన్వీనర్‌గా ఉంటారు. భారత వైద్య అసోసియేషన్ నుండి ఇద్దరు, ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ నర్సింగ్ హోంల అసోసియేషన్ నుండి ఇద్దరు, సంబంధిత వైద్య వృత్తిదారుల సంస్థలు మరియు ప్రఖ్యాతి చెందిన వైద్యంలో ఇద్దరు, వినియోగదారుల ఫోరంలో మరియు సామాజిక కార్యకర్తలు ఇద్దరు, ఆరోగ్య సంబంధిత రంగాలలో ప్రఖ్యాతి చెందిన వృత్తిదారుల నుండి మరియు మహిళా సంక్షేమ సంస్థల ప్రతినిధులు ఇద్దరుంటారు. ఈ రాష్ట్రస్థాయి కమిటీ విధులు, అధికారాలు ఏమిటంటే, రిజిస్ట్రేషన్ విధానంలో సాధించిన ప్రగతిని సమీక్షించడం, చట్టంలోని సరైన పద్ధతులలో నిబంధనలను అమలు చెయ్యడం కొరకు వివిధ కమిటీలకు సరైన సమయంలో సలహాలు ఇచ్చుట.

ఉ.9.10

చట్టంలో సరియైన పద్ధతిలో నియమ నిబంధనలను అమలు చేయుట గూర్చి వివిధ కమిటీలకు సరియైన సమయములో సలహాలు ఇచ్చుట, కాలానుగుణంగా నియమ నిబంధనల్లో మార్పుల గురించి అవసరమైన ముందస్తు నోటీసు లేకుండా సంస్థల తనిఖీలు నిర్వహించుట, వైద్య పరికరములను దిగుమతి చేసుకున్నప్పుడు కేంద్రప్రభుత్వం నుండి పన్ను రాయితీలు లేదా రాష్ట్రప్రభుత్వం నుండి భూమిని పొందిన లేదా ప్రభుత్వ ఉద్యోగులకు రిఫరల్ ఆసుపత్రులుగా గుర్తింపు పొందిన ప్రైవేటు ఆసుపత్రులకు వాటిపై విధించిన షరతులను అమలు పరచుటకు సంబంధించి మరియు పేద రోగులకు, తెల్ల రేషన్ కార్డులు కలిగిన వారికి ఆసుపత్రుల్లో ఉచిత చికిత్స అందించుట కొరకు సంబంధించిన విషయములను రివ్యూ చేయుట కొరకు, మరియు దానిపై సలహాలను ప్రభుత్వానికి సిఫారసు చేయుట. జిల్లా కమిటీకి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి అధ్యక్షుడిగా ఉంటారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నుంచి ఒకరు, ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ హోమ్ నుంచి ఒకరు ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ హోమ్ వారు జిల్లా స్థాయి కమిటీలో సభ్యులుగా ఉంటారు.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్) : అధ్యక్షా, నేను తమ ద్వారా మంత్రిగారిని కోరేది ఒక్కమాట. ఇక్కడ ప్రైవేటు సంస్థలు విధించే కనీస సర్వీసెస్ జాబితాను వాటి రేట్లను సభా సమక్షంలో ఉంచడమైనది అని ఉంది. సర్ మిమ్ములను, మమ్ములను ఈ డిపార్టుమెంట్ దగా చేస్తున్నది. దీంట్లో ఏమన్నా రేట్లు ఉన్నాయేమో చూడండి. నేను తమర్ని కోరేది ఏమిటంటే ఇమిడియెట్‌గా దీనికి సంబంధించిన వాళ్ల మీద చర్య తీసుకోవాలి. మంత్రిగారిని, సభను మిస్‌లీడ్ చేసారు. ఇప్పటికి DM&HO ల దగ్గర ఏ జిల్లాలో కూడా ఈ జబ్బుకు ఇంత అనే లిస్టు రాలేదు. వారు తెగబడి తింటున్నారు. ముఖ్యమంత్రి గారు చాలా ఉదారంగా రెండు వందల కోట్లు ఇచ్చారు. ఇంతకు ముందు ఎప్పుడు జరగని మంచి పని జరిగింది. అయినా పేషెంట్ల మీద అదనంగా డబ్బులు వేసి, పేషెంట్లను ముంచుతున్నారు. నిన్న రాములు అనే వ్యక్తికి కేర్ హాస్పటల్‌లో అవసరం లేకపోయినా వారు ఆపరేషన్ చేస్తామని చెప్పారు అతను పరుగెత్తుకొని నిమ్స్‌కి పోయినాడు. ఏమిటి సర్, ఈరేట్లు , సెల్ ఫోన్‌లకు ఎంత లాభం వస్తున్నదో ఆసుపత్రులకు అంత లాభం వస్తున్నది. దయచేసి మా అందరి పక్షాన మీరు ఇన్‌సిస్ట్ చేయండి. ఇది ప్రజల సమస్య. ఈ రకంగా ఇచ్చిన వాళ్ల మీద మీరు ఇమిడియెట్‌గా చర్య తీసుకోమనండి. DM&HO లకి ఇస్తామన్నారు. ఒక్కరి దగ్గర ఉంటే నేను చెవి కోసిస్తాను. హైదరాబాదు లోనే ఈ పరిస్థితి ఉంటే DM&HO లకి వీళ్లు ఇచ్చారా సార్? మంత్రిగారు ఎంతో

కష్టపడుతున్నారు కానీ ఆమెకు ఏమీ దొరకనివ్వటం లేదు. అదొక ఒక అగాధమైన సముద్రం గా తయారైంది. అందుకని వాళ్ల మీద అర్జెంట్ గా చర్య తీసుకోమనండి.

SRI AKBARUDDIN OWAISI (Chandrayangutta ) : Speaker Sir, all the issues which have been raised are voiced by all my colleagues.

I totally agree with them, but at the same time, I would like to bring very important issue to the notice of the House. There are many Corporate Hospitals to whom Government has allotted lands with an understanding that a specific percentage of treatment shuld be provided to poor patients. A few hospitals have given an agreement that they would give free treatment to the extent of 20%, 30% or 40% to poor patients. The Corporate Hospitals like Apollo is running its hospital on Government land so allotted. How many poor patients are they treating free of cost? A list should be directed to be displayed.

Not only land, there are many corporate hospitals which have 'C' Form with which they get tax exemption for all the equipment they buy. Those hospitals also should provide free treatment. There are also many corporate hospitals which are being supplied with subsidised power. Are they giving free treatment to the poor patients? The most important thing is that the people are preferring corporate hospitals in emergency as the Government hospitals are getting weak and weak day by day. Same is the case with Corporate Colleges like Hyderabad Public School, Mothers' Aliya, Mehabubia College. What are the steps being taken to strengthen the Government hospitals and colleges to avoid monopoly by Corporate sector?

శ్రీ జి.కిషన్‌రెడ్డి : సర్, నోముల నర్సింహయ్య గారు చెవి కోసుకుంటామన్నారు. కార్పొరేట్ హాస్పటల్ కు పంపిస్తే ఏవన్నా తప్పు ఉంటే వాళ్లే కోస్తారు. ఈయన కోసుకోవాల్సిన అవసరం లేదు. ఏదన్నా పనిమీద అక్కడకు వెళితే వాళ్లే కోసుకుంటారు. అధ్యక్షా, ఈ రోజు పేషెంట్స్ కార్పొరేట్ హాస్పటల్ కి వెళ్లటం వరకే వారి చేతుల్లో ఉంటుంది. ఆ తరువాత అంతా హాస్పటల్ వారి చేతుల్లో ఉంటున్నది. పేషెంట్‌ను బయటకు పంపిస్తారా, ఎన్ని సార్లు కోస్తారు, ఎన్ని కుట్లు వేస్తారు అంతా హాస్పటల్ వారి చేతుల్లోనే ఉంది. బడ్జెటు మాత్రం మాది లక్ష రూపాయల బడ్జెటు అని చెబుతారు. MLA లు అందరికీ తెలుసు ఆయా నియోజక వర్గాల వారు హాస్పటల్స్ కి వెళ్లి ఉంటారు. లక్ష రూపాయలు బడ్జెటు చెప్పిన తరువాత అది రెండు లక్షల రూపాయలు అవుతాయా, మూడు లక్షల రూపాయలు అవుతాయా అనేది తెలియని పరిస్థితి. కనీసం అన్యాయం జరిగితే తెలుపుకోవటానికి ఒక సిస్టమ్, ఒక మెకానిజమ్ పెట్టవలసిన పరిస్థితి ఉంది. కార్పొరేట్ హాస్పటల్ లో పేషెంట్ల ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారు అని తెలిసిన తరువాత కంప్లైంట్ చేయటానికి ఒక మెకానిజమ్ పెట్టాల్సిన పరిస్థితి ఉందని మీద్వారా కోరుతున్నాను. ఇంకొక విషయం పేషెంట్లు చనిపోయిన తరువాత కూడా ఆ డెడ్ బాడీస్ మూడు, నాలుగు రోజులు హాస్పటళ్లలో ఉంచుకొని డబ్బులు కడితేనే ఇస్తామంటున్నారు. పేద వాళ్లకు సంబంధించి ఇది చాలా అన్యాయంగా ఉంది. కాబట్టి ప్రభుత్వం ఈ కార్పొరేషన్ ఆసుపత్రుల మీద ఆజమాయిషీ పెట్టడం కోసం, వారిని సరియైన పద్ధతి లో నియంత్రణ చేయడం కోసం ఒక మెకానిజమ్ ఏర్పాటు చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డాక్టర్ యస్.శైలజానాధ్ (సింగనమల) : అధ్యక్షా, ప్రైవేటు ఆసుపత్రులలో సర్వీసులు ఈ రోజున ఒక కమాడిటీగా మారిపోయినాయి. అంతేగాకుండా వినియోగదారుల హక్కులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఈ రోజు చిన్న ఆసుపత్రుల నుండి హైదరాబాదులో ఉన్న పెద్ద ఆసుపత్రుల వరకు

టారిఫ్ డిస్ప్లే చేయకుండా మొత్తం డబ్బులను ఎత్తివేస్తున్న మాట వాస్తవం. ఏవిధంగా మిగతా సేవా రంగాల్లో, మిగతా వ్యాపార రంగాలలోను కఠిన నిబంధనలు వున్నాయో వైద్య, వ్యాపార రంగములో కూడా కఠిన నిబంధనలు అమలు చేయాలి. వాళ్ల వాళ్ల స్థాయిని బట్టి పెద్ద ఆసుపత్రులు పెద్ద రేట్లు, చిన్న ఆసుపత్రులు చిన్న రేట్లు కావచ్చు, ఎంత ఖర్చుకి వారు రక రకాల రోగాలకి వైద్యం చేస్తారనే విషయ చెప్పాల్సిందిగా కోరుతున్నాను. ఇంకొక సభ్యుడు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ గురించి అపోహలు ఉంటే రాష్ట్రమంతా తిరిగి తొలగించుకోవాలని కోరుతున్నాను. ఆరోగ్యశ్రీ అనేది మంచి ప్రోగ్రామ్. దాని మీద అనవసరంగా మాట్లాడవద్దని కోరుతున్నాను.

శ్రీ యస్. ఉదయభాను(జగ్గయ్యపేట) : అధ్యక్షా, ఈ వైద్య సేవలు అందించే విషయంలో, కార్పొరేట్ ఆసుపత్రులలో రుసుములు తీసుకునే విషయంలో ఇప్పటి వరకు ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఎక్కువ రుసుములు తీసుకున్న ఆసుపత్రుల మీద చర్య తీసుకున్నారా? చర్య తీసుకుంటే ఆ ఆసుపత్రి పేరు చెప్పమని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, సభ్యులు అడిగిన ప్రైవేట్ ఆసుపత్రులకు కేటాయించిన భూముల వివరాలు ప్రస్తుతం నావద్ద లేవు. వివరాలను సేకరించి తరువాత నేను సభ్యులందరికి తెలియచేయడం జరుగుతుంది. అదే విధంగా ప్రకటించిన చార్జీల కంటే ఎక్కువ ఛార్జీలు వసూలు చేస్తున్న ఆసుపత్రుల మీద చట్ట ప్రకారం తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

(శ్రీ నోముల నర్సింహయ్య చే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : రేట్లు ఏ విధంగా ప్రకటించారో డిస్ప్లే కావటం లేదని అంటున్నారు.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, రకరకాల రేట్లు ఉంటాయి, 10 పడకల ఆసుపత్రులు, 20 పడకల ఆసుత్రులు ఉంటాయి. కొన్ని ఆసుపత్రులలో ఎక్కువ సౌకర్యాలు ఉంటాయి. కొన్ని ఆసుపత్రులలో తక్కువ సౌకర్యాలు ఉంటాయి. వారి వారిని స్థితిని బట్టి వారి ఛార్జ్ చేస్తున్న రేట్లను డిస్ప్లే చేయడం జరుతుంది.
ఉ.9.20

వారి వారి స్థాయిని బట్టి వారి ఛార్జీలు డిస్ప్లే చేయడం జరుగుతుంది. రోగి ఆ ఛార్ట్‌ను చూసుకొని ఆ ఆసుపత్రిలో చేరాలా, వద్దా అని నిర్ణయించుకోవచ్చు. కానీ ఇంతవరకు ఏ ఆసుపత్రివారు కూడా వారు చెప్పినట్లు లిస్టు తయారుచేయలేదు. మొట్టమొదట్లోనే చెప్పాను. హాస్పిటల్స్‌లో వారు అందచేసే సర్వీసులనుబట్టి ఛార్జీలు వసూలు చేస్తారు.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్‌గారూ, ముందు మీరు వారు అడుగుతున్న ప్రశ్న పూర్తిగా వినండి.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, హాస్పిటల్స్ ఛార్జ్ చేసే రేట్లు డిస్ప్లే చేయమని మేం అడుగుతున్నాం .

శ్రీమతి గల్లా అరుణకుమారి: వారు అందజేసే సర్వీసులకు వసూలు చేస్తున్న ఛార్జీలను డిస్ప్లే చేయమని ఆదేశాలిస్తాం . ఆ ఆదేశాలను పాటించకపోతే వారిపై తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది.

కొంతమంది ప్రతిపక్ష సభ్యులు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఇచ్చే మొత్తాలు దోపిడీ జరుగుతున్నాయని అన్నారు.

(అంతరాయం)

నోముల నర్సింహ్మయ్యగారి సిఫార్సులమేరకు ముఖ్యమంత్రిగారి సహాయ నిధి నుంచి కోటీ ఇరవై తొమ్మిది లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. దానిలో ఏమీ మోసం జరగలేదు. మా దగ్గర ఎవరెవరికి ఎంత మొత్తం మంజూరు చేసిందీ పూర్తి వివరాలున్నాయి. నర్సింహ్మయ్యగారు ఆ నిధి నుంచి ఎక్కువ మొత్తం మంజూరు తీసుకున్నారు.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారూ, వారు అడిగిన ప్రశ్న ఏమంటే సీయం రిలీఫ్ ఫండ్ నుంచి ప్రైవేట్ హాస్పిటల్స్‌వారు ఎక్కువ రేట్లు పెంచి క్లెయిం చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ ఎం .ఏ.గఫూర్: అధ్యక్షా, మంత్రిగారు ఆ రకంగా మాట్లాడవచ్చా? మేం చెప్పేది వినమనండి.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారూ, మీరు ఛైర్‌ను అడ్రస్ చేసి చెప్పండి.

శ్రీమతి గల్లా అరుణకుమారి: అధ్యక్షా, వారు అడిగినదానికి సమాధానం చెబుతున్నాను. సభ్యులు అడిగిన మరొక ప్రశ్న ఏ ఏ ఆసుపత్రులకు ఎంతెంత భూమి ఇచ్చారని అడిగారు. ఆ వివరాలు గౌరవసభ్యులందరికీ పంపించడం జరుగుతుంది.

శ్రీ నోముల నర్సింహ్మయ్య: అధ్యక్షా, మంత్రిగారికి నేను అడిగిన ప్రశ్న అర్థం కాలేదు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రికి పదే పదే కృతజ్ఞతలు చెప్పాను. ఆ విషయం మంత్రిగారు అర్థం చేసుకోలేదు. నేను కోటి రూపాయలు పైగా పేషెంట్లకు ఇప్పించానని చెప్పారు. ముఖ్యమంత్రిగారు ప్రతిపక్షంలో ఉన్న నాటి నుంచి ప్రజలకోసం ఏమి కావాలన్నా మేం అడుగుతున్నాం . ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిధులు మంజూరైన తరువాత కూడా ఆసుపత్రివర్గాలు బిల్లులు ఎక్కువగా వేసి రోగుల వద్దనుంచి ఎక్కువ మొత్తాలు గుంజుతున్నారు. హాస్పిటల్స్ వసూలు చేస్తున్న ఛార్జీల లిస్ట్‌ను డిస్‌ప్లే చేయమని మేం అడుగుతున్నది. ఇప్పుడు డిస్‌ప్లే చేస్తున్నారా? లేదా? ఇప్పటికీ డిస్‌ప్లే చేయకపోతే ఎప్పటిలోగా డిస్‌ప్లే చేయించడానికి చర్యలు తీసుకుంటారు అని అడుగుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారి: అధ్యక్షా, ఆసుపత్రి వర్గాలను ఛార్జీల పట్టికను డిస్‌ప్లే చేయమని తప్పకుండా కోరతాం .

శ్రీ నోముల నర్సింహ్మయ్య: అధ్యక్షా, మంత్రిగారు డిస్‌ప్లే గురించి వెంటనే ఆదేశాలివ్వమని కోరుతున్నాను. డిస్‌ప్లే చేయని ఆసుపత్రులమీద చర్యలు తీసుకొంటారా అని అడుగుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారిః అధ్యక్షా, ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిన తరువాత కూడా డిస్‌ప్లే చేయని ఆసుపత్రులమీద నెలరోజుల్లో చర్యలు తీసుకొంటామని సభకు తెలియజేస్తున్నాను.

## పంట నష్టానికి రైతులకు నష్టపరిహారం చెల్లింపు

ప్రశ్న నెం . 64 (8643)

సర్వశ్రీ డి.నరేంద్రకుమార్ (పొన్నూరు) కె.అచ్చన్నాయుడు, వి.నరేందర్‌రెడ్డి(మహబూబాబాద్) పి.సుజాత(ఆచంట) కె.హరీశ్వర్‌రెడ్డి (పరిగి) సిహెచ్ రాజేశ్వరరావు(సిరిసిల్ల) - గౌరవనీయులైన రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖా మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలో కరవు, భారీ వర్షాలవల్ల రైతులు నష్టపోయిన పంట విస్తీర్ణం ఎంత;

ఆ) పంటలు వేసిన భూమి విస్తీర్ణాన్ని, నష్టపోయిన పంట భూముల విస్తీర్ణాన్ని అంచనా వేసేందుకు ఏదేని సర్వే జరపటం జరిగిందా;

ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి;

ఈ) చెల్లించాలని ప్రతిపాదించిన పంట వారీ నష్టపరిహారం ఎంత?

**రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖామంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు)ః**

అ) అవునండి. ప్రకాశం, చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ వంటి 9 జిల్లాలలోని 298 మండలాల్లో కరవు కారణంగా 2006-07 ఆర్థిక సంవత్సరంలో 6,63,671 హెక్టార్ల విస్తీర్ణంలో పంట నష్టం జరిగింది. నష్టపోయిన రైతులకు కలామిటీ రిలీఫ్ ఫండ్ ప్రమాణాలననుసరించి వ్యవసాయ, ఉద్యానవన పంటలకు ఉత్పాదక సబ్సిడీని సమాకూర్చడానికి గాను వ్యవసాయ కమీషనర్ మరియు డైరక్టర్‌కు ప్రభుత్వం రూ. 113.88 కోట్ల మొత్తాన్ని మంజూరు చేసింది. 2007-08 ఆర్థిక సంవత్సరంలో కరవు కారణంగా పంట నష్టం ఏదీ జరగలేదు. జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో, అక్టోబరు మొదటివారం, చివరివారంలోనూ భారీ వర్షాలు, వరదలు కారణంగా ఈ సంవత్సరం పంట దెబ్బ తిన్నది.

ఆ) అవునండీ. ఇటీవల సంభవించిన వరదల కారణంగా దెబ్బతిన్న పంటలను సర్వే చేయడానికి రెవెన్యూ, వ్యవసాయ శాఖాధికారులతో బృందాలను ఏర్పాటుచేయడమయింది. పంట నష్టాన్ని అంచనా వేసే ప్రక్రియ చురుకుగా జరుగుతున్నది.

ఇ) వర్షాలవల్ల నష్టపోయిన జిల్లాలు, పంట దెబ్బతిన్న విస్తీర్ణం వివరాలు, సబ్సిడీ విడుదలచేసిన వివరాలు రాతపూర్వక సమాధానంలో వివరంగా తెలియజేయడమైంది.

ఈ) వ్యవసాయ శాఖ కమీషనర్ మరియు డైరక్టర్‌నుండి తుది అంచనా నివేదికలు అందిన తరువాత కలామిటీ రిలీఫ్ ఫండ్ ప్రమాణాలననుసరించి నష్టపరిహారాన్ని చెల్లించడం జరిగింది.

శ్రీ డి. నరేంద్రకుమార్ః అధ్యక్షా, మంత్రిగారు 2006-07 సంవత్సరంలో కరవు వలన నష్టపోయిన జిల్లాల వివరాలు చెప్పారు కానీ ఈ సంవత్సరంలో వచ్చిన వరదలవల్ల గానీ, తుపానులవల్ల గానీ జరిగిన నష్టం వివరాలు గానీ మంత్రిగారి సమాధానంలో లేవు. కావున వాటిని వివరించవలసిందిగా మంత్రిగారిని మీద్వారా

కోరుతున్నాను. ఎందుకంటే 2006-07 సంవత్సరంలో శ్రీకాకుళం జిల్లాలో వరదలు వచ్చాయి, కృష్ణా, గుంటూరు జిల్లాలో ఓగ్ని తుఫాను వచ్చి లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. కానీ వాటికి సంబంధించిన వివరాలు వారి సమాధానంలో లేవని నేను గుర్తుచేస్తున్నాను. కావున వాటిని సభ ముందు ఉంచాలని మీద్వారా కోరుతున్నాను. అదే విధంగా ఈ సంవత్సరం కురిసిన అధిక వర్షాలవల్ల అనగా జూన్, జూలై, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ఏ ఏ జిల్లాలలోని రైతాంగం ఎంత నష్టపోయారో, ఆ వివరాలు సభ ముందు ఉంచాలని మంత్రిగారిని నేను కోరుతున్నాను.

శ్రీ కె.అచ్చన్నాయుడుః అధ్యక్షా, ఈ సంవత్సరం జూన్, జూలై, ఆగస్టు నెలల్లో వరదలు మొదలాయ్యాయి. నేను మీద్వారా మంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరేదేమంటే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనగా 2004 నుంచి గత నెల అక్టోబరు వరకు వరదలవల్లగానీ, కరవువల్లగానీ తీవ్రమైన పంట నష్టం జరిగింది. కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత కేంద్రం నుంచి మన రాష్ట్రానికి నిధులు తెచ్చుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. 2004 నుంచి ఇప్పటివరకు ఎంత నష్టం జరిగింది? మీరు కేంద్రానికి నష్టం అంచనాలు పంపించారా? కేంద్ర ప్రభుత్వం నుంచి ఎంత మొత్తంలో నిధులు రాష్ట్రానికి వచ్చాయి అనే వివరాలు మంత్రిగారు చెప్పాలి. రెండో విషయం వరదలు వచ్చి పంట నష్టం జరిగినపుడు మీరు నష్టపరిహారం ఇస్తున్నారు. వరదలవల్ల చాలా ప్రాంతాలలో ఇసుకమేటలు వేసి కొన్ని సంవత్సరాలు పంట పండించడానికి వీలు కావడంలేదు. ఇసుకమేటలను తొలగించడానికి ఏ జిల్లాలో కూడా ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. ఒకవేళ ఏ జిల్లాలోనైనా నిధులు ఇచ్చి వుంటే సభకు తెలియజేయాలి. మూడవ విషయం వరదలు వచ్చినపుడు చాలావరకు వరి ధాన్యం తడిసిపోయి నష్టం జరుగుతున్నది. రంగు మారిన ధాన్యాన్ని కొనమని ప్రభుత్వం ఆదేశాలైతే ఇస్తున్నది కానీ ఎక్కడా ఆ ఆదేశాలు అమలుకావడంలేదు. అలాగే పత్తి గానీ, వరి ధాన్యం గానీ వరదలవల్ల రంగు తగ్గి నాణ్యత లోపిస్తే ఆ ఉత్పత్తులను కొనడానికి ఏమి ఏర్పాట్లు చేస్తున్నారో తెలియజేయమని కోరుతున్నాను.

ఉ. 9.30

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, వరదలు వచ్చినప్పుడు వరి ధాన్యం చాలా వరకు తడిసిపోయి నష్టం జరుగుతుంది. రంగు మారిన ధాన్యాన్ని కొనమని మీరు ఆదేశాలైతే ఇస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాలో జూన్, జులై , ఆగస్టు మాసాల్లో ఇప్పటికి 5 పర్యాయాలు వరదలు వచ్చి చాలా నష్టం జరిగినా ప్రభుత్వం నుండి ఇంతవరకు సహాయం అందలేదు. మంత్రి గారు మొన్న డిడిఆర్‌సి మీటింగులో ఇన్‌చార్జి మంత్రి గారి దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వానికి నివేదికలు పంపించారు. డబ్బులు రాలేదు కాబట్టి మేము ఇవ్వలేక పోతున్నామని ఇన్‌చార్జి మంత్రి గారు చెప్పారు. జూలైలో వరదల వల్ల నష్టపోయినా, నేటివరకు నివేదికలు పంపించామనే చెబుతుంటే అక్కడ రైతాంగానికి ఏమి న్యాయం జరుగుతుంది? ఇంకొకటి అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో వ్యవసాయంతో పాటు జీడిమామిడి , కొబ్బరి పంటలకు కూడా భారీ స్థాయిలో నష్టం జరిగింది. కాని ఉద్యానవన పంటలకు నష్టపరిహారం ఇవ్వకూడదని వారు నిర్ణయించారు. మా జిల్లాలో వరి ధాన్యం ఎంత ఉన్నదో అదే విధంగా కొబ్బరి, జీడిమామిడి కూడా ఉన్నది. వాటికి కూడా నష్టపరిహారం చెల్లించమని మీ ద్వారా మంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

డాక్టర్ జీ. చిన్నారెడ్డి : అధ్యక్షా, భారీ వర్షాల వల్ల ఈ సంవత్సరం నష్టపోయిన పంటల వివరాలు ఇవ్వడం జరిగింది. ఇది హెక్టార్లలో కూడా ఇచ్చాము. దానికి అవసరమైన సర్వే జరిగి సంబందిత

డిపార్టుమెంటు వారు పూర్తిగా ఇన్‌పుట్ సబ్సిడీ వివరాలు కూడా ఇవ్వడం జరిగింది. అక్టోబరు మొదటి వారము 4 వ తేది నుండి 6 వ తేది వరకు ఇక్కడ పడినటువంటి వర్షాల వల్ల 14,475 హెక్టార్లు, అలాగే సెప్టెంబరు నాల్గవ వారంలో 25 నుండి 28 వరకు 31,111 హెక్టార్లు పంట నష్టపోవడం జరిగింది. ఇప్పటికి ఈ సెప్టెంబరు లో వచ్చిన నష్టానికి లాస్‌కు తప్ప మిగాతా వాటికి నష్టపరిహారం రిలీజ్ చేయడం జరిగింది. ఈ 2006-07 సంవత్సరాలలో వచ్చిన కరువులు, వరదలు గురించి వివరాలు అడిగారు. ఈ మధ్యనే 13 జిల్లాలకు మాత్రమే ఇవ్వడం జరిగింది. ఇప్పుడు డీటైల్డుగా వస్తే పోయిన సంవత్సరం గురించి అడుగుతున్నారు. పోయిన సంవత్సరం పెద్ద మెత్తం అగ్ని వల్ల నష్టం జరిగింది. మీరు అనుమతిస్తే తరువాత వివరాలు పంపించడానికి ప్రయత్నిస్తాం.

శ్రీ ఇ. దయాకర్ రావు : దెబ్బతిన్న ధాన్యం పంట నష్టం గురించి మంత్రి గారు వివరాలు తెలియచేస్తున్నారు. ఆ వర్షాల వల్ల ప్రత్తి , వరి , మొక్కజొన్న పంటలు బాగా దెబ్బ తిన్నాయి. ఈ రోజు మార్కెటుకు 80% నాణ్యత లేని ప్రత్తి వస్తుంది. వర్షాలకు తడవడం మూలాన మంచిగా ఉన్న దానికి మాత్రమే క్వింటాలుకు రూ. 2100 లు పడుతుంది. అయితే ఈ 80% తడిసిన నాణ్యత లేని ప్రత్తిని మాత్రం క్వింటాలుకు రూ. 800 , 900 కు అమ్ముతున్నారు. అలాగే మొక్కజొన్న . మంచి మొక్కజొన్నకు రేటు వస్తుంది. కాని దెబ్బతిన్న మొక్కజొన్న మార్కెట్‌లో 80% ఉన్నది. అది కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ఏమైనా ఏర్పాట్లు చేస్తున్నదా? అలాగే వరి కూడా. కోతకు వచ్చే సమయంలో వర్షాలు పడుతున్నాయి. గతంలో లాగా మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు చేయడానికి ప్రభుత్వం చొరవ తీసుకొని ఏమైనా ఏర్పాట్లు చేస్తున్నదా?

డాక్టర్ జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, ఇది మంచి suggestion. ఇప్పటి వరకు ప్రభుత్వాలలో జరుగుచున్నది. కాని డిసాస్టర్ మేనేజ్‌మెంటు వారు ఈ వ్యవహారాన్ని చూడరు. సంబందిత డిపార్టుమెంటు వారే సపరేటుగా క్వశ్చన్ వేస్తే డిటైల్డ్‌గా జవాబు చెబుతారు. అలాగే దెబ్బ తిన్న , రంగు మారిన వరి ధాన్యం, ప్రత్తి ఇతర పంటలకు సంబందించిన వారైతే డిటైల్డ్‌గా గా వివరాలు చెప్పగలరు. ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులకు సంబందించిన వివరాలు, స్టాటి స్టిక్స్ సపరేటుగా అడిగితే ఇవ్వడం జరుగుతుంది. ఈ సంవత్సరం మన అదృష్టం ఏమంటే ఇప్పటివరకు ఒక మండలం కూడా కరువు బారిన పడకుండా రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయి. ఈ సంవత్సరం అన్ని ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున పంట వస్తున్నది. వ్యవసాయశాఖ చేసిన ప్రయత్నాల వల్ల కానివ్వండి, వాతావరణము కలసి రావడం వల్ల , క్రొత్త ప్రాజెక్టుల వలన ఆయకట్టు రావడం వలన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ సంవత్సరం వచ్చిన వరి పంట దిగుబడి ఇంకెప్పుడు ఉండదని నా అభిప్రాయం. దీనిని నిజంగా అందరము అభినందించాల్సిన విషయం. వంద లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి ఉంటుందని ప్రభుత్వం అంచనా వేసింది. మంచి వాతావరణం రాష్ట్రంలో ఉంది. అదృష్టవశాత్తు టైడల్ తుఫాను గురించి నిన్న మెట్రాలజీ డిపార్టుమెంటు వారు ముందుగా మనలను హెచ్చరించారు. గురించి. అద ృష్టవశాత్తు అది West Bengal, Bangladesh వైపు వెళ్ళడం వలన మనం సేవ్ అయ్యాం. ఆ పరిస్థితి ఇలాగే ఉండాలని భగవంతుడిని కోరుకుంటున్నాను. పోతే ఇతర వివరాలు గురించి చెప్పారు. రాష్ట్రంలో అక్కడ క్కడ నెల్లూరు, కర్నూలు మరియు ఇతర ప్రాంతాలలో పంటలు దెబ్బతిన్నాయి. దీని పరిష్కారానికి ప్రభుత్వం రెండు రకాల పద్ధతులను అనుసరిస్తుంది. ఒకటి, నేడు తక్షణమే ఇన్‌పుట్ సబ్సిడి ఇచ్చే కార్యక్రమంగా చేయడం. రెండవది అక్కడ పర్మినెంటుగా ఆ నదులకు చుట్టు ప్రక్కల వున్న ప్రాంతాలను శాశ్వతంగా మోడరనైజ్ చేయడానికి శాశ్వత ప్రణాళికలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పుడు కొన్ని ప్రాంతాలకు సహాయం అందలేదని అంటున్నారు. ఆ నివేదికలు ఉంటే వాటిని

కలెక్టర్లకు ఇవ్వడం జరుగుతుంది. ఈ మూడున్నర యేళ్ళలో ఏ ప్రాంతములో ఎప్పుడు కూడా డిసాస్టర్ మేనేజ్‌మెంటు వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే మొత్తం గాకుండా ఇంకా అవసరమైతే రాష్ట్ర నిధుల నుండి మీట్ అయ్యాం తప్ప ఎక్కడ ఒక రూపాయి విడిచి పెట్టిన సందర్భం లేదు. హార్టికల్చర్‌కు సంబందించి సహాయం ఇవ్వడం లేదని చెప్పారంటున్నారు. అది కరెక్టు కాదు. జిల్లా కలెక్టర్ల నుండి వచ్చిన నివేదికలు ఏవైతే ఉన్నాయో ఆ మేరకు అన్న జిల్లాలకు ఇవ్వడం జరిగింది. ఎక్కడైనా ఉండిపోయాయని సభ్యులు మా దృష్టికి తీసుకువస్తే వాటిని కూడా విడుదల చేయడం జరుగుతుంది. ఆ విషయంలో ప్రభుత్వం ఎక్కడ నిర్లక్ష్యం చేయలేదని సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : స్పీకర్ సర్, మంత్రి గారు ఇక్కడ చాలా అవాస్తవాలు , సత్యదూరమైన విషయాలు చెబుతున్నారు. తుఫాను వచ్చి సంవత్సర కాలమైంది. ఈ రోజుకు కూడా గుంటూరు జిల్లాలో మిర్చి పంట వేసి నష్టపోయిన రైతులు చాలా మంది ఉన్నారు. వాళ్ళకు కేవలం 65% నష్టపరిహారం ఇచ్చారు. ఇంకా 35% పైగా నష్ట పరిహారము ఇవ్వవలసి ఉందని ఇక్కడ మంత్రి గారు చెబుతున్నారు. నివేదికలు వచ్చిన వాటన్నిటికి డబ్బులు ఇచ్చామన్నారు. నష్టం జరిగి సంవత్సరం కావచ్చినా ప్రభుత్వం మీన మేషాలు లెక్కస్తూ నష్టపరిహారం చెల్లించే ప్రయత్నం చేయకపోవడం వల్ల ఈ రోజు రైతాంగం దిక్కుతోచని పరిస్థితిలో ఉంది. అలాగే వేరుశెనగ పంట గురించి. అనంతపురం జిల్లాలో చూస్తే వ్యవసాయశాఖా మంత్రి గారు ప్రకటించినట్లు 3 వేల కోట్ల రూపాయల పంట వస్తుందని అన్నారు. రైతులంతా పంటను తీసుకొని ఒక చోట పెట్టుకొంటే వచ్చిన వర్షాల వల్ల వేరుశెనగ తడిసి విత్తనాలకు మొలకలు వచ్చాయి. దీనికి ఏ విధమైన నష్టపరిహారం ఇచ్చారు? ఈ రోజు ఉన్న వాస్తవ పరిస్థితిలో ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకొనే చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకర మైన విషయం. మంత్రి గారు చెప్పినట్లు వాన దేవుడు వాళ్ళ పార్టీలో ఉన్నాడనుకుందాం. అయ్యా, ఈ రాష్ట్రంలో మీరు వచ్చిన తరువాత తుఫానులు, సునామీలు వచ్చినాయి. ఆ వరుణ దేవుడు మీ పార్టీలో ఉన్నాడు కాబట్టి ఆయనకు చెప్పి ఈ రాష్ట్ర ప్రజానీకానికి జరుగుచున్న నష్టాన్ని తగ్గించమని చెప్పవచ్చును కదా. ఈ వేళ కేవలం మంత్రి గారు దాట వేసే సమాధానం చెబుతున్నారు. నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకొనే విధంగా వారి సమాధానం స్పష్టంగా లేదు. మా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం 1350 కోట్ల రూపాయలును ఇవ్వవలసిందిగా కేంద్రాన్ని కోరినట్లు మాకు తెలిసింది. మీకు కేంద్రం నుండి ఎంత డబ్బు వచ్చింది వివరాలు చెప్పవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను?

డాక్టర్ జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ ఏదో విమర్శ చేయడానికి ఈ ప్రశ్నని ఆధారంగా తీసుకుంటున్నారు. గుంటూరు జిల్లాలో మిరప రైతులకు సంబందించి ఇంకా డబ్బు రిలీజ్ చేయాలని కలెక్టరు నుండి నివేదిక వస్తే, అటువంటిది ఏమైనా వుంటే ప్రభుత్వం ఆ నివేదిక మేరకు నిధులు రిలీజు చేస్తుంది.
ఉ. 9.40

కేంద్ర ప్రభుత్వానికి అన్ని రాష్ట్రాలలో కెలామిటీకి సంబంధించి ఒక విధానం వుంటుంది. రాష్ట్ర ప్రభుత్వానికి జరిగిన వివిధ విపత్తులలో కేంద్రానికి నివేదికను పంపిస్తారు. ఆ నివేదికలో పంపించిన మొత్తాలు అంతా కూడా మన రాష్ట్రానికే కాదు ఏ రాష్ట్రానికి కూడా కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో వున్నా మంజూరు చేయదు. కారణమేమంటే, కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న అన్ని రాష్ట్రాలకు ప్లానింగ్ కమీషన్ ద్వారా ప్రతి సంవత్సరానికి కేటాయించిన మొత్తాన్ని మాత్రమే రిలీజ్ చేస్తారు తప్ప. నివేదికలో పొందుపరచిన మొత్తాన్ని రిలీజ్ చేయరు. మీరు తొమ్మిది సంవత్సరాల పరిపాలనా కాలంలో కేంద్రం నుంచి ఎంత తెచ్చారో, దానికంటే

మేము ఎక్కువ తేవడం జరిగింది. అయితే, అది వేరే రూపేణా వచ్చింది? ప్రైమ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ అనే ప్యాకేజ్ ద్వారా తేవడం జరిగింది. మీరు 9 సంవత్సరాలలో తెచ్చిన మొత్తాన్ని మేము కేవలం ఒక్క సంవత్సరంలోనే తేవడం జరిగింది. ఇది చెప్పి ప్రజలను మభ్యపెట్టడం కాదు. రాష్ట్రంలో ఎక్కడైనా జరిగిన విపత్తుల సందర్భంగా ఇచ్చేది నష్టపరిహారం అంటున్నారు మీరు, అది నష్టపరిహారం కాదు. అలాంటి నష్టపరిహారం మీరు ఇవ్వలేదు, మేము ఇవ్వము. మనము ఇచ్చేది కేవలం, ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తున్నాము. ఆ ఇన్‌పుట్ సబ్సిడీ సి.ఆర్.ఎఫ్ నార్మ్స్ ప్రకారం ఇస్తున్నాము. సి.ఆర్.ఎఫ్ నార్మ్స్‌ను గడచిన రెండు సంవత్సరాలలో 25 శాతానికి పెంచాం. మీరు ఇచ్చినదానికంటే ప్రస్తుతం 50 శాతం పెంచాం. అవన్నీ దాచిపెట్టి ప్రభుత్వం వైఫల్యం చెందిందని అంటున్నారు. ఈ రోజు రాష్ట్రంలో పరిస్థితులు బాగా వున్నాయంటే కారణం మీరు వాతావరణం అంటున్నారు. వాతావరణంతో సహా వ్యవసాయ శాఖ గాని ఇతర శాఖలు చేసిన ఎక్సర్‌సైజ్ కూడా మీరు దాచిపెట్టలేరు. మీరు దాచిపెట్టినా క్రిందస్థాయి ఫలితాలు మీకు స్పష్టంగా కనిపిస్తాయి. కావాలంటే మీరు గ్రామాలకు వెళ్లి అడగండి. మంచి విత్తనాలు ఇవ్వడం, కల్తీలేని ఎరువులు అందించడం, వాటర్ మేనేజ్‌మెంట్, సిస్టమేటిక్ గా చేయడం, సమయానుకూలంగా ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించడం. ఈ కార్య క్రమాలు అన్నీ మీరు అప్పుడు చేయించలేదు కాని నేడు అవన్నీ సిస్టమేటిక్‌గా జరుగుతున్నాయి. అదేవిధంగా మంచి ఫలితాలు కూడా క్రిందనుండి వస్తున్నాయి. శాసన సభలో మాట్లాడం మాత్రమే కాదు, గ్రామాలకు వెళ్లి చూడండి. ప్రస్తుతం వరి దిగుబడి ప్రాధమిక అంచనా 100 లక్షల మెట్రిక్ టన్నులు. మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇంత దిగుబడి ఎప్పుడూ రాలేదు. ఇది ప్రభుత్వానికి క్రెడిట్ ఇవ్వకుంటే ఎవరిస్తారు మీరు? దయచేసి ఈ కెలామిటీస్‌కు సంబందించి ఇంకా ఎక్కడైనా ఒకటీ రెండు జిల్లాలు మిగిలిపోతే గౌరవ సభ్యులు మా దృష్టికి తెచ్చినట్లయితే తప్పకుండా రిలీజ్ చేస్తాం. కేంద్ర ప్రభుత్వం ఇచ్చినా, ఇవ్వకపోయినా వారిని ఆదుకొనే కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది.

## శ్రీలం లెఫ్ట్ ఫ్లాంకును పర్యాటక కేంద్రంగా అభివృద్ధిపరచుట

ప్రశ్న నెం.65 (8569)

డా. సి. వంశీ కృష్ణ,(అచ్చంపేట) శ్రీ సి.రాంమోహన్ రెడ్డి శ్రీ జె.కృష్ణా రావు.(కొల్లాపూర్) – గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాలు, పర్యాటక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ ) శ్రీశైలం ఎడమ ప్లాంక్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధిపరచాలనే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా:

ఆ ) అయితే, ఆ వివరాలేమిటి?

**సమాచార, పౌర సంబంధాలు, పర్యాటక శాఖ మంత్రి (శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి)**

అ ) లేదండి.

ఆ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా.సి.వంశీ కృష్ణ (అచ్చంపేట): శ్రీశైలం అనేది మన రాష్ట్రంలో వున్నటువంటి ఒక పుణ్యక్షేత్రం, ఇది పేరుగాంచిన జ్యోతిర్లింగాలలో ఒకటి. ఈ పుణ్యక్షేత్రంను దర్శించుకొనుటకు కర్నాటక, మహారాష్ట్ర ల నుంచి వచ్చే ఎక్కువ శాతం భక్తులు, మన్ననూరు, ఆమ్రాబాద్ మండలం నుండి శ్రీశైలం డ్యామ్ వెస్ట్ ద్వారా శ్రీశైలం డ్యామ్ ఈస్ట్ మరియు పుణ్యక్షేత్రంను చేరుకుంటారు. మంత్రిగారు మేము అడిగిన ప్రశ్నకు సమాధానం లేదండి అన్నారు. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదన్నారు. ఈ డ్యామ్ వెస్ట్ మహబూబ్ నగర్ జిల్లాలో వుంది. అది చాలా వెనుకబడిన ప్రాంతం. అక్కడ టూరిజమ్ సెంటర్ వున్నది. దానిని డెవలప్‌చేయవలసిన అవసరం వుంది. ఇక్కడ ముఖ్యమైన అంశాలు టూరిజం రిసార్ట్, బోటింగ్, ఎడమ నుండి కుడి వైపువరకు రోప్ వే ఏర్పాటు చేసినట్లయితే ఆ ప్రాంతం అభివృద్ధి అవుతుంది. అదేవిధంగా వచ్చేభక్తులకు దూరం తగ్గడం కుడా జరుగుతుంది. ఈ విషయం మీద సభలోనే గౌరవ మంత్రిగారు అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు శ్రీశైలం ప్రాజెక్టు లెఫ్ట్ బ్యాంక్ ప్రాంతం మహబూబ్ నగర్ జిల్లాలో వుంది. గతములోనే వరహాబాద్ ప్రాంతంలో టూరిజం శాఖ ద్వారా జంగిల్ రిసార్ట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రాంతంలో 2006వ సంవత్సరానికి ముందు మన్ననూర్ అనే గ్రామంలో యాభై లక్షల రూపాయల ఖర్చుతో ఒక వే సైడ్ ఎమినిటిని ఏర్పాటు చేయడం జరిగింది. కాని 2006 జనవరి మాసములో ఈ వే సైడ్ ఎమినిటీని మావోయిష్టు ఉద్యమకారులు దానిని పేల్చివేసారు. అది పూర్తిగా ధ్వంసమైంది. అలాగే వరహాబాద్ అనే ప్రాంతంలో రు.70 లక్షల రూపాయల ఖర్చుతో జంగిల్ రిసార్ట్‌ను అక్కడ వున్న చెంచు జాతి వాళ్లతో టూరిజం అభివృద్ధిచేస్తూవుంటే, 2003 మార్చి మరియు 2003 డిసెంబర్ మాసాలలో రెండు దఫాలుగా మావోయిష్టు ఉద్యమకారులు దానిని పేల్చివేసారు. ఈ రెండు సంఘటనలు జరిగిన అనంతరం మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ అధికారులు, మిగతా జిల్లా ప్రభుత్వ యంత్రాంగం తెలియజేసింది ఏమిటంటే ఈ ప్రాంతంలో మావోయిష్టు కార్యాకలాపాలు ఎక్కువగా వున్నాయి. ఈ ప్రాంతంలో ఎట్టి పరిస్థితులలోను టూరిజం అభివృద్ధి చేయడానికి వీలుకాని పరిస్థితులున్నాయని ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగింది. తరువాత అక్కడ ఎటువంటి అభివృద్ధి చేయడానికి అవకాశం లేక, అలా పేల్చివేసిన వాటిని అలాగే వదిలివేయడం జరిగింది. ఇక సభ్యులు చెప్పిన ప్రకారం లెఫ్ట్ బ్యాంక్ నుంచి రైట్ బ్యాంక్‌కి రోప్ వే అడిగారు. ఈ రోప్ వే గతములో కూడా పరిశీలనలోకి రావడం జరిగింది. అయితే, దానిని పరిశీలన చేయడానికి ఒక కన్సల్‌టెంట్ ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఆ కన్సల్‌టెంట్ రిపోర్టు వచ్చిన తరువాత, అలాగే స్థానికి జిల్లా అధికార యంత్రాంగం, పోలీసు యంత్రాంగం యొక్క ఆలోచన తీసుకున్న తరువాత ఈ యొక్క ప్రాజెక్టును అభివృద్ధి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తి చేయుట

ప్రశ్న నెం.66 (8597)

శ్రీ టి.దేవేందర్ గౌడ్, శ్రీ నాగం జనార్ధన్ రెడ్డి, శ్రీ ఇ.దయాకర్ రావు, శ్రీ ఎస్ మారుతి,(చొప్పదండి) శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు,(నందిగామ) శ్రీ పి.కేశవ్(ఉరవకొండ) – గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో ప్రభుత్వం నిర్మించాలని ప్రతిపాదించిన ప్రాజెక్టుల నుండి గత నాలుగు సంవత్సరాలలో పూర్తయిన ప్రాజెక్టుల సంఖ్య ఎంత?

ఆ) ఇప్పటి వరకు, అదనంగా సాగు నీటిని కల్పించిన భూమి విస్తీర్ణం ఎంత?

ఇ) అదనంగా సాగు క్రిందకు తీసుకు వచ్చిన ప్రాజెక్టువారీ భూమి వివరాలు ఎకరాలలో తెలపండి?

**భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి ( శ్రీ పొన్నాల లక్ష్మయ్య)**

అ) గత నాలుగు సంవత్సరాలలో 11 ప్రాజెక్టులు పూర్తియినాయి. ఇతర పనులు చురుకుగా కొనసాగుతున్నాయి,

ఆ) ఇప్పటి వరకు 11,09,445 ఎక రాలకు సాగునీటి సామర్ధ్యాన్ని కల్పించడమయింది. అందులో ఆయా సంవత్సరాలలో లభ్యంగా వున్న నీటిని ఆధారంగా చేసుకొని సుమారు 10.31 లక్షల ఎకరాలకు నీటిని విడుదల చేయడమయింది.

ఇ) అదనంగా సాగు క్రిందకు తీసుకు వచ్చిన ప్రాజెక్టువారీ భూమి వివరాలను జతపరచడమయింది. అదే విధంగా వెబ్సైట్‌లో కూడా వుంచడమయింది.

AYACUT PARTICULARS

New ayacut in acres (2004-2007)

*In Acres*

| Sl. No. | Name of the Project | 2004-05 | 2005-06 | 2006-2007 | Total (3+4+5) |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| I | **ANDHRA REGION** | | | | |
| A | **Major** | | | | |
| 1 | Vamsadhara Project Stage-II | 9999 | 7228 | 7000 | 24227 |
| 2 | Pushkara LIS | 0 | 0 | 12233 | 12233 |
| 3 | Tadipudi LIS | 0 | 0 | 12320 | 12320 |
| 4 | Nagarjuna Sagar Project | 2263 | 687 | 0 | 2950 |
| 5 | Somasila | 0 | 877 | 20069 | 20946 |
| 6 | Chagalnadu LIS | 19668 | 804 | 125 | 20596 |
| 7 | TGP | | | | |
| | Nellore Distric | 9726 | 35274 | 10370 | 55370 |
| | Chittoor Distric | 5675 | 0 | 20040 | 25715 |
| 8 | Tarakarama Krishnaveni LIS | 6131 | 0 | 0 | 6131 |
| | **Sub Total** | **53462** | **44870** | **82157** | **180489** |
| B | **Medium** | | | | |
| 9 | Yerrakalva | 1537 | 1582 | 1407 | 4526 |
| 10 | Madduvalasa | 28415 | 0 | 0 | 28415 |
| 11 | Pedderu | 0 | 0 | 13337 | 13337 |
| 12 | Kovvadakalva | 6000 | 3000 | 3000 | 12000 |
| 13 | Janjhavathi | 0 | 0 | 13210 | 13210 |
| 14 | Surampalem | 0 | 0 | 9950 | 9950 |
| 15 | Peddagedda | 0 | 0 | 8500 | 8500 |
| | **Sub Total** | **35952** | **4582** | **49404** | **89938** |
| C | **Minor** | 2404 | 3010 | 4239 | 9653 |
| D | **APSIDC** | 22372 | 9276 | 29413 | 61061 |
| | **TOTAL of (A,B,C,D)** | **114190** | **61738** | **165213** | **341141** |
| II | **TELANGANA REGION** | | | | |
| A | Major | | | | |
| 16 | Jurala | 6000 | 16200 | 0 | 22200 |
| 17 | SRSP-I | 40133 | 22061 | 20373 | 82567 |
| 18 | SRSP-II | 0 | 0 | 20154 | 20154 |
| 19 | A.M.R.P. (SLBC) | 0 | 36297 | 74775 | 111072 |
| 20 | Alisagar | 0 | 0 | 53792 | 53792 |
| | **Sub Total** | **46133** | **74558** | **169094** | **289785** |
| B | Medium | | | | |
| 21 | Gaddenavagu (Suddavagu) Project | 0 | 0 | 3500 | 3500 |
| | **Sub Total** | **0** | **0** | **3500** | **3500** |
| C | **Minor** | 32698 | 52238 | 75260 | 160196 |
| D | **APSIDC** | 13222 | 2982 | 6795 | 22999 |
| | **TOTAL of (A,B,C,D)** | **92053** | **129778** | **254649** | **476480** |
| III | **RAYALASEEMA** | | | | |
| A | **Major** | | | | |
| 22 | T.G.P. | | | | |
| | Kurnool Distric | 3339 | 10084 | 10641 | 24064 |
| | Kadapa Distric | 0 | 9991 | 50000 | 59991 |
| 23 | S.R.B.C. | 0 | 50000 | 88121 | 138121 |
| 24 | Gururaghavendhra LIS | 0 | 0 | 2925 | 2925 |
| | **Sub Total** | **3339** | **70075** | **151687** | **225101** |
| B | **Medium** | | | | |
| 25 | Veligallu | 0 | 0 | 24000 | 24000 |
| | **Sub Total** | **0** | **0** | **24000** | **24000** |
| C | **Minor** | 11040 | 10802 | 17801 | 39643 |
| D | **APSIDC** | 1490 | 691 | 899 | 3080 |
| | **TOTAL of (A,B,C,D)** | **15869** | **81568** | **194387** | **291825** |
| | **GRAND TOTAL** | **222112** | **273084** | **614249** | **1109445** |

http://www.irrigation.ap.gov.in/Village Ayacut_formatted_24.10.2007

డా.నాగం జనార్థన్ రెడ్డి : అధ్యక్షా, సత్యదూరమైన విషయాలను కూడా నిర్భయంగా, నిర్భీతీగా, శాసన సభలో చెప్పేటందుకు మంత్రిగారు వెనుకాడడం లేదు దానికి నేను అభినందిస్తున్నాను. గతములో గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు ఈ యొక్క శాసన సభలో మొట్టమొదటి సమావేశంలో మాట్లాడుతూ.

ఈ రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం అన్నారు. అంతేకాకుండా, ఈ దిగువ తెల్పిన ఎనిమిది ప్రాజెక్టులు మాత్రం రెండేళ్లలోనే పూర్తి చేస్తామని చెప్పారు అవేవనగా: 1) వంశధార రెండవ స్టేజ్ మొదటి దశ 2) తాడిపూడి ఎత్తిపోతల పథకం 3)పుష్కర ఎత్తిపోతల పథకం 4) తెలుగు గంగ ప్రాజెక్టు 5) సోమశిల ప్రాజెక్టు 6) గోదావరి ఎత్తిపోతల 7) అలీసాగర్ 8) గుత్పా ఎత్తిపోతల. కాని నాలుగేళ్లు పూర్తి కావస్తుంది, ఎన్ని ప్రాజెక్టులు పూర్తి చేశారు? క్రొత్తగా మీరు ఎంత ఆయకట్టు నియమించారో చెప్పమని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. అదే విధంగా ఈ అయిదు సంవత్సరాలలో, పద్దెనిమి ప్రాజెక్టులు పూర్తిచేస్తామని చెప్పినారు. వీటిల్లో ఏమైనా పూర్తి చేసినారా? పూర్తి చేస్తే ఈ పద్దెనిమి లోపల ఏ ఏ ప్రాజెక్టు క్రింద ఎంత ఆయకట్టు ఇచ్చారనేది తెలియజేయాలని మంత్రిగారిని తమరి ద్వారా అడుగుతున్నాను.
ఉ.9.50

ఎంత ఖర్చు అయినది చెప్పవలసిన అవసరం వున్నది అని మనవిచేస్తున్నాను. గతంలో ముఖ్యమంత్రిగారు ఇదే సభలో మాట్లాడుతూ గత ప్రభుత్వం 9 సంవత్సరాలలో 11 లక్షల ఎకరాలు కొత్త ఆయకట్టు క్లియర్‌చేసింది. లక్షా, 11 వేల ఎకరాలు స్టెబిలైజ్ చేశామని చెప్పారు. మీరు ఇచ్చినటువంటి 11,09,445 ఎకరాల లోపల ఎంత అది, ఇది అడిషనలా? మీరు ఇచ్చిన దాంట్లో కొన్ని ప్రాజెక్టులు. మొట్టమొదట నేను మంత్రిగారి జిల్లాకు వెళుతున్నాను. ఈ వరంగల్ జిల్లాలో మహబూబాబాదు నియోజకవర్గంలో 12,719 ఎకరాలు, ఇంకొక మంత్రి రెడ్యానాయక్ నియోజకవర్గం డోర్నకల్‌లో 21,456 ఎకరాలు, వర్ధన్నపేట11,195 ఎకరాలు, ములుగు 120 ఎకరాలు, చెన్నూరు 6,211 ఎకరాలు, పరకాల 29,921 ఎకరాలు, శాయంపేట 1663 ఎకరాలకు నీరు ఇచ్చామని చెప్పుకుంటున్నారు. ఇంతకంటే ఘోరమైన విషయం ఏమైనా వుంటుందా? ఇది రైతులను మోసం చేయడం కదా? పరకాలలో ఆ నాడు చంద్రబాబునాయుడు పోయి ఇనాగరేషన్ చేసి ఇచ్చిన ఆయకట్టు వీళ్లు క్లెయిమ్ చేసుకోవడం కరక్టా అది.87,335 ఎకరాలు ఇది తెలుగుదేశం పార్టీ పిరియడ్‌లో ఇచ్చింది కాదా? మీరు 11 లక్షల ఎకరాలు గత ప్రభుత్వంలో ఇచ్చింది మీరు సభ ముందు ఉంచండి ఆ రోజు రెడ్యానాయక్‌గారు చంద్రబాబునాయుడు వెంబడి వాళ్ల డోర్నకల్ నియోజకవర్గం లోపల ఇనాగరేషన్ చేస్తావుంటే ఫోటో దిగినారు. మొత్తం సవివరమైన వివరాలు వారి యొక్క జిల్లాది ఇవ్వమని అడుగుతున్నాను. ఎలిమినేటిమాధవరెడ్డి ప్రాజెక్టు క్రింద లక్షా, 11 వేల ఎకరాలకు ఇచ్చామని చెప్పారు. ఆ ప్రాజక్టు కంప్లీట్ చేసింది ఎవరు? సర్జ్‌పూల్ తవ్వింది ఎవరు? ఆ ప్రాజెక్టు చానాల్ తోడింది ఎవరు? పంపుహౌస్ కట్టింది ఎవరు? మోటార్లు పెట్టింది ఎవరు? రిజర్వాయర్ కట్టింది ఎవరు? కాలువ తవ్వింది ఎవరు? నీరు ఇచ్చింది ఎవరు? ఇవాళ పొన్నాల లక్ష్మయ్యగారిని వెంటనే అక్కడకు వెళదామని చెప్పండి. ఇప్పుడు 4 సంవత్సరాలు అవుతుంది కనీసం పంట కాలువలు తవ్వలేకపోయారు, ఇది రైతుల మీద ఈ ప్రభుత్వానికి ఉన్న ప్రేమ ఇదా? ఇదా ఇవాళ చేస్తున్న జలయజ్ఞం ?ఇది రైతుల యందు నిర్లక్ష్యం కాదా? లక్షా, 11 వేల ఎకరాలు వీళ్ల ఖాతాలో వేసుకోవడం ఎంతవరకు సమంజసం ? బై ఎలక్షన్‌లో చాగలనాడు పూర్తి చేస్తామని జనార్దరెడ్డిగారు చెప్పారు. 20,596 ఎకరాలకు చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చింది కా దా? ఇవాళ సభ ముందు ఉంచేటప్పుడు చెప్పుకున్నారు పోని, బయట నెట్లో పెట్టుకున్నారు పోని, ఈ పవిత్రమైన శాసన సభలో తప్పులు ఈ విధంగా సభముందు ఉంచడానికి ఈ ప్రభుత్వానికి ఇవాళ ఆలోచనా శక్తి లేదా, ఇంగిత జ్ఞానం లేదా అని అడుగుతున్నాను. పుష్కర 12 వేల ఎకరాలు అన్నారు, పుష్కర వరదల్లో మునిగి పోయి ఒక్క ఎకరానికి నీరు ఇచ్చినారా? ఎట్లా ఇవాళ ఈ విధంగా చెబుతారు. మద్దివలస ఎవరు కట్టినారు? నేను ప్రభుత్వాన్ని సూటిగా అడుగుతున్నాను. ఇప్పుడు 11, 09, 445 ఎకరాలు అన్నారు. 2000-01 సంవత్సరంలో వరి పండించిన

విస్తీర్ణం ఈ రాష్ట్రంలో42,42,726 హెక్టార్లు, అదే విధంగా 2005-06 వచ్చే సరికి 39 లక్షల హెక్టార్లకి పడిపోయింది.2006-07 ఖరీఫ్ 26 లక్షల హైక్టార్లకు వచ్చింది.2007-08లో 24.93 లక్షల హెక్టార్లుకు వచ్చింది. వీళ్ల నాకు ఇచ్చిన సమాచారం ప్రకారమే చెబుతున్నాను. ఇప్పుడు ఎన్నడు అన్నా 2000-01 సంవత్సరం నుంచి పండించేటటువంటి విస్తీర్ణం తగ్గుతా వస్తుంది. కాని ఇవాళ 10 లక్షల ఎకరాలకు పెంచితే ఎక్కడకు పోయింది? అందుకు కోసం మాకు ఖచ్చితంగా సమాధానం ఇవ్వమనండి, ఈ సమాధానం వచ్చిన తరువాత మరన్ని ప్రశ్నలు అడుగుతాను దయచేసి అనుమతి ఇవ్వమనండి. వారు డివియేషన్ కావద్దు, ఆన్సర్ టు ద పాయింట్.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, నేను చాలా భయస్తుడిని వాస్తవానికి కాని ఉపోద్ఘాతంలో అసత్యాలు నిర్భయంగా చెబుతున్నారు అంటున్నారు. బయట ఏదో చెప్పినా ఇక్కడ మాత్రం పవిత్రమైన హౌస్ అంటున్నారు చాలా మంచిది. ఇంత పవిత్రమైన చట్ట సభలో ఎన్నోసార్లు మీరు మందలించినారో మీకు తెలుసు నేను చెప్పవలసిన అవసరం లేదు. కాని అసత్యాలు చెప్పవలసిన అవసరం నాకు కాని ఈ ప్రభుత్వానికి కాని ఇప్పుడు కాని అప్పుడు కాని ఎప్పుడు కాని వుండదని నేను స్పష్టంగా చెబుతున్నాను. ఇది రాజకీయ చర్చకు వేదిక కాదు. అడిగిన ప్రశ్నలకు సరిగ్గా సమాధానం ఇవ్వడానికి సంపూర్ణంగా వివరాలు ఇస్తాను. కాని ఆరోపణతో వచ్చిన వాళ్లకు నన్ను ఏమి చెప్పమంటారు. 11 ప్రాజక్టులు పూర్తి అయినాయని అన్నారు. దీంట్లో వంశధార ఫేజ్ 1,2, మద్దువలస, పెద్దగడ్డ, పెద్దేరు, చాగలనాడు, సూరంపాలెం, కొవ్వాడకాలువ, ఎర్రకాలువ, వెలిగల్లు, గడ్డెన్నవాగు, అలీసాగర్, ఈ 11 ప్రాజక్టులలో 2 సంవత్సరాలలో పూర్తి చేస్తామన్న 8 ప్రాజెక్టులలో 2 మాత్రమే ఉన్నాయి. మరొక రెండు ప్రాజెక్టులు గుత్పా వచ్చే మాసంలో నీటిని విడుదలతో పూర్తి అవుతుంది, మరొ ప్రాజెక్టు దేవాదుల లిఫ్టు ఇరిగేషన్ పాక్షికంగా వచ్చే ఒకటి, రెండు నెలలో నీరు విడుదల చేయబోతున్నాము.
ఉ.10.00

ఇదీ ఎనిమిది ప్రాజక్టులు రెండు సంవత్సరాల్లో. పాపం చాలా ఆందోళనలో ఉన్నారు. రైతుల పట్ల ఆవేదనతో మీరు అన్నారు ఇంకా పూర్తి కాలేదని. దాంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. అందులో ఏ మాత్రం తేడా లేదు. ఆ ఆవేదనకు, నా ఆవేదనకు ఎంత తేడా ఉందో ఒకసారి చూస్తే బాధ కల్గుతుంది. బాధ్యత గుర్తెరిగి ఈ మాట చెప్పవలసిన అవసరం ఉంది.....

శ్రీ కె. కళా వెంకట్రావు : మడ్డు వలస పూర్తయిందంటున్నారు. ఎక్కడ అయింది?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : నన్ను మాట్లాడనీయండి. నేను ఈ సభలో కాని బయట గాని, ఎక్కడైనా గాని పూర్తి వివరాలతో పూర్తి ప్రశ్నలకు సమాచారం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. మధ్యలో అడ్డుకోవడానికి చేసే ప్రయత్నం తప్ప పూర్తిగా సమాధానం విందామనే అవసరం వారికి లేనట్లుగా ఉంది.

(ఇంటరప్షన్స్)

ఆలస్యం అవుతోందని పాపం వాళ్లు ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగు ప్రాజక్టుల్లో రెండు ప్రాజక్టులు పూర్తయ్యాయి. మిగిలిన రెండు ప్రాజక్టులకు ఒకటి రెండు మాసాల్లో నీటిని విడుదల చేయడం జరుగుతుంది. అధ్యక్షా, ఈ ఆలస్యానికి కారణం ఎవరు? 2004, మే 14వ తేదీన ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మహానుభావులు ఈ రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకోవడానికి న్యాయస్థానాల్ని ఆశ్రయిస్తే, 11 మాసాలు

నష్టపోయాము. మూడున్నర సంవత్సరాల్లో పదుకొండు మాసాలు పోతే ఇక ఎంత అధ్యక్షా? ఇంత పెద్దఎత్తున కార్యక్రమం చేపట్టి, మేము కృషి చేస్తుంటే, ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చే విధంగా చేస్తుంటే, ఆలస్యమయిందంటున్నారు. ఆలస్యానికి కారణాలున్నాయి. నీటిపారుదల ప్రాజక్టులను చాలా త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి డా.రాజశేఖర్‌రెడ్డిగారు ఈ లక్ష్యాలను నిర్దేశించారు. వీళ్లు అంటారు ఈ 11 ప్రాజక్టులు మేము కట్టాము కదా అని. ఉదాహరణకు మడ్డువలస గురించి చెప్పారు. కాని ఆయకట్టు అభివృద్ధి కాలేదు. డిస్ట్రిబ్యూటర్సీ, మేయిన్ కెనాల్స్ లేకపోతే మైనర్, సబ్ మైనర్స్, పిల్ల కాలువలు మీరు పూర్తి చేయనందున.....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

పిల్ల కాలువలు పూర్తి చేయనందున, డబ్బు వెచ్చించినప్పటికీ ప్రజలకు వచ్చే లాభం రాకపోగా, ఆలస్యానికి మీరు కారణభూతులయ్యారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ యా ప్రాజక్టుల కింద పిల్ల కాలువలతో సహా చేసి, నీటిని విడుదల చేయడం కోసం చర్యలు తీసుకున్నాము. మీరు మీ ప్రశ్నలో ఈ నాలుగు సంవత్సరాల్లో ఎన్ని పూర్తయ్యాయి అని అడిగారు కాబట్టి ప్రశ్నకు సరిగా సమాధానం చెప్పే రీతిలో 11 ప్రాజక్టులు పూర్తయ్యాయని చెప్పాను కాని, అవి మేమే చేశాము, మీరు పూర్తి చేయలేదని, ఆ ప్రస్థావనే రాలేదు.......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మీరు నవ్వుతారు. మీరు నీళ్లు ఇవ్వలేదు. పాపం చుట్టుకున్నారు. వ్యవసాయం దండుగ అన్నారు. ఇవ్వాళ వచ్చి నవ్వుతున్నారు ఇంకా. ప్రాజక్టులను నిర్లక్ష్యం చేశారు. కాని ఈనాడు వచ్చి చాలా తొందరగా నీళ్లు ఇవ్వాలని కోరుతున్నారు. మీ కంటే తొందరగా మేవే ఇస్తాము. మీ కంటే త్వరగా ఈ ప్రాజక్టులు పూర్తి చేస్తాము. అదే విధంగా హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయస్థానాలకు పోయి 11 మాసాల కాలవ్యవధిని దూరం చేసుకున్నప్పటికీ, మరో పది ప్రాజక్టులకు పాక్షికంగా నీటిని విడుదల చేసే కార్యక్రమం చేశాము. వంశధార స్టేజ్ II ఫేజ్ II లో, జంజావతిలో, తాటిపూడిలో, పుష్కరంలో, సోమశిలలో, తెలుగుగంగలో, గుడి రాఘవేంద్రలో, ఎస్ఆర్‌బిసిలో, ఏఎమ్ఆర్‌పి, ఎస్ఆర్ఎస్‌పి II లో ఈ రకంగా పది ప్రాజక్టుల నుండి ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేయడమే కాకుండా నీటిని విడుదల చేసే అవకాశం ఈ ప్రభుత్వానికే వస్తుంది తప్ప మీరు చేయలేరు. గౌరవ మిత్రులు బాగా చెపుతున్నారు. ఏమని అంటే, ఏఎమ్ఆర్‌పి మేము చేయలేదా? సర్జ్‌పూల్ మేము కట్టలేదా? మోటార్లు మేము పెట్టలేదా? స్విచ్‌లు మేము పెట్టలేదా, స్టార్టర్లు మేము పెట్టలేదా అని. మేము ఏమైనా ఇవ్వలేదన్నామా? 12,13 సంవత్సరాల సమయాన్ని మీరు తీసుకుని ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వలేని పరిస్థితుల్లో మీరు ప్రాజక్టులు కడితే, మెటార్లు పెడితే, పంపులు పెడితే, స్విచ్‌లు పెడితే, స్టార్టర్లు పెడితే, మేము కాలువలు త్రవ్వి ఒక లక్షా పదుకొండ వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చామండీ ! ఈ సంవత్సరం మరిన్ని ఎకరాలకు నీళ్లిచ్చే కార్యక్రమం చేస్తున్నాము. ఆషామాషీగా, అరచేతిలో వైకుంఠం చూపించే పద్ధతి ఈ ప్రభుత్వం దగ్గర లేదు. దయచేసి అటువంటి ఆరోపణలు చేయకండి, అసత్యాలు చెప్పకండి. మీరు ఇక్కడ ఒకటి, బయట ఒకటి మాట్లాడుతున్నారు. మేము మాత్రం రెండు చోట్లా ఒకటే మాట మాట్లాడుతున్నాము. రైతుల్ని మోసం చేసే పద్ధతి మాది కాదు అధ్యక్షా.

పాపం ఇంగిత జ్ఞానం గురించి అన్నారు. దాని మీద ఇక నేను మాట్లాడితే గొడవ అవుతుంది, రచ్చ అవుతుంది. మీరు అడిగిన ప్రశ్నకు సమాధానంగా, ఈ 5 సంవత్సరాల్లో 18 ప్రాజక్టులు పూర్తి చేసే కార్యక్రమంలో భాగంగా ఇప్పుడు చదివి వినిపించిన 11 ప్రాజక్టులు పూర్తయ్యాయి. పది ప్రాజెక్టులు పాక్షికంగా

పూర్తయ్యాయి. స్వర్ణముఖి బ్యారేజ్ నాలుగైదు వారాల్లో పూర్తి స్థాయిలో కన్‌స్ట్రక్షన్ పూర్తవుతుంది. నీటిని విడుదల చేస్తాము. అదే విధంగా గుండ్లకమ్మ ప్రాజక్టు కింద 20 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే కార్యక్రమం మేము చేస్తున్నాము. అదే విధంగా మరో 42 ప్రాజక్టులు వివిధ దశల్లో ఉన్నాయి. వాటి పేర్లు చదవమంటే చదువుతాను, if the Chair permits. 2001లో ఇంత ఆయకట్టు ఉంది, ఫిగర్స్ ఉన్నాయన్నారు. 2001-02లో మేము కూర్చొని వ్రాసుకున్నది కాదు. మీరు వ్రాసిందే. అది తప్పో ఒప్పో తర్వాత మాట్లాడుదాం. కాని గ్యాప్ ఆయకట్టుకు నీళ్లు ఇవ్వడంలో .........

(టిడిపి నుండి అంతరాయం)

శ్రీ కె. అచ్చన్నాయుడు : మంత్రిగారు ఏమి మాట్లాడుతున్నారో మీకైనా అర్థమవుతున్నదా అధ్యక్షా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : మీరు వేసిన ప్రశ్న మీకు అర్థమయితే, నేను చెప్పే సమాధానం అర్థమవుతుంది.

నీటి విడుదల, నీటి వినియోగం మొదలైన నాలుగు అంశాల మీద విస్తీర్ణం ఆధారపడి ఉంటుంది. నీళ్లు పారించలేకపోతే నీళ్లు పోవు. నీటి లభ్యత లేకపోతే విస్తీర్ణం తగ్గుతుంది. Crop in pattern డీవియేషన్ ఉంటే, వాటర్ యూజ్‌లో తేడా వస్తుంది కాబట్టి, ఆ Irrigation statistics మారుతుంటాయి. ప్యాక్టికంగా వెట్ ఇచ్చే సందర్భంలో కూడా ఆయకట్టు వివరాలుంటాయి. గ్యాప్ ఆయకట్టు మొదటి నుండి ఉంది. కొత్తగా వచ్చింది కాదు. భారతదేశమంతటా ఈ గ్యాప్ ఆయకట్టు లేకుండా ఉండటానికి భారత ప్రభుత్వం బెంగళూరులోని ఐ.ఐ.ఎమ్. సంస్థ ద్వారా స్టడీ చేయడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇవేమి తప్పుడు లెక్కలు కాదు, అసత్యాలు అసలే లేవు. అసత్యాలు ఎవరు చెపుతారంటే, ఈ హౌజ్‌లో అందరికీ తెలుసు.

శ్రీ ఇ. దయాకర్‌రావు (వర్ధన్నపేట): సార్, నా constituency గురించి కూడా ఉంది. ఒక్కసారి నన్ను మాట్లాడనీయండి.

(ఈ దశలో డా.ఎన్. జనార్ధనరెడ్డి కూడా లేచి తనకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరసాగారు)

MR. SPEAKER : You have asked him some questions.మీరు కొన్ని ప్రశ్నలు అడిగారు. గత నాలుగు సంవత్సరాల్లో ఎన్ని ప్రాజక్టులు పూర్తయ్యాయని అడిగారు. లాస్ట్ గవర్నమెంట్, ఈ గవర్నమెంట్ అనే అంశంలో మీరుండిరి. వారేమో, గత నాలుగు సంవత్సరాల గురించి మంత్రిగారు చెప్పారు.

డా.ఎన్. జనార్ధన రెడ్డి (నాగర్‌కర్నూల్): అధ్యక్షా, మంత్రిగారు వరంగల్ జిల్లా విషయం గురించి మంత్రిగారు సమాధానం చెప్పకుండా దాటవేశారు. దాన్ని కూడా చెప్పమనండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఇందాక జనార్ధనరెడ్డిగారు, వరంగల్ జిల్లాలోని నియోజకవర్గాల వారీగా ఫిగర్స్ చదివారు. పాపం చంద్రబాబునాయుడుగారు ఇదివరకు నీటిని విడుదల చేస్తూ ఫోటోలు దిగారు. చాలా సంతోషం. కాని డిబిఎమ్ 38 లో కాలువలు త్రవ్వి, 80 కి.మీ. కాలువ పొడవు అయితే, వాళ్ల ప్రభుత్వ

హయాంలో ఒక్కనాడు ఒక ఎకరానికి కూడా నీళ్లు ఇచ్చే పరిస్థితి లేకపోతే, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత గత సంవత్సరం 78 వేల ఎకరాలకు, చివరి ఎకరం వరకు నీళ్లు ఇచ్చాము.
ఉ. 10.10

గతంలో చెరువులలో నీరు నింపుకొని ఈతలు కొట్టి ఫోటోలు దిగిన వారు నాతోబాటు ఎస్ఆర్ఎస్‌పి.స్టేజ్2లో నీటిని విడుదల చేసేప్పుడు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. వాస్తవం కాదా? ఆ రోజు నీరు ఉన్నంతమేరకు ఇచ్చింది నిజం కాదా? ఎందుకయ్యా అబద్దాలు మాట్లాడతారు.

( అంతరాయం )

శ్రీ ఇ. దయాకరరావుః నా గురించి చెప్పారు.

మిస్టర్ స్పీకర్ః మీరు చెప్పమంటే చెప్పారు.

డా. నాగం జనార్ధనరెడ్డిః వరంగల్ జిల్లాలో కొత్తగా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క ఎకరానికయినా నీరు ఇచ్చారా? ఒక్క రూపాయి ఖర్చు పెట్టి పనులు చేశారాఅని అడుగుతున్నాను. డోర్నకల్ ఉంది. సదరుమంత్రిగారు పత్రికలలో చెప్పారు. ఇదంతా తెలుగుదేశం పిరియడ్‌లో ఇచ్చిందికానీ కొత్తగా ఒక్క ఎకరం ఆయకట్టుకి ఇచ్చింది లేదని అన్నారు. రెడ్యానాయక్‌గారుచెప్పింది పత్రికలలో ప్రముఖంగా వచ్చింది. ఈ రోజు వరకాల, మహబూబాబాద్, ములుగు, చెన్నూరు, సాయంపేట, ఎక్కడయినా ఒక్క ఎకరమయినా ఇచ్చిందా. ఈ రోజు నీరు ఉంది. వర్షాలు పడ్డాయి, దేవుని పరిపాలన అంటున్నారు. 15రోజులకు ఒకసారి నీరు వస్తోందని అంటున్నారు. కాలువ వెంబడి చెట్లు పెరిగి నాలుగు సంవత్సరాల నుండి ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి చుక్క నీరు లేకుండా పంటలు పండకుండా ఉన్న విషయం వాస్తవం కాదాఅని అడుగుతున్నాను. కావాలంటే, మంత్రిగారిని రమ్మనమనండి. వరంగల్‌లో ఒక్క ఎకరం కూడా ఖర్చు పెట్టింది ఉంటే చూపించమనండి. అక్కడ ఇవ్వలేదు, అందుకు నిరూపించడానికి సిద్ధంగా ఉన్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతThe Gross area shown in the State during 2006-2007 is 128.1 lakh hectares as against 133l in 2005-2006 recording a decrease of 4.1%. During 2006-2007, there is a record decrease of 4.3% likewise, this year even for oil seeds there is a decrease of 115.4% likewise, in the total primary sector if we look at GSDP, there is a decrease of -1.37. నేను చదివేది వారి ప్రచురణ చేసింది, నేను చేసింది కాదు. వీరిని అడిగేదేమంటే వర్షాలు బాగా పడుతున్నాయి. రు.30,000 కోట్లు ఖర్చు పెట్టారు. ఏరియా 42 లక్షల హెక్టార్ల నుండి 10 లక్షల హెక్టార్లు పెంచిన తరువాత 39కి వస్తుంది. ఫుడ్ ప్రొడక్షన్ తగ్గింది. ఈ రోజు ఆదర్శ రైతులని పెట్టారు. వారిని పెట్టినందుకా ఇది. 11లక్షల ఎకరాలు తెలుగుదేశం హయాంలో ఆ రోజు కొత్తగా ఆయకట్టు ఇచ్చాము. దానిని వారు ఇచ్చినట్లు చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఆ వివరాలు పెట్టమనండి, నిరూపిస్తాము.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః ఇది రాజకీయ రచ్చ తప్ప మరొకటి కాదు. వారు ఇచ్చిన గణాంకాలు ఈ మూడు సంవత్సరాల్లో ఏర్పాటు చేసిన ఎకరాలలో ఉందన్నారు. నూటికి నూరు పాళ్లూ అబద్ధం. ఇందులో ఏమాత్రమూ వాస్తవం లేదు. వారు అబద్ధం ప్రస్తావించి నన్ను అబద్ధంఅంటే ఏమి చేస్తాను. 2005-06-07లో షోన్ ఏరియా గురించి మాట్లాడారు. ప్రాజెక్టుల క్రింద ఆయకట్టు వివరాలు గతంలో, ఇప్పుడూ ఈ మూడున్నర సంవత్సరాలు చూసినా, ఇది పూర్తి స్థాయిలో చర్చించడానికి మరొక అవకాశం తీసుకుంటే

బాగుంటుందని అనుకుంటున్నాను. The shown area depends on canal irrigation, well irrigation, bore irrigation, minor irrigation and other ways of cultivation ఇన్క్లూడ్ అయిన గణాంకాలు.దీని మీద పూర్తి స్థాయి చర్చ పెట్టండి. నాకు అభ్యంతరం లేదు. కానీ అడిగిన ప్రశ్న ఒక్కటి, చెప్పేది ఒక్కటి. పొంతన లేకుండా చేసి జనాన్ని కన్ఫూజ్ చేసి తప్పుడు సమాచారం మాదని వారంటున్నారు. ఇప్పుడు నేను చెప్పింది కాకుండా, ఈసంవత్సరం ఏప్రిల్ నుండి వంశధార స్టేజ్ 2 ఫేజ్ 1లో 9,600 ఎకరాలకు, వంశధార స్టేజ్2 ఫేజ్ 2లో 20,000 ఎకరాలకు, పుష్కరంలో మరో 20,000 ఎకరాలకు, తాడిపూడి 42,000 ఎకరాలు, పెద్దేరు పెద్దగడ్డలో 9,000 ఎకరాలకు, మిగిలి ఉంటే దానికి ఇప్పటివరకూ నీటిని విడుదల చేయడం జరిగింది. ఇప్పటి వరకూ వచ్చిన నిధులు చూసినా 1,01,943 ఎకరాలు మొదటి ప్రశ్నలో అనుబంధంగా ఉండే నీరు విడుదల చేసిన వివరాలు. గుండ్లకమ్మ ద్వారా 20,000 ఎకరాలకు నీరు ఇస్తాము. తప్పుడు సమాచారం ఇవ్వవలసిన ఆగత్యం ప్రభుత్వానికి లేదు. ప్రజల మేలు, రైతుల మేలు కోసం జల యజ్ఞం ప్రారంభించడం జరిగింది. దానికి పూర్తి స్థాయిలో చర్య తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్ః ఫైనల్ క్వశ్చన్ అడగమని చెప్పాను. మీరు రెండు సార్లు అవకాశం తీసుకున్నారు. ఇంకా ఎన్ని ప్రశ్నలు ఉన్నాయో ఒక్కసారి చూడండి. 9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీ పెట్టారు. అంటే దాని ఉద్దేశ్యం మిగతా ప్రశ్నలకు అవకాశం రావడానికి. Now no more on this. సింగిల్ సప్లిమెంటరీ పెట్టారు. నాలుగు సప్లిమెంటరీలు రెండు సార్లు అడిగారు.

( అంతరాయం )

మిగతా ప్రశ్నలకు అన్యాయం జరుగుతుంది. అందుకు వీలు కాదు. I will not be able to do justice to the other questions. That is enough. I have been advised by the BAC to be very clear and very firm in continuing this House. So, no more on this. I am sorry. జనార్ధనరెడ్డిగారూ మీరు ఒక్కసారి కాదు. నాలుగు సార్లు అడిగారు. అవకాశం తీసుకున్నారు. Well, you do what you want. I am sorry. No more. When I said no more, it is no more. Whatever you wanted to raise you have raised. మీరు అడిగిన ప్రశ్నకు వారు ఇచ్చిన సమాధానం. When I said no more, it is no more. Whatever you wanted to raise you have raised. మినిస్టర్ గవర్నమెంట్ పొజిషన్ ఇచ్చారు. Now no more on that. నేను రిపీటెడ్లీ అడ్వైజ్ చేస్తున్నాను. సింగిల్ సప్లిమెంటరీ నేను మాట్లాడింది, మాట్లాడితే, I am sorry, deviations have reached a peak where we cannot continue like this. Now enough is enough. No more. I am sorry Janardhan Reddy garu, I cannot help you. We are just wasting the time for other questions. Please kindly understand నాలుగు సార్లు అడిగారు. రెండు సార్లు అవకాశం వచ్చింది. ఇంకా ప్రశ్నలు ఉన్నాయి. పోస్ట్‌పోన్ క్వశ్చన్ ఉంది, షార్ట్ నోటీస్ క్వశ్చన్ ఉంది. How do I go on? It cannot go on like this. We are struck on one question. స్పీకర్‌గారు చెప్పింది వింటూ ఉండాలి. తొమ్మిదిన్నర తరువాత సింగిల్ సప్లిమెంటరీ అయినా అడగండి అంటే 1,2,3,4 సార్లు అడిగారు. ఇంకా అంటే ఎలా?

ఉ. 10.20

(అంతరాయం )

MR. SPEAKER : I am sorry. It cannot go on. When I am saying it cannot go on, it cannot go on. I am sorry. No more. I am telling you I am sorry. It is not right for the Speaker to do like that. I have been advised. Please register your protest.

(INTERRUPTIONS)

He is registering his protest. Chandrababu Naidu garu please register your protest.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు(కుప్పం) : అధ్యక్షా, ఈ రోజు మంత్రి గారు ఇచ్చిన డేటా చూస్తే అందులో వెబ్ సైట్ పెట్టారు. అందులో 11 లక్షల ఎకరాలు అదనపు ఆయకట్టు తీసుకు వచ్చామని చెప్పారు. అలాగే దీనిపైన మా వాళ్లు అందరూ కూడా మీ వరంగల్ జిల్లాలోనే మొత్తం ఆయకట్టులన్నీ తిరిగి మీరు చెప్పే లెక్కలన్నీ కాకి లెక్కలని అక్కడ ప్రూవ్ చేశారు. అక్కడ మీరు చూస్తే ఈ ఆయకట్టుకు సాగు నీరు అందించే అంశం ఈ ఏడాది నీటి లభ్యతపై ఆధారపడి ఉంటుందని అన్నారు. ఇంతవరకూ నీరు ఇవ్వకుండా, ఎప్పుడో నీరు వస్తాయని అప్పుడు ఇస్తామని చెప్పారు. అక్కడ చూస్తే అసలు కాల్వలే త్రవ్వలేదు. పంట కాల్వలు త్రవ్వని పరిస్థితిలో , ఈ ప్రభుత్వం ఎంత బాగా డెవలెప్ చేశారో నేను ఒక ఉదాహరణ చెబుతున్నాను. 2001-02 లో కెనాల్స్ ద్వారా ఆయకట్టు వచ్చి 15 లక్షల 41 వేల 413 హెక్టార్సు. 2002-03, 2003-04, 2004-05, 2005-06లో చూస్తే, 2005-06 లో హైయ్యెస్ట్ ఫిగర్ ఇచ్చారు. 15,72,282 లక్షల హెక్టార్సు అంటే 10 వేల హెక్టార్సు మాత్రమే అదనంగా వచ్చింది. అది కూడా చూస్తే, నా దగ్గర ఫిగర్సు అన్నీ ఉన్నాయి. 2000 సంవత్సరపు ఫిగర్సు చూస్తే ఇంకా దారుణంగా ఉన్నాయి. అప్పుడు 16,49,387 లక్షల హెక్టార్సు అయితే, ఈ రోజు వచ్చింది 15,72 లక్షల హెక్టార్సు మాత్రమే. అంటే, సుమారు లక్ష హెక్టార్సు తగ్గింది. లక్ష హెక్టార్సు మీరు తగ్గించి సొమ్ము చేసుకుంటున్నారు. 2001 లో వచ్చిన ఫిగర్సు కూడా 2005-06 కి గాని , 2006-07 కి ఇంకా తగ్గిపోయింది. ఈ రోజు మీకు చాలా స్పష్టంగా మీ దృష్టికి తెస్తున్నాను అధ్యక్షా. వైజాగ్‌లో మాత్రం 42 లక్షల 42 వేల హెక్టార్సుకు నీరు ఇస్తే, తర్వాత రాను రాను 2005-06 లో 39 లక్షల 81 వేల హెక్టార్సు పడి పోయింది. 2006-07 లో 32 లక్షల 95 వేల హెక్టార్సుకు పడిపోయింది. ఈ సంవత్సరం ఇంకా పడిపోయే పరిస్థితి వస్తోంది. అందువల్ల నేను వ్యవసాయ రంగం పూర్తిగా దెబ్బతిందని నేను ఇప్పుడే చెప్పాను. 2005-06 లో 4.1 శాతానికి పడిపోయింది. అదే విధంగా 2005-06 కి ఇంకా పడిపోయే పరిస్థితి ఉంది. ఇంకో ప్రక్క ఆయిల్ సీడ్సు 15.6 శాతం పడిపోయియి. వాస్తవాలు ఈ విధంగా ఉంటే మంత్రి గారు మాత్రం ఎక్కువ పెట్టామంటున్నారు.

ముఖ్యమంత్రి గారు చెప్పాలి 30 వేల కోట్ల రూపాయలు ఈ రోజు సాగు నీటికి పెట్టామని చెప్పారు. కాల్వలు త్రవ్వామన్నారు. 200-01 లో కంటే లక్ష హెక్టార్సుకు పైగా తగ్గిపోయింది అంటే , అసలు మీరు కాల్వలు తవ్వారా, కాల్వలలో డబ్బు పోసారా? ఎక్కడ పని చేశారు? ఎక్కడ పనులున్నాయి? ఈ విషయాలన్నీ చెప్పవలసిన అవసరం ఉంది. నేను ఇప్పుడు ఇచ్చిన ఫిగర్సు అన్నీ నేను ఇచ్చిన ఫిగర్సు కాదు, మీరు ఇచ్చిన ఫిగర్సే, మీ పబ్లికేషన్సే. ఇవన్నీ చూసిన తర్వాత మీరు సాగు నీటి విషయంలో తప్పుడు సమాచారం ఇస్తున్నారు, తప్పుడు లెక్కలు చూపుతున్నారు, మీరు చూపేవన్నీ కాకిలెక్కలేనని తెలియజేస్తున్నాను. వరంగల్‌లో అసలు మీరు చేయలేదు. మాధవ రెడ్డి కెనాల్ అయితే, ఎమ్ఆర్ అయితే మేము చేసిన తర్వాత మేం పిల్ల కాల్వలు తవ్వాం, పంట కాల్వలు త్రవ్వామని కాకి లెక్కలు చెబుతున్నారు. అవి కూడా సరిగా ఇవ్వలేదు. మీరు చెప్పింది వాస్తవమే అయితే ఈ రోజే వరంగల్‌కు వెళదాం . ఇంక ఎక్కడికీ వెళ్లనవసరం లేదు. పొన్నాల లక్ష్మయ్య గారూ డోర్నకల్‌కు వెళదాం అదే విధంగా మీ సొంత జిల్లాలో మీరు ప్రూవ్ చేయండి. మీరు చెప్పిన ఇన్ఫర్మేషన్ రైట్ అయితే మేం ఏం మాట్లాడం . మీరు చెప్పిన ఆ ఇన్ఫర్మేషన్ తప్పు అయితే మళ్లీ మేం హౌస్‌లోకి వస్తాం, ఎవరు తప్పో, ఎవరు ఒప్పో తెలుసుకుం దాం . అందువల్ల అధ్యక్షా, మమ్మల్ని వాకౌట్ చేయమంటే చేస్తాం . సమాధానం చెబుతాం అంటే కూర్చుంటాం .

(ట్రెజరీ బెంచ్‌ల నుంచి అంతరాయం )

మంత్రి గారూ మా ఛాలెంజ్ తీసుకోవడానికి ఆయనకు అవకాశం లేదు. ఇక్కడేదో మాట్లాడి తప్పించుకోవడం కాదు. రెండు రోజుల తర్వాత హౌస్ కమిటీ వేసి 11 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చిన మాట వాస్తవమా లేదా తెలుస్తుంది. అది కాదంటే, మేం చాలా స్పష్టంగా చెబుతున్నాం . మీరు చెప్పింది పూర్తిగా కాకి లెక్కలే. మీరు కెనాల్స్ కింద కాల్వలు త్రవ్వించిన తర్వాత , ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టిన తర్వాత సుమారు లక్ష ఎకరాలు తగ్గిపోయింది తప్ప ఎక్కడా పెరగలేదు. ఇప్పుడు రాను రానూ ఇంకా తగ్గిపోయింది. అవినీతి విచ్చలవిడిగా పెరిగి పోయింది. మేం ఎన్నోసార్లు చెప్పాం మీరు జల యజ్ఞం చేయండి మేం సహకరిస్తాం అని. అదనంగా ఆయకట్టు కట్టండి మేం పూర్తిగా సహకరిస్తాం అని. మీరు జల యజ్ఞం చేయలేదు. మీరు ధన యజ్ఞం చేశారు. డబ్బులు దుర్వినియోగం చేశారు. ప్రజలకు అప్పులు మిగిలాయి. మీరు మాత్రం కాంట్రాక్టర్సుకు దోచి పెట్టారు. దాని ఫలితం ఎక్కడా ప్రయోజనం రాలేదు. ఆయకట్టు పెరగలేదు. ఇది వాస్తవమని తెలియజేస్తూ, దీనిపై న తెలుగు దేశం పార్టీ తీవ్రమైన అభ్యంతరరి తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : నర్సింహా రెడ్డి గారూ మీ ప్రశ్న ఉంది. ప్రొటెస్టు అన్నది ఒక ప్రొసీజర్ ఉంది. కృశ్చనవర్ లో ప్రొటెస్టు చేస్తారా? దీని మీద సమాధానం ఉంది.

శ్రీ నాయని నర్సింహా రెడ్డి : అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చి మూడున్నర సంవత్సరాలు అయింది. తెలంగాణాకు పెద్ద పీట వేస్తామని, ప్రాజెక్టులు కడతామని చెప్పారు. ఎస్ఆర్ఎస్పి లో ఫస్ట్ ఫేజ్ లో 82 వేల 567 ఎకరాలు , రెండవ ఫేజ్‌లో 2 లక్షల 154 వేల ఎకరాలకు ఇస్తున్నాము, మైనర్ ఇరిగేషన్‌కు ఒక కోటీ 60 వేల 196 ఎకరాలకు ఇస్తున్నారు. అసలు గొలుసు కట్ట చెరువులు ఏవైతే ఉన్నాయో వాటిని ఎండవేశారు. ఈ రోజు ఈ తెలంగాణాకు పూర్తిగా అన్యాయం చేస్తున్నారు. తెలంగాణాకు మేం పెద్ద పీట వేస్తున్నాం, పెద్ద ప్రాజెక్టులు ఇస్తున్నాం అంటూ అక్కడ ఢిల్లీలో గొప్పలు చెప్పారు. తెలంగాణాలో చాలా అభివృద్ధి జరుగుతున్నదని చెప్పారు. కాని నిజానికి ఇప్పుడు మొత్తం తెలంగాణాలో 10 జిల్లాలుంటే మొత్తం 2 లక్షల 89 వేల 785 వేల ఎకరాలకు నీరు ఇస్తున్నాం అన్నారు. కాని తర్వాత రాయలసీమలో 4 జిల్లాలున్నాయి. ఆ 4 జిల్లాలయ 2 ఇలక్షల 25 వేల 101 ఎకరాలకు ఇస్తున్నారు. ఈ విధంగా తెలంగాణాకు అన్యాయం చేస్తున్నారు . తెలంగాణాకు పెద్ద పీట వేస్తాము, ప్రాజెక్టులు ఇస్తాం అంటూ ఎన్నికల ముందు మమ్మల్ని కలుపుకుని ప్రభుత్వంలోకి వచ్చిన ఈ కాంగ్రెసు ప్రభుత్వం ఇప్పుడు తెలంగాణాకు అన్యాయం చేస్తోంది. సరైన న్యాయం చేయడం లేదు. ఈ విధంగా అన్యాయం చేస్తున్నందుకు నిరశనగా మేం వాకౌట్ చేస్తున్నాం.

**(టిఆర్‌యస్ సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)**

ఉ.10.30

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, మామిత్రులు ప్రొటెస్ట్ చేశారు, తెలంగాణాకు అన్యాయం జరిగిందని చెప్పి ప్రొటెస్ట్ చేశారు. ఈరోజు వెబ్‌సైటులో వున్న వివరాలు గానీ, నేను ఇప్పుడు ఇక్కడ చెప్పిన సమాచారం గానీ చూస్తే, వారి ఆక్షేపణలో అర్థం లేదు, సత్యం లేదనే విషయం స్పష్టమవుతుంది. తెలంగాణా ప్రాంతంలో ఈ మూడు సంవత్సరాల కాలంలో 476480 ఎకరాలకు నీరు మేము చూపిస్తే , ఆంధ్ర ప్రాంతంలో 341141 ఎకరాలు పొందుపరచబడితే, రాయలసీమలో 291825 ఎకరాలైతే, తెలంగాణా పట్ల వివక్షత చూపిస్తున్నట్లుగా

మాట్లాడడం చాలా బాధాకరమైన విషయం . ఇవి వెబ్‌సైటులో పెట్టిన వివరాలు . అందులో నూటికి నూరు శాతం వాస్తవాలున్నాయని చెప్పడానికి మరొకసారి సమయం తీసుకుంటున్నాను.

ఇకపోతే గౌరవ ప్రతిపక్షనాయకులుగారు లెక్కల గురించి మాట్లాడారు. తర్వాత వరంగల్ గురించి, ఎఎంఆర్‌పి గురించి కూడా చెబుతున్నారు. అసలు ఈ వివరాలు వెబ్‌సైటులో, పత్రికల ద్వారా రాజకీయ పక్షాలకు పంపడం ఎందుకు చేస్తారు అధ్యక్షా? మేము ఏదైనా అబద్దం చెప్పదలుచుకుంటే ఈ పారదర్శకత ఉంటుందా? వారేదో ఇంకిత జ్ఞానమన్నారు, మరి ఈవిధంగా మాట్లాడితే దాన్ని ఏమంటారో నాకైతే తెలియదు. ప్రభుత్వపరంగా ఇప్పటి వరకు మూడున్నర సంవత్సరాల కాలంలో నీటిపారుదల వ్యవస్థ ద్వారా ఎన్ని ఎకరాలకు నీరు ఇవ్వగలిగామన్న విషయాన్ని, అదే విధంగా నీరిచ్చే వివరాలు ప్రజల ముందు, పత్రికల ముందు, ప్రతిపక్షాలందరి ముందు పెట్టి, ఎంఆర్‌ఓ ఆఫీసులో, ఇరిగేషన్ ఆఫీసులో బాక్సులు పెట్టి, ఇక్కడ పొందుపరచిన అంశాలలో రైతులు ఏవైనా మార్పులు చేర్పులు గమనిస్తే అది ప్రభుత్వానికి తెలియజేసే పరిస్థితిని మేము కల్పిస్తే, , డిసెంబరు ఒకటి నాడు వీటన్నింటినీ కమిటీ ముందు ఉంచుతామని మేము చెబితే వాటిని కాకి లెక్కలంటే , ఈ వ్యస్థ ద్వారా వచ్చే సమాచారంలో పారదర్శకత వుండేలా, ప్రజలు తెలుసుకునే విధంగా మేము చేస్తే .... 8సంవత్సరాల 8 నెలల 11 రోజులు ముఖ్యమంత్రిగా చేసిన ఆయన కాకి లెక్కలంటే బహుశా ఆయన కాలంలో ఆవ్యవస్థలో అన్ని కాకిలెక్కలు వున్నాయేమో, లేకపోతే ఈ ఆలోచన ఎక్కడనుంచి వస్తుంది? వారు చెప్పిన దాంట్లో ఏమాత్రం సత్యం లేదు. నేను చాలా వివరంగా ప్రాజెక్టుల వారీగా పూర్తయిన ప్రాజెక్టులు, పాక్షికంగా నీరు విడుదల చేసిన ప్రాజెక్టుల వివరాలు చెప్పాను. ఎఎంఆర్‌పి గురించి నేను మొదలే చెప్పాను. ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వలేని పరిస్థితి వుంటే, ఈ మూడున్నర సంవత్సరాలలో మేము నీరు ఇస్తున్నామే తప్ప వారు ఒక్క ఎకరానికి కూడా ఇవ్వలేదు. ఎఎంఆర్‌పి ను మేము మొదలుపెట్టి పూర్తి చేశామని చెప్పలేదే . ఎందుకు ఈ అసత్యాలు మాట్లాడతారు?

అధ్యక్షా, మహానుభావుడు చంద్రబాబు నాయుడుగారు వరంగల్‌కు వచ్చారు. ఆయన ఆ పైపుల దగ్గరికి తెలిసి వచ్చారో తెలియక వచ్చారో గానీ, rejected pipes అని రాసి వున్న వాటిని చూశారు. నాణ్యత అంటే ఇదేనా? అంటూ పత్రికలలో మొదటి పేజీలో వచ్చే రకంగా మాట్లాడారు. తెల్లారి నేను కూడా అక్కడికి వెళ్లాను, rejected pipes అని స్పష్టంగా రాసి వుంది. క్వాలిటీ కంట్రోల్ రిపోర్టులున్నాయి, నిర్మాణ సంస్థల రిపోర్టులున్నాయి, ఏరోజు ఏ సమయంలో అది నమోదు అయిందో రికార్డుల్లో వున్న విషయం పత్రికల ద్వారా తెలియజేశాను. వాస్తవాలు ఈవిధంగా వుంటే, వారు ఆవిధంగా మాట్లాడడం అంతకంటె దౌర్భాగ్యం ఏమైనా వుంటుందా? రైతుల మీద ఈ కసి ఎందుకో మాకు అర్థం కావడం లేదు. మామీద ఏమైనా వుంటే ఫర్వాలేదు గానీ జలయజ్ఞం కార్యక్రమం మీద తప్పుడు సమాచారం ఇవ్వడం, ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని చెప్పడం ఎంతవరకు సమంజసం? నిర్లక్ష్యం చేసింది మీరు, వ్యవసాయం దండగ అన్నది మీరు . పదేళ్లలో సంవత్సరానికి వెయ్యి కోట్లు కూడా ఖర్చు పెట్టలేని దౌర్భాగ్య స్థితిలో వుండి మేము చేశాం, మేము చేశామని చెబుతారా? జలయజ్ఞంలో భాగంగా అన్ని ప్రాంతాలకు సంబంధించి చేపట్టిన కార్యక్రమాలను తప్పనిసరిగా పూర్తి చేస్తాం . ఈ సంవత్సరం ఏప్రిల్ నుంచి 1.2 లక్షల ఎకరాలను నీరు ఇవ్వడం జరిగింది. గుండ్లకమ్మ క్రింద మరో 20వేల ఎకరాలకు నీరిచ్చే కార్యక్రమం జరుగుతోంది. ఈ కార్యక్రమాన్ని పూర్తిగా విజయవంతం చేస్తాం, రైతులకు మేమే నీరు ఇవ్వగలుగుతాం, రాజశేఖర్‌రెడ్డిగారి నేతృత్వంలోని ప్రభుత్వమే ఈ ప్రాజెక్టులకు పునాదులు వేసి పూర్తి చేసే కార్యక్రమం చేస్తుందే తప్ప రాజకీయ లబ్ధి కోసం చేస్తుంది కాదు, ఈ అవాకులు చెవాకులు మానుకోమని చెబుతున్నాను.

డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ప్రతిపక్షనాయకులుగారు మాట్లాడుతూ వాస్తవాలను పూర్తిగా వక్రీకరించే ప్రయత్నం చేశారు. I am only interfering to set the records straight. ఆయన తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసి, ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేయబడడం అంటే ఏమిటో, ఇరిగేషన్‌లో నీరు ఇవ్వడం అంటే ఏమిటో ఆయనకు డిఫరెన్స్ తెలియదంటే I am only sorry about it. ప్రాజెక్టులు పూర్తయినప్పటికీ, పిల్లకాల్వల వరకు కూడా పూర్తి చేస్తేనే ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేయబడినట్లు . For any reason, ప్రాజెక్టుల్లో నీరు రాకపోతే, లేక ప్రాజెక్టులు పూర్తి అయ్యేసరికి , సపోజ్ ఫిబ్రవరిలో ప్రాజెక్టు పూర్తి అయిందనుకుందాం, వర్షాలు ఫిబ్రవరిలో రావు కదా, ఆ సంవత్సరానికి ఆ ప్రాజెక్టు పూర్తి అయినట్లు లెక్కకు వస్తుంది. దీంట్లోకి నీరు వచ్చేది జూన్, జూలై నెలల్లోనే . కాబట్టి ఆ తర్వాతి సంవత్స రానికి ఇరిగేషన్ వస్తుంది. కాని అంతకు ముందు సంవత్సరానికే ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ అయినట్లు అవుతుంది. వ్యవసాయమే పూర్తిగా దండగ అన్నవారికి ఇటువంటి విషయాలేమీ తెలియవని అనుకుంటాను. నాకు తెలిసి ఈ రాష్ట్రానికి ఇంతవరకు ముఖ్యమంత్రిగా పని చేసిన ఏ ఒక్కరికి కూడా వ్యవసాయం పట్ల చులకన భావం లేదు. వ్యవసాయం పట్ల నిర్లక్ష్యం, చులకన భావం, వ్యవసాయమే దండగని చెప్పింది తొమ్మిది సంవత్స రాలు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు తప్ప మరి ఏఇతర ముఖ్యమంత్రి లేనే లేరని చెప్పడానికి I am not shying away, it is a matter of fact. ఈ మూడు సంవత్సరాలలో వ్యవసాయం దెబ్బతిన్నదని చెప్పడానికి ఆయనగారు ప్రయత్నం చేస్తున్నారు. ఆయనగారు అధికారంలో వున్న 9 సంవత్సరాలలో వ్యవ సాయం బాగా వుందట, పంటలు బాగా పండాయట . ఈ మూడు సంవత్సరాలలో మాత్రం బాగా పండలేదట . అధ్యక్షా, ఇప్పుడు తెలుగుదేశం పార్టీ బెంచీలు ఖాళీగా వున్నాయి. అంతకు ముందు 9 సంవత్సరాలలో వర్షాలు బాగా పడ్డాయో లేక ఈ నాలుగు సంవత్సరాలలో బాగా వర్షాలు పడ్డాయో ఈ హౌస్‌లో వున్న ఏ ఒక్క రైనా గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పమని కోరుతున్నాను. కేవలం రాజకీయం కోసం మాట్లాడితే నేను చెప్పలేను గానీ వాస్తవాలు చెప్పమని కోరుతున్నాను. నేను చాలామందిని చూశాను, మంత్రులను చూశాను, ప్రతిపక్షనాయకులను చూశాను, మాజీ ముఖ్యమంత్రులను చూశాను గానీ, వారిలో వర్షాలు వచ్చినపుడు బాధ పడ్డవారిని ఏఒక్కరిని కూడా నేను చూడలేదు. వర్షాలు వస్తే బాధపడతారెందుకు వీళ్లు? ఆయనగారు అధికా రంలో వున్న 9 సంవత్సరాల కాలంలో 2001-02 ఈ ఒక్క సంవత్సరంలో బాగా పంటలు పడ్డాయి పొరపా టున. ఆ ఒక్క సంవత్సరంలో పండింది ఎంతంటే - 113 లక్షల టన్నుల వరి పండింది, 14 లక్షల టన్నుల మొక్కజొన్న పండింది, మిగతా ఆహారధాన్యాలు మరొక 8.51 లక్షల టన్నులు పండింది 2001-02 లో . తర్వాత 2002-03 సంవత్సరంలో 73 లక్షల టన్నుల వరి పండింది, పొరపాటున 2001-01 లో 113 లక్షల టన్నుల వరి పండింది . 2003-04 వ సంవత్సరంలో కూడా అధికారంలో వున్నది వాళ్లే . అప్పుడు 89 లక్షల టన్నుల వరి పండింది, ఆ మూడు సంవత్సరాల సగటు తీసుకుంటే 92 లక్షల టన్నులు పండింది. మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో 96 లక్షల టన్నులు పండింది. రెండో సంవత్సరంలో 117 లక్షల టన్నులు పండింది, మూడవ సంవత్సరంలో 118 లక్షల టన్నులు పండింది. ఈ సంవత్సరం ఇంకా ఎక్కువగా పండుతాయని మా అంచనా . వారు అధికారంలో వున్న చివరి మూడు సంవత్సరాల సగటు లెక్క తీసుకున్న పుడు 92 లక్షల టన్నులైతే, మేము అధికారంలోకి వచ్చిన మొదటి మూడు సంవత్సరాలలో ఇప్పటి వరకు 110 లక్షల టన్నులు పండింది. ఆ ఒక్క 2001-02 సంవత్సరాన్ని తీసుకుని మాటిమాటికి మేము చాలా గొప్పగా పని చేశామని, వ్యవసాయం బాగా పండిందని చెప్పుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు.

ఉ 10.40

అప్పుడు వ్యవసాయం బాగా వుందని చెప్పడానికి ప్రయత్నం చేస్తే, అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో ఎనిమిది కోట్ల మంది జనాభా వున్నారు. ఇందులో కోటి మందికి పైగా రైతాంగం వుంది. కోటి కుటుంబాలకు పైగా రైతాంగం వుంది. ఎవరిని మోసం చేస్తున్నారు. ఇక టోటల్‌గా కోర్సు గ్రెయిన్ ప్రొడక్షన్ అయితే, వారు అధికారంలో వున్న చివరి మూడు సంవత్సరాల యొక్క, మేము అధికారంలోకి వచ్చిన మొదటి మూడు సంవత్సరాలకు ఇప్పుడు కంపెల్ చేశాము. ఇవాళ ఎంఎస్‌పి. ధరకు సంబంధించి రిప్లయ్ వుంటుందని మా అధికారులు కంపెల్ చేశారు. కొన్ని ఫిగర్స్ ఇస్తున్నాను. మేము అధికారంలోకి వచ్చిన మొదటి మూడు సంవత్సరాలలో 142 లక్షల టన్నులు యావరేజ్ ప్రొడక్షన్. అధ్యక్షా. టోటల్ పల్సెస్ వారు అధికారంలో వున్న చివరి మూడు సంవత్సరాలలో ప్రొడక్షన్ 11 లక్షల టన్నులు అయితే, మేము అధికారంలోకి వచ్చిన మొదటి మూడు సంవత్సరాలలో 12.5 లక్షల టన్నులు. అట్లాగే గ్రౌండ్ నట్. వారి చివరి మూడు సంవత్సరాలలో సగటు ఉత్పత్తి 10 లక్షల టన్నులు అయితే, మేము అధికారంలోకి వచ్చిన తరువాత సగటు ఉత్పత్తి 12 లక్షల టన్నులు. సన్-ఫ్లవర్ 2 లక్షల 76 వేల టన్నులు అయితే ఈ మూడు సంవత్సరాలలో 3 లక్షల 06 వేల టన్నులు సగటు. సోయాబీన్ 74 వేల టన్నులు అయితే ఈ మూడు సంవత్సరాలలో సోయాబీన్ 1 లక్షా 55 వేల టన్నులు. క్యాస్టర్ 1 లక్ష టన్నులు అయితే, ఈ మూడు సంవత్సరాలలో 1 లక్షా 10 వేల టన్నులు. అదర్ ఆయిల్ సీడ్స్ 44 వేల టన్నులు అయితే, ఈ మూడు సంవత్సరాలలో 46 వేల టన్నులు. టోటల్ ఆయిల్ సీడ్స్ 15 వేల 13 లక్షల టన్నులు అధ్యక్షా వారు అధికారంలో వున్న చివరి సంవత్సరాలలో. మేము అధికారంలోకి వచ్చిన మొదటి మూడు సంవత్సరాలలో 18.51 వేల టన్నులు. ఇక కాటన్ విషయానికి వస్తే 16 లక్షల బేళ్లు వారు అధికారంలోకి వచ్చిన చివరి మూడు సంవత్సరాలలో సగటు. మేము అధికారంలోకి వచ్చిన మొదటి మూడు సంవత్సరాలలో, ఈ సంవత్సరంది ఇంకా లెక్కలు చెప్పడం లేదు. ఈ సంవత్సరం ఇంకా బంపర్ క్రాప్. కాటన్ గానీ, వేరుశెనగ గానీ, వరి కానివ్వండీ ప్రతి ఒక్కటీ కూడా.

( అంతరాయం )

శ్రీ చాడా వెంకట రెడ్డి : ఆ గవర్నమెంట్‌లో కంటే ఈ గవర్నమెంట్‌లో వ్యవసాయ పంటలు బాగున్నాయి.

( అధికార పక్ష సభ్యుల నుండి చప్పట్లు )

డా.వై.యస్. రాజశేఖర రెడ్డి : వెంకట రెడ్డి గారూ, థ్యాంక్యూ, థ్యాంక్యూ వెరీ వెరీ మచ్. కాని ప్రధాన ప్రతిపక్ష నాయకుడి గారికి అర్థం కావడం లేదు మా బాధ. ఆయన మైండ్ ఇంకా సెట్ కాలేదంట. అలాగే కాటన్ కూడా 21 లక్షల బేళ్లు వుంటే, వారు అధికారంలో వున్న చివరి మూడు సంవత్సరాలలో అయితే 16 లక్షలు, అయితే ఈ మూడు సంవత్సరాలలో సగటు 21 లక్షల టన్నులు. షుగర్ కేన్ 161 లక్షల టన్నులు వుంటే మాది 183 లక్షల టన్నులు. అలాగే ప్రత్తి క్రాప్ కూడా. ఏ ఒక్క క్రాప్ కూడా వారు అధికారంలో వున్న సంవత్సరంలో కంటే మేము అధికారంలో వున్న సంవత్సరాలలో సగటు చాలా బాగుంది. కాని అదేదో వారు అధికారంలో వున్నప్పుడు బాగా పండిందని చెప్పి అనిపించుకోడానికి ప్రయత్నం చేస్తే మళ్లీ మాట్లాడుతున్నాను. 33 వేల కోట్ల రూపాయలు డబ్బు ఖర్చు పెట్టామని, ఎక్కడిదీ ఆయకట్టు అని చెప్పి అంటున్నారు. ఇది ధనయజ్ఞం, జలయజ్ఞం కాదని చెప్పి అంటున్నారు. ఇవాళ వారు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా ప్రాజెక్టులు కళ్లకు కట్టినట్లు కనబడుతున్నాయి. మన రాష్ట్రంలోనే 8 కోట్ల మంది కళ్ల ముందు జరుగుతున్నాయి. ఏదో సామెత

చెప్పినట్లు సూర్యుడికేదో అడ్డం పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. చివరకు ఎవరూ, రాష్ట్ర ప్రజలు ఎవరూ ఒప్పుకోవడం లేదు. కాబట్టి అనవసరంగా ప్రధాన ప్రతిపక్ష పార్టీ వాళ్లు, అటువంటి ప్రధాన ప్రతిపక్ష పార్టీకి వున్న, అందులో తొమ్మిది సంవత్సరములు ముఖ్యమంత్రిగా వున్న పెద్ద మనిషి ప్రధాన ప్రతిపక్షానికి సంబంధించి నాయకుడిగా వున్నప్పుడు ఏదైనా వారి యొక్క పరిపాలనలో మేము ఇది చేశాము, మీరు ఇంతకంటే బాగా చేయండి అని చెబితే సంతోషిస్తాము. అంతేగానీ, మేము అధికారంలోకి వచ్చిన ఈ మూడు సంవత్సరాలలో అసలు ఏమీ పని చేయలేదు, ప్రాజెక్టులు కట్టడం లేదు, రేషన్ కార్డులు ఇవ్వలేదు, ఇళ్లు కట్టడం లేదు, పెన్షన్లు ఇవ్వడం లేదు అనే పద్ధతులలో మాట్లాడడం, పావలా వడ్డీకి మీరసలు ఇవ్వడం లేదు అనే పద్ధతిలో మాట్లాడడం బాగా లేదు. కొంచెం ప్రజలకు మనం మాట్లాడితే ఫలానా వాళ్లు ఫలానా పద్ధతిగా మాట్లాడారు అని చెప్పి అనిపించుకుంటే బాగుంటుంది అని చెప్పి మీ ద్వారా ప్రధాన ప్రతిపక్షానికి సవినయంగా మనవి చేస్తున్నాను.

MR. SPEAKER : Question no. 67(8546) is postponed at the request of the Member. The rest of the questions are deemed to have been answered.(అనుబంధము -1)

Now the House is adjourned for tea for 15 minutes

( At 10-45 a.m. the House was adjourned for tea for 15 minutes.)

(టీ విరామం అనంతరం సభ తిరిగి గం .11.13 లకు పునఃప్రారంభమైనది.)
( గౌరవ సభా పతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

(సీపీఐ, పీపీయం పార్టీల సభ్యులు నోడల్ ఏజెన్సీపై చర్చించాలని తమ సీట్ల నుంచి లేచి నిలబడి కోరసాగారు)

## సభా కార్యక్రమం
## (నోడల్ ఏజన్సీ ఏర్పాటు గురించి)

మిస్టర్ స్పీకర్: నోముల నర్సింహ్మయ్యగారూ, చాడ వెంకటరెడ్డిగారు మీరు నోడల్ ఏజెన్సీపై క్లారిఫికేషన్ అడిగారు. That will come up. అది వస్తుంది. ఎంఎస్పీ మీద చర్చ ముగించి ఆ తరువాత I take up immediately.

(సీపీఐ, సీపీయం సభ్యుల నుంచి అంతరాయం)

కావున మీరు దయచేసి వినండి. ఇప్పటికి సభా సమావేశాలు ప్రారంభమై వారం రోజులైనది కావున తొందరగా కంప్లీట్ చేద్దాం. పత్రికా విలేకరుల అరెస్టుపై హోంమంత్రిగారి స్టేట్మెంట్ నిన్న మిగిలిపోయింది. దానిపై హోంమంత్రిగారు రెండు నిమిషాలలో ముగిస్తారు. అది పూర్తి అయిన తరువాత చర్చకు చేపడదాం. మీరందరూ పత్రికా విలేకరుల మీద కేసులు, అరెస్టు మీద మీరు మీ మీ అభిప్రాయాలు చెప్పారు. దానిపై మొన్ననే హోంమంత్రిగారు ప్రకటన చేశారు.

(సీపీఐ, పీపీయం పార్టీల సభ్యులు నోడల్ ఏజెన్సీపై చర్చించాలని తమ సీట్ల నుంచి లేచి వెల్లోకి వచ్చి కోరసాగారు)

హోంమంత్రిగారు ఆ విషయంలో చేప్పేది ఏమీ లేకపోతే the matter will be closed. హోంమంత్రిగారు పత్రికా విలేకరుల అరెస్ట్ విషయంలో మీరు మొన్న స్టేట్మెంట్ చేశారు.

(సీపీఐ, సీపీయం సభ్యుల నుంచి అంతరాయం)

మీరు ఒక్క నిమిషం వినండి . ఈ విషయం రెండు నిమిషాలలో పూర్తవుతుంది.

(సీపీఐ, సీపీయం సభ్యుల నుంచి అంతరాయం)

నర్సింహ్మయ్యగారూ, ఇప్పుడు సభ ముందు మూడు అంశాలున్నాయి. మీరు దయచేసి మీ సీట్లలో కూర్చోండి. మీరు నోడల్ ఏజెన్సీ విషయమై చర్చ చేపట్టాలని కోరుతున్నారు. మీరు రెండు నిమిషాలు కూర్చొని వింటే తరువాత మరలా రావచ్చు. కావున ఒక్క నిమిషం కూర్చోండి.

శ్రీనోముల నర్సింహ్మయ్య: నోడల్ ఏజెన్సీపై చర్చించిన తరువాత ఆ విషయం చర్చకు చేపట్టండి.

## 2. కర్నూలు జిల్లాలో విలేకరులపై జరిగినదౌర్జన్యం మరియు అరెస్టు గురించి

శ్రీ కె.జానారెడ్డిః అధ్యక్షా, కర్నూలు జిల్లాలో విలేకరులపై జరిగిన సంఘటన గురించి నేను మొన్న స్టేట్‌మెంట్ చేశాను. ఆ తరువాత క్లారిఫికేషన్ కూడా వివరంగా ఇవ్వడం జరిగింది. ఆ విషయంలో ఇప్పటికే విలేకరులు బెయిల్‌కు దరఖాస్తు చేయడంతో విడుదల కావడం కూడా జరిగింది. ఇప్పుడు విచారణ కొనసాగుతుంది. విచారణ పూర్తయిన తరువాత వాస్తవాలను దృష్టిలో పెట్టుకొని, సభ్యులు ఇచ్చిన సూచనలను, సలహాలను అనుసరించి విలేకరులపై పెట్టిన కేసులను ఉంచాలనా, ఎత్తివేయాలనా అనే విషయం పరిశీలనలోకి తీసుకుంటుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డిః అధ్యక్షా, గత మూడు రోజులుగా సభలో విలేకరుల సంక్షేమం గురించి లేదా కర్నూలు జిల్లాలో జరిగిన విషయాలను సభ్యులు ప్రస్తావించడం జరిగింది. ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయితే అసలు విలేకరుల సంక్షేమం అంతా తామే చేస్తున్నట్లు చాలా ప్రకటనలు చేయడం జరిగింది. కానీ వాస్తవానికి తొమ్మిది సంవత్సరాల వారి హయాంలో ఎన్నో ధఫాలుగా విలేకరుల అవసరాల గురించి కార్యక్రమాలు చేపట్టినట్లు చెబుతున్నారు కానీ వారి హయాంలో విలేకరులను పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ సందర్భంగా ఒకటి, రెండు విషయాలు మీ ద్వారా సభ దృష్టికి తీసుకరావాల్సిన అవసరముంది.

(అంతరాయం)

మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు, నాలుగు సంవత్సరాలలో విలేకరుల సంకేషమానికి ఆరోగ్య భీమా పథకాన్ని ఏర్పాటుచేసి దాదాపు 180.64 లక్షల రూపాయలు ఖర్చు చేసి ప్రారంభించాం. విలేకరులకు యాక్సిడెంట్ జరిగితే అదనంగా మరొక లక్ష రూపాయలు అందే అవకాశముంది. అలాగే వైద్య సదుపాయం కోసం కావాలంటే లక్ష రూపాయలు వెచ్చించే అవకాశం కూడా ఉంది. దీనిలో ఎలాంటి పరిమితి లేదు. ఎంత మందికైనా ఇవ్వవచ్చు. ఈ సంవత్సరం దాదాపు పదమూడు వేల మంది విలేకరులకు అక్రెడిషన్ కార్డులు ఇచ్చిన విషయం మరచిపోకూడదు. విలేకరుల సంక్షేమంకోసం 1998-2004 సంవత్సరాల మధ్య కాలంలో విలేకరుల సంక్షేమానికి 8,34,500 రూ.లు ఖర్చు చేస్తే మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ మూడు సంవత్సరాలలో 20,79,848 రూ.లు ఖర్చుపెట్టడం జరిగింది. ఇవాళ సంక్షేమం దృష్ట్యా విలేకరుల ప్రయోజనాలు కాపాడడం కోసం ఎన్నో విధాలుగా చర్యలు తీసుకుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వం, చట్ట సభలు, న్యాయస్థానాలకు స్వయంప్రతిపత్తితోబాటు పత్రికా స్వేచ్ఛ ప్రధానమైనదిగా గుర్తించింది.

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించడం జరిగింది. తరువాత కాలంలో ఏ ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు ఇన్ని సౌకర్యాలు కల్పించలేదు. రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం ఈ రాష్ట్రంలోని జర్నలిస్టుల అవసరాలను గురించి ఇండ్ల స్థలాలను కేటాయించిన విషయం ఎవరూ మరచిపోకూడదు. ఇటీవల కర్నూలు జిల్లాలో జరిగిన సంఘటన గురించి హోం మంత్రిగారు పూర్తి వివరాలు సభకు తెలియజేశారు. విలేకరుల విధానంలో, వారు చేస్తున్న కార్యక్రమాల్లో స్టింగ్ ఆపరేషన్ విధానం తీసుకొచ్చి తద్వారా సమాజంలో ఉన్నటువంటి విషయాలను ప్రభుత్వ దృష్టికి తేవడానికో, లేకుంటే సమాజాన్ని ప్రభావితం చేయడానికో కొన్ని ప్రయత్నాలు వారు చేస్తున్న విషయం వాస్తవం.

ఉ. 11.20

ఆ విధానం ద్వారా సమాజంలో వున్నటువంటి విషయాలను ప్రభుత్వం దృష్టికి తేవడానికి, లేదంటే సమాజాన్ని ప్రభావితం చేయడానికికొన్ని ప్రయత్నాలు చేస్తున్నటువంటి విషయం వాస్తవం . దాన్ని కూడా మనం స్వాగతించాల్సిందే, తప్పులు ఎత్తి చూపించినపుడు దాన్ని ప్రభుత్వం కూడా స్వాగతించి, దాని మీద చర్యలు తీసుకోవడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ఈ సందర్భంలో చివరిగా మీకొక్క విషయం తెలియజేయాలి. ఇటీవలే ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ చెప్పిన ఒక్కటి, రెండు విషయాలు మీకు చదివి వినిపిస్తాను. " Expressing unhappiness over what we call frivalization, corporatization and tampering of notes that is taking place every where. The Chairman of the Press Council of India Justice (Retired) G.N. Ray admitted that they have been attempting for setting up Common and Independent Media Agency. " అని చెప్పి వారు కోట్ చేస్తూ అధ్యక్షా, He said it was unfortunate that one or two sting operations in recent times had brought shame to the country and said that they need to be condemned. అని చెప్పి వారు కామెంట్ చేయడం జరిగింది. ఈ విధమైన స్టింగ్ ఆపరేషన్ సమాజానికి ప్రయోజనం చేకూర్చేది అయినపుడు పర్వాలేదు. లేదా ప్రభుత్వాన్ని ఎన్‌లైటెన్ చేయడానికి చేసే ప్రయత్నం అయినా పరవాలేదు కానీ అది తప్పు దారిలో నడిపించేదానికో, తప్పుడు సమాచారాన్ని అందించేదానికో అయితే మాత్రం అది ఎప్పుడు కూడా మనం సమర్థించలేనటువంటి విషయం. దీని మీద ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 'Setting up of Common and Independent Media Agency to regulate the functioning of entire media." అని చెప్పి రిటైర్డ్ చైర్మన్ జి.ఎన్. రే చెప్పిన విషయాలు తమకు కూడా పంపిస్తాను. మీరు కూడా చూడండి. ఈ విషయాలన్నీ పరిగణనలోకి తీసుకున్న తరువాత ఇవాళ ప్రజాస్వామ్య వ్యవస్థలో పాత్రికేయుల పట్లగాని, పత్రికా స్వేచ్ఛ పట్లగాని మన ఈ ప్రభుత్వానికి ప్రగాఢమైన నమ్మకం వుంది, ప్రగాడమైన విశ్వాసం వుంది అని చెప్పడానికి నేనేమి వెనకాడడం లేదు. కానీ మొన్న జరిగినటువంటి ఈ చర్చలో ప్రధాన ప్రతిపక్షం ఏదో విలేకరులకే మేమంతా దగ్గరగా వున్నట్లు, తామే ఉద్ధరించినట్లు మాట్లాడిన తీరు సరైంది కాదు. గత ప్రభుత్వం ఒకటి, రెండు పత్రికా యాజమాన్యాలను వెనకేసుకుని 9 సంవత్సరాలు వాళ్ల ప్రయోజనాల కొరకే ప్రయత్నం చేసింది తప్ప ఆ పత్రికల్లో పని చేస్తున్నటువంటి వారి అవసరాలను గుర్తించిందా? ఇవాళ వారు గుర్తు చేసుకోవాలి, ఇవాళ వారు ఆత్మవిమర్శ చేసుకొని మాట్లాడితే మంచిది కానీ, ఇవాళ ఈ ప్రభుత్వాన్ని విమర్శించాలనే ధోరణితో మాట్లాడే ప్రయత్నం చేయడం ఏ మాత్రం తగనిది అని ఈసందర్భంగా తెలియజేస్తూ నాకిచ్చిన ఈ అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా ....

( అంతరాయం )

( తెలుగుదేశం మరియు వామపక్షాల సభ్యులు క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరడం జరిగింది )

మిస్టర్ స్పీకర్ : క్లారిఫికేషన్ గురించి ఇంతకు ముందే ఒకటి, రెండు రౌండ్‌లు అయిపోయినట్టున్నాయి.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఆ రోజూ, ఇప్పుడు సమాచార శాఖా మాత్యులు ఆనం సోదరులు చెప్పిన విషయాన్ని నేను తక్కువ చేసి చెప్పను గాని, మన హోం మంత్రి గారికి సంబంధించి సెక్షన్ ఆఫ్ లా, యాక్ట్సుకు సంబందించి ఆ పోలీసులు వాటిని ఏ విధంగా ఎక్సర్ సైజ్ చేస్తున్నారో రెండు, మూడు నిమిషాల్లో మీకు తెలియజేయాలి. ఎందుకంటే ప్రతిసారి పోయిన శాసనసభలో కూడా సూట్‌కేస్ బాంబ్ కేసులో మరి వారికుండే బ్రెయినే మరి అట్లా తయారయ్యిందేమో తెలియదుగాని అప్పుడూ సెక్షన్ ఆఫ్ లా గురించి అదే. ఒక్కసారి చూస్తే మా హోం మంత్రి గారి స్టేట్ మెంట్ ప్రకారంగా క్రైమ్ నెంబరు 146/2007, ఐ.పి.సి. 464,420,409 క్రింద మీరు రిమాండ్ చేసింది ఎవరిని సార్? విలేకరులను చేసినారు. సార్ ఇప్పుడు ఒక్కటే సార్ ఈ సెక్షన్ 409 ఐపిసి ఏం చెబుతుంది సార్? "Criminal breach of trust by a public servant or by bank merchant or agent." ఇక్కడ ఎవరు సార్ పబ్లిక్ సర్వెంట్? మద్దిలేటి. ఇద్దైతే వీళ్లు కాదు కదా. రెండవది ఇంకా దారుణమేమంటే కనీసం రిమాండ్ చేసేటప్పుడు సిడిలు చూసుకునే ఆలోచన ఆ పోలీసు శాఖకు లేకపోతే ఇంకెందుకు సార్ ఆ డిపార్టుమెంటు. మళ్లీ మన వద్దకు తీసుకువచ్చారు. ఇంకొటేమంటారంటే ఐపిసి సెక్షన్ 464 చాలా దారుణంగా వుంది. 'making a false document." ఫాల్స్ డాక్యుమెంట్ అనేది ఎవరు? పబ్లిక్ సర్వెంట్. వీళ్లు ఏం చేసినారు, ఫాల్స్ డాక్యుమెంట్ కాదు కదా మా వాళ్లు బయట వున్నారు లేవలేకుండా పోతున్నారు పాపం నువ్వు చూడలేని పెద్దమనిషివి కదా సంతకం పెట్టుకో అని బ్లాంక్ షీట్ ఇచ్చినారు, వాళ్ల లెక్క ప్రకారంగా తప్పు అనుకుందాం . అది ఫాల్స్ డాక్యుమెంటు ఎట్లా అవుతుంది సార్. This particular Madduletti himself intentionally and knowingly gave these documents to them. ఈ సెక్షన్ కూడా అప్లై కాదు. 420 చీటింగ్ సార్ అది. 420 కు సంబంధించి చూస్తే అసలు ఏ రకంగా కూడ వీళ్లకు అప్లై కాదు. పూర్తిగా ఇది 416 Impersonation and cheating క్రిందకు వస్తుంది. మంత్రిగారు చూపించిన స్టేట్‌మెంట్‌లో ఆ 416 లేదు. నేను అనేదేమంటే ముఖ్యమంత్రిగారు చూపించిన స్టేట్‌మెంట్‌లో ఈ సందర్భంగా నా రిక్వెస్ట్ ఏమంటే పోలీసులను అన్ని మీరే కాల్చేయ మంటున్నారు, చంపేయమంటున్నారు, అని చెప్పేది మిమ్మల్ని కాదు. ఈ సిస్టంకు బాధ్యత వహించాల్సింది మీరు. సార్ ఇది నేటివిటి రెసిడెన్స్ సర్టిఫికెట్ . కర్నూలు జిల్లాది. ఒకవేళ ఈ సీలు ఫోర్జరీ అయినా, ఈ సంతకం ఫోర్జరీ అయినా, మీరు నాకు ఏం చెప్పినా వింటాను. ఇప్పుడు ఇది ఏ బంగ్లా దేశస్థునికో, లేదా అంతర్జాతీయ ఉగ్రవాదికి ఎవరికో ఒకరికి దొరికితే నేను ఇక్కడ వాడిని అని తెచ్చుకుంటారా, ఇటువంటివి ఇదొక్కటికాదు సార్ కొన్ని వందలు వున్నాయి. దీన్ని మనం నేరమని అందామా, అందుకనే ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి మీరు మాట్లాడిన మాటలు బాగున్నాయి, మాట్లాడిన తీరు బాగుంది. ఈ దస్తూరీ మీదైతే వారిని వదిలి వేస్తామన్నారు. కానీ ఈ స్టేట్‌మెంట్ ఏమిటి, ఈ అరెస్ట్ చేయడమేమిటి, అసలు కనీసం మీ పోలీసులు మినిమం కనీసం బ్రెయిన్ అప్లై చేయకపోతే ఎట్లా అవుతుంది. పోనీ మద్దిలేటి. మద్దిలేటికి సంబంధించి పేపర్ స్టేట్‌మెంట్ చూస్తే మరీ దారుణంగా వుంది. ముద్దాయిని సాక్షిగా మార్చారు. మీరెవరండి మార్చడానికి, he should be remanded, రిమాండు చేసిన తరువాత వాడి ఫాక్ట్స్ ప్రకారంగా మేము చేసినాము అని చెప్పి చార్జ్‌షీట్ వేసేటప్పుడు వాడిని అప్రూవర్‌గా కోర్టులో వాడు 164 స్టేట్‌మెంట్ చేసిన తరువాత వాడు అప్రూవర్‌గా మారిపోతాడు. అంటే అంతా చట్టము మీరే, న్యాయము మీరే, మార్చేది మీరే. అన్ని మీరే అయిన తరువాత ప్రెస్ తన బాధ్యతను నిర్వహిస్తే తప్పెలా అవుతుంది. ఈ ప్రతిపక్షాలకు ఇంకొక యంత్రము ఏముంది సార్ ప్రెస్సే. ప్రెస్ ఆ రోజుగాని, ఈ రోజు గాని, దానికుండే లిమిటేషన్స్ దానికుండవచ్చు, దానికి వుండే వెస్టెడ్ ఇంట్రెస్ట్స్ దానికుండవచ్చు. కానీ బేసికల్‌గా పబ్లిక్ ఇష్యూ తీసుకున్నపుడు దాన్ని హర్షించాలి కదా? నేను చూపించినటువంటి సర్టిఫికెట్లు ఒక వంద మీ ద్వారా పంపిస్తాను సార్. ఇది తమ దగ్గరకు పంపిస్తున్నాను మీరు చూడండి ఇది ఇంపర్సోనేషన్ అయితేనో, లేదా ఫాల్స్ డాక్యుమెంట్ అయితేనో నా మీద చర్య తీసుకోండి సార్.

నేను అనేదేమంటే ఈ విధంగా లూప్‌హోల్స్ వున్నాయి. ఈ ముడున్నర సంవత్సరాలలో ఈ లూప్ హోల్స్ వచ్చాయని అంటున్నానా? ఈ లూప్‌హోల్స్ సిస్టంలో వున్నాయి. మీ మెకానిజంలో వున్నాయి. మీ మెకానిజంలో వున్నవాటిని బయట పెట్టగానే వెంటపడి ఎక్కడ నుంచి వస్తుందో వాటికి సంబందించిన చర్యలు తీసుకోవాలి. ఇంకొక విషయం గౌరవ ముఖ్యమంత్రిగారిని తమ ద్వారా కోరేదేమంటే నిషిద్ధ ప్రాంతానికి సంబంధించిన ప్రాంతాలకు ప్రెస్ రిపోర్టర్లు, ఎలక్ట్రానిక్ మీడియా పోతుంది. వాటన్నింటిని కళ్లకు కట్టినట్లుగా చూపిస్తుంది. అది చూడటం చట్ట పరిధిలో నేరమే. కానీ దాన్ని నేరమన్నామా? కొండపల్లి సీతారామయ్య హాస్పిటల్ నుంచి తప్పించుకుని పోయిన తరువాత పూర్తి ఇంటర్వ్యూ తీసుకుని వచ్చారు. నేను ఖమ్మం జిల్లాకు సంబంధించి చూశాను. ఇప్పుడు నరేంద్రమోడీది గాని, తెహల్కాది గాని ఒక భాగం . కానీ దాన్ని మన విలేకరులే తీసుకుని వచ్చారు. ఖమ్మం జిల్లాకు సంబంధించి ఒక సిడి చూశాను. నిషిద్ధానికి సంబందించి మావోయిస్టులకు సంబందించిన ఒక కేసెట్టు చాలా యిదిగా వుంది. దానిలో అందరి మీద కామెంట్ చేసినారు. దాన్ని ఎవరు తెచ్చారు? ఒక విలేకరి తెచ్చాడు. మరి అతను మాత్రం నేరస్థుడు ఎందుకు కాదు. మరి అన్నం పెట్టినవాడు నేరస్థుడు అవుతున్నాడు, సాయం చేసినవాడు నేరస్థుడు కాదు కదా. అందుకని ఎవరి కర్తవ్యం వారు నిర్వహించినపుడు మనం నేరస్థుడు అనుకునే దానికంటే ముఖ్యమంత్రిగారు అన్‌కండిషనల్‌గా ఆ కేసులను డ్రాప్ చేసుకోవడం మంచిదని నా అభిప్రాయం. ఇటువంటి లొసుగులు రాకుండా, లేకుండా చూసుకోవడం మంచిది. ప్రెస్ అనేది కార్యనిర్వాహక వర్గము, లెజిస్లేటర్సు, జుడిష్యరీతోబాటు నాలుగవ స్తంభంగా మీరే చెప్పారు చాలా సార్లు. కానీ దాన్లో లోపాలుండవచ్చు, ఆ స్తంభంలో కల్తీ ఉండవచ్చు, రకరకాలుగా వుండవచ్చు. అందుకని ఫోర్త్ పిల్లర్‌గా తీసుకున్నపుడు అన్‌కండిషనల్‌గా కేసు డ్రాప్ చేయండి, మీరు తప్పు చేసి బ్లాక్‌మెయిలింగ్ చేసుంటే విలేఖరిగాని, నాయకుడుగాని ఎవరైనా సరే వాడిని ప్రాసిక్యూట్ చేయండి. తప్పు చేసినప్పుడు వదలమని చెప్పటం లేదు, బ్లాక్‌మెయిల్ చేసినపుడు వదలమని చెప్పటం లేదు. అందుకని కర్తవ్యం నిర్వహించినపుడు ఇది సరైంది కాదు. మీరు ఈ విషయంలో according to the facts, there is no case against the remanded accused. అందుకని వెంటనే డ్రాప్ చేయండి, ఫ్రెష్ ఎంక్వైరీ చేసి కేసు పెట్టండి.

ఉ.11.30

According to the facts there is no case against the remanded accused. అందుకని ఇమీడియట్‌గా డ్రాప్ చేయండి, మళ్లీ ఫ్రెష్ ఎంక్వైరీ చేసి కేసు పెట్టండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, హోం మంత్రిగారు కంప్లయింటు లేకుండా యాక్షన్ తీసుకున్నారు. ఇప్పుడు కంప్లయింటు బుక్ చేస్తున్నారు. విజయకుమార్, జిల్లా మేనేజరు, హౌసింగ్, ఆయన కంప్లయింటు ఇచ్చింది ఎవరి మీద అంటే మద్దిలేటి, గ్రామ సెక్రటరీ పైన కంప్లయింటు ఇచ్చారు. కేసు వచ్చి 23.10.07 తేదీనాడు ఆయన కంప్లయింట్ ఇస్తే మీరు యాక్షన్ 4.11.07 నాడు తీసుకున్నారు. 3,4 రోజులు పోయాక వీలు కాని పరిస్థితులలో కావాలని అరెస్టు చేశారు. ఆ రోజు అదునుగా చూసుకొని అరెస్టు చేశారు. అయితే హోం మినిస్టర్‌గారు చాలా చక్కగా చెప్పారు, పోలీసులు ఏ విధంగా చేస్తారో ఆ విధంగా చేస్తారని సమర్ధించుకొనే పరిస్థితి వస్తావుంది. ఈ రోజు ఒకసారి ఈ విషయంలో చూస్తే కేసులు ఐ.పి.సి 420 చీటింగ్, సెక్షన్ 465, ఫోర్జరీ అండ్ చీటింగ్ సెక్షన్ 468 ఇవి ఉన్నాయి. ఒక వ్యక్తి పరువుతీసే విధంగా ఫోర్జరీ చేయడం సెక్షన్ 469, ఫోర్జరీ డాక్యుమెంటేషన్ సెక్షన్ 471, అలజడి సృష్టించడం సెక్షన్ 505 death with extortion. 6 సెక్షన్సు పెట్టారు. ఇప్పుడు నోముల నరసింహ్మయ్యగారు నేటివిటి సర్టిఫికెట్ చూపించినారు. ఎక్కడ చూసినా బ్లాంక్ పేపర్లు కొన్ని వేల రెసిడెన్షియల్ సర్టిఫికెట్సు దొరుకుతున్నాయి. మీ గ్రామ కార్యదర్శులు

బ్రహ్మాండంగా పనిచేస్తున్నారు. ఇవి తీసుకుపోయి ఎవరు కావాలంటే వాళ్లు ఫిలప్ చేసుకోవచ్చు. మోనికాబేడి కర్నూలు నుంచి పాస్‌పోర్టు తీసుకొనె పరిస్థితి వచ్చింది. ఇలాంటి సమాచారం వచ్చినప్పుడు కనీసం దీనిపైన యాక్షన్ తీసుకొనే పరిస్థితులు ఉండాలి తప్ప ఇదేమి ధర్మం నాకు అయితే అర్థం కావడం లేదు. ఈ ప్రభుత్వం ఇన్‌ఫర్మేషన్ చట్టం తీసుకొని వచ్చింది, ఆ చట్టం ప్రకారం యాక్షన్ తీసుకునే పరిస్థితి కి వచ్చేస్తున్నాము. మొన్న చూస్తే ముఖ్యమంత్రిగారు 930 జి.ఒ. తీసుకొచ్చి మేము ఇక్కడ పట్టుకుంటే నాకు తెలియదు ఇప్పుడు యాక్షన్ తీసుకుంటామని ఆ రోజు మీరు చెప్పారు. ప్రెస్‌ను ఏ విధంగా అణగదొక్కాలో ప్రయత్నం చేస్తున్నారు బ్లాక్‌మెయిల్ ప్రయత్నం చేస్తున్నారు. డాక్యుమెంటు బయటకు వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారు, సంతకం పెడితే తప్పు ఏమిటి అని అడిగే పరిస్థితికి వచ్చారు. అంటే మీరు వాస్తవాలు ఒప్పుకునే పరిస్థితిలో మీరు లేరు. అదే మాదిరిగా మీడియాను అణదొక్కాలని ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు అవినీతి డబ్బులతో పేపర్లు పెడుతున్నారు, ఎలక్ట్రానిక్ మీడియా పెడుతున్నారు , పెట్టమనండి నిరూపించుకోమనండి కాని మేము ఏదో ఒక పేపరుకు సపోర్టు చేస్తున్నట్టు ఆ విధంగా మీరు మాట్లాడడం మంచిది కాదు. ఆ పేపర్లు మిమ్ములను గురించి రాస్తే వాళ్లు మంచి పేపర్లు, ఎవరైనా మిమ్ములను పొగిడితే వాళ్లు మంచి వాళ్లు, ఎవరైనా మిమ్ములను గురించి వ్యతిరేకంగా రాస్తే వాళ్లు చెడ్డ వాళ్లు. నిన్న కూడా ఇందిరమ్మ అక్రమాలు బయట పెట్టినందుకు విలేకరుల పైన దాడి చేసే ప్రయత్నం జరిగింది. అన్ని రాజకీయ పార్టీల వారు మెట్‌పల్లిలో ఆందోళన చేశారు. ఇందిరమ్మ ఇళ్లు అన్ని త్రీ ఇన్ వన్ మీరు ఇచ్చారు. 89 వేల ఇళ్లు మారిటోరియం ప్రకటించారు. మీరు ఏ చట్ట ప్రకారం మారిటోరియం ఇస్తారయ్యా, మీకు ఎవరు చెప్పారయ్యా, అంటే మీ ఇష్ట ప్రకారం చేస్తే తప్పులేదు. అవి రాస్తే మాత్రం తప్పు వస్తుంది. అందుకని ఈ ప్రభుత్వానికి అసహనం పెరిగిపోయింది. మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పేపర్లు రాస్తే మాత్రం బ్రహ్మాండంగా రాస్తున్నారని దానిని సమర్ధించే పరిస్థితి వచ్చింది. అందుకని ఈ యొక్క పత్రికలపైన దాడులు మానాలి, హెరాస్‌మెంటు మానాలి, మీరు ఇది చేయడం మానాలి, ఇది కరెక్టు కాదు. పత్రికా స్వేచ్ఛపైన దాడి చేస్తున్నారు. ప్రజాస్వామ్యంపైన దాడి చేస్తున్నారు. ప్రతి ఒక్కరిని అణగదొక్కాలని చూస్తున్నారు. ఈ రోజు పత్రికా వితేకరులపైన మీరు పెట్టిన కేసులు. వాళ్లను బ్లాక్‌మెయిల్ చేయడం కోసం భయబ్రాంతులను చేయడం కోసం రేపు ఎవరైనా రాస్తే మీకు ఇదే గతి పడుతుందని చెప్పడం కోసం డిమాన్‌స్ట్రేషన్ చేయడం, మీరు చేశారు. ఇది మంచిది కాదు. ఇది మీయొక్క ప్రోద్బలంతో కేసులు పెట్టారు. అక్కడ ఆఫీసర్లు చాలా స్పష్టంగా చెప్పారు, మాకు ఏమి తెలియదు, ఎస్.ఐ., సి.ఐ., ఎస్.పి. పై నుంచి ఆదేశాల మేరకే కేసులు పెట్టామని చాలా స్పష్టంగా చెప్పారు. నేను మిమ్ములను కోరేది ఇప్పటికైనా మీరు చేసిన తప్పును తెలుసుకోండి, దయచేసి ఇలాంటి దాడులు నిలపండి, పత్రికలపైన దాడులు చేస్తే అది మీకు మంచిది కాదు. దానివల్ల ఏమో సాధించామని అనుకుంటున్నారు, విలేఖరులపైన దాడులు చేస్తే భయపడిపోతారని అనుకుంటున్నారా? వాళ్లు ఒకటే చెప్పారు'' మేము చేసిన పని మంచి పని . న్యాయం కోసం, సమాజం కోసం వ్రాశాము . మీరు మమ్ములను కేసులు పెట్టి బేషరుతుగా జైల్‌లో మేము ఎన్ని రోజులైనా వుంచుతామంటే మీకు భయపడి మీ క్రింద పనిచేసే విలేఖరులం కాదని ప్రూవ్ చేశారు. ఇలాంటి మంత్రులు, అలాంటి వాళ్లను ఆదర్శంగా తీసుకొని మీరు కూడా నీతిగా వుంటే సమాజం బాగుపడుతుంది, సమాజానికి ఉపయోగ పడుతుంది ఆ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలి. మొన్న మా కిషన్‌రెడ్డి ఒక మాట చెప్పారు. ఆయన చెప్పిన మాట పేపర్లు పైన దాడులు చూసినప్పుడు ఈ మంత్రులు అంతా కూడా సగం మంది జైల్లో ఉండాలని చెప్పే విధంగా వారు మాట్లాడారు. ఇది వాస్తవం కూడా తప్పులు చేసిన వాళ్లను ఖండించండి, ఫ్లైఓవర్ కూలిపోతే గ్యామన్ ఇండియా మీద యాక్షన్ లేదు. ఫ్లైఓవర్ కూలి పోయిందని వార్తలు ఎవరైతే రాస్తారో వాళ్లపైన యాక్షన్ తీసుకొనే పరిస్థితి వస్తుంది. వాకపల్లిలో మీరు చూస్తే , 11 మంది గిరిజనులకు తగిన న్యాయం జరగలేదు అన్నారు. వారి మీద హత్యా ప్రయత్నం జరిగిందని చాలా స్పష్టంగా చెప్పారు. వీళ్ల పైన

యాక్షన్ తీసుకోకుండా వాళ్లపైన యాక్షన్ తీసుకోవడం మంచిది కాదు. అందుకని వెంటనే బేషరుతుగా ఏవైతే తప్పుడు కేసులు పెట్టారో ఆ కేసులు విత్‌డ్రా చేసుకోమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ నాయిని నరసింహారెడ్డి: అధ్యక్షా: హోం మంత్రిగారు, ఇన్‌ఫర్మేషన్ మంత్రిగారు కూడా విలేఖరుల అరెస్టు గురించి వారు చెప్పారు. రామనారాయణరెడ్డిగారు, విలేఖరులకు చాలా సౌకర్యాలు కల్పించామని చెప్పారు. మీరు ఇళ్లు ఇస్తున్నారు, వాళ్లకి చాలా డబ్బులు ఖర్చు పెట్టారు, చాలా మంచి పనిచేశారు. కాని మళ్లా అరెస్టు ఎందుకు చేస్తున్నారు. మీరు ఎప్పుడు అక్కడ స్థిరంకాదు, మీరు ఎప్పుడు అధికారంలో వుండరు. మీరు ఒక నాడు ప్రతిపక్షంలో వుంటారు. అప్పుడు మీకు పత్రికలు అవసరం లేదా? ఇవాళ అధికారంలో ఉన్నారు కాబట్టి మీకు పత్రికలు అవసరం లేదు అనుకుంటున్నారు. ఏదైనా ప్రజాస్వామ్యంలో పత్రికా స్వేచ్ఛ అవసరం . అది ఎందుకంటే నిజానిజాలు బయట పెట్టాలి . మీకే మంచిది ఇంకా మీ తప్పులు బయట పెడితే మీరు కరక్టు చేసుకుంటే మళ్లీ మీరు గెల్చే అవకాశం వుంటుంది. మీ తప్పులు బయట పెట్టకపోతే మీరు ఇంకా చెడిపోతారు. రేపు వచ్చే ఎలక్షన్సులో ఓడిపోతారు, మీకు మంచి చేస్తున్నారు. పత్రికా విలేఖరుల మీద కేసులు పెట్టడం వాళ్లను ఇబ్బంది పెట్టడం వాళ్లను అది కూడా 4 రోజులు సెలవులు చూసి రిమాండ్ చేయడం ఇది కక్షసాధింపుల చర్యలకు వస్తుంది. కాబట్టి మరి ముఖ్య మంత్రిగారిని హోం మంత్రిగారిని కోరేది ఏమంటే వాళ్ల మీద అన్‌కండిషనల్‌గా కేసులు విత్‌డ్రా చేయండి.

మీకు పరపతి పెరుగుతుంది, మీకు వాల్యు పెరుగుతుంది, మేము ప్రభుత్వాన్ని అప్రిషియేట్ చేస్తాము. కాబట్టి వాళ్లకి న్యాయం చేయమని చెప్పి, ఇప్పుడు ముఖ్యమంత్రిగారు, హోం మినిష్టర్‌గారు దీని మీద యాక్షన్ తీసుకోవాలి, ఎందుకంటే మౌనికాబేడి, అబుసలాం, అందరు కూడా పాస్‌పోర్టు తీసుకుని బయటకు పోయినారు. ఈ యొక్క రెసిడెన్షియల్ సర్టిఫికెటు బ్లాంక్‌గా వున్నది తప్పు, దీని మీద సీరియస్ యాక్షన్ తీసుకోవాలి.

ఉ.11.40

శ్రీ చాడ వెంకట రెడ్డి : అధ్యక్షా, మొన్న హోం మినిస్టరు గారు సమాధానం ఇచ్చిన దానికీ, ఈ రోజు చెప్పిన దానికీ కొంత తేడా కనిపిస్తోంది. సమస్య ఏమిటంటే, చాలా స్పష్టంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎవరైతే ఉన్నారో వారు ఖాళీ పేపరు ఇచ్చారని చెబుతున్నారు. నా కంటే ముందు మాట్లాడిన గౌరవ సభ్యులు నేటివిటీ రెసిడెన్షియల్ సర్టిఫికెట్స్ జిరాక్సు చూపించారు. నేనైతే ఒరిజినల్ స్టాంపుతో వారి సంతకాలు ఉన్నది ఒరిజినల్ కాగితం మీ వద్దకు పంపుతున్నాను. ఇలాంటి ఒరిజినల్సు కర్నూలు జిల్లాలో వందలకు వందలు చెలామణీ అవుతున్నాయని కోడై కూస్తున్నాయి. గ్రామ కార్యదర్శులు కొందరు నిర్లజ్జగా తమ విద్యుక్త ధర్మం నిర్వహించడంలో విఫలం అవుతున్నారు. హోం మినిస్టరు గారు చెప్పేది మద్దిలేటి అనే గ్రామ కార్యదర్శి పైనే అసలు ఫిర్యాదు అని గృహ నిర్మాణ మేనేజరు గారు ఇచ్చారు. తప్పనిసరిగా వారి మీద చర్య తీసుకుంటామని అన్నారు. ఈ రోజు చెప్పిన దానిలో స్పందన ఏమీ కనబడలేదు. ఇది చాలా అన్యాయంగా ఉంది. అసలు ఫిర్యాదు ఆయన మీదనే పెట్టబడింది. 51 వేల రూపాయల నగదు, 140 బస్తాల సిమెంటుకు సంబంధించి ఆయన మీద ఆరోపణ చేయబడింది. ఆయనీవేళ సాక్షిగా ఉన్నాడంటే ఇంతకంటే అసంబద్ధమైన, అన్యాయమైన విషయం ఇంకొకటి ఉండటానికి వీల్లేదు. పోలీసు శాఖ ఈ విధంగా ఆలోచించడం సరైనది కాదు. దీనిని హోం మినిస్టరు గారు మొన్న చెప్పింది మరొకసారి జ్ఞాపకం చేసుకుని, దాని మీద చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఈ కాగితాన్ని మీ వద్దకు పంపుతున్నాను.

ఇంకొక విషయం. సెక్షన్సు గురించి కూడా నోముల నర్సింహయ్య గారు చాలా స్పష్టంగా చెప్పారు. వాటికి సంబంధించి కూడా గవర్నమెంటు సీరియస్‌గా ఆలోచించాలి. నర్సింహారెడ్డి గారు చెప్పినట్లు, అధికారం ఈవేళ ఉంటుంది, రేపు పోతుంది. అది ఉన్నా లేకపోయినా మనం చేసిన మంచి గాని చెడు గాని గుర్తుండిపోతాయి. అందువల్ల పత్రికలు వార్తలే కాదు ప్రధానంగా వాస్తవాల గురించి ప్రధానంగా ఆలోచించాలి. దానికి సంబంధించిన విషయంలో బ్లాక్‌మెయిల్ చేస్తే తప్పకుండా చర్యలు తీసుకోవాలని మేము కూడా అభిప్రాయపడుతున్నాము. అయితే గ్రామ కార్యదర్శి మీద చర్య తీసుకోకుండా వీరిపై చర్య తీసుకోవడం ఒక కక్ష సాధింపు చర్యగా అర్థం అవుతోంది. దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేయాలని కోరుతున్నాను. ఈ కేసు స్పష్టంగా కనిపిస్తోంది. వారి మీద పెట్టిన కేసు ఎత్తివేయడం సబబుగా కనిపిస్తోందని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ అఖిలపక్షం మెట్‌పల్లిలో ఆందోళన చేశారని అన్నారు. ఆంధ్రజ్యోతి అన్నారు. ఇది మెట్‌పల్లిలో జరగలేదు. మెట్‌పల్లిలో ఎలాంటి అవకతవకలు జరగలేదు. విలేఖరులు గాని ఎవరూ స్ట్రయిక్‌లో పోలేదు. అది చదవకుండా చెప్పారు. దయచేసి విత్‌డ్రా చేసుకోండి, అది మెట్‌పల్లి కాదు. చదువుతాను సార్. ఇందిరమ్మ పథకంలో జరిగిన అక్రమాలను బయట పెట్టారన్న కక్షతో కరీంనగరు జిల్లా కోరుట్ల ఆన్‌లైన్ విలేఖరి బి.వి. రంగారావుపై మండలంలోని చిన మెట్‌పల్లి జోగినపల్లికి చెందిన వ్యక్తులు మూకుమ్మడి దాడి అని ఉంది సార్. చినమెట్‌పల్లి సార్. కోరుట్ల అని ఉంది. మెట్‌పల్లిలో ఎటువంటి ఆందోళన జరగలేదు. దయచేసి దానిని విత్‌డ్రా చేసుకోవాలి. కావాలంటే ఈ పేపర్ పంపిస్తాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : ఆయన మెట్‌పల్లిలో జరగలేదు. పక్కనే చినమెట్‌పల్లిలో జరిగిందని అంటున్నారు. చాలా సంతోషం.

శ్రీ జె. రత్నాకర రావు : రాములు గారు మెట్‌పల్లిలో జరగలేదు అన్నారు. ఇంకొక చోట జరిగిందని ఆయన చెప్పలేదు సార్.

మిస్టర్ స్పీకర్ : మెట్‌పల్లిలో జరిగి వుంటే పొద్దున్న అడ్జర్నుమెంటు మోషను ఆయనది ఉండేది.

శ్రీ గాదె వెంకట రెడ్డి : అధ్యక్షా, మౌలిక విషయాన్ని మూల చట్టాన్ని బట్టి మనం ఆలోచించవలసిన అవసరం ఉంది అధ్యక్షా. ఇది జర్నలిస్టు మీద కేసు పెట్టారన్నది ప్రధానమైన అంశం. ఎలా జరిగిందనేది స్టేట్‌మెంటు ప్రకారం ఆలోచిస్తే, ఆంధ్రజ్యోతి దిన పత్రికలో ఫలానా విధంగా జరిగింది, ఫలానా విధంగా ఇళ్లు కట్టించారు అని పబ్లిష్ చేసినందు వల్ల వెంటనే జి.ఎం. గారు ఎవరైతే సెక్రటరీ ఉన్నాడో ఆయన మీద కంప్లయింట్ చేశారు. Deriliction of duties కింద సస్పెండ్ చేశారు. Government has taken wise step in this regard. రెండవది, కాగితం ఏదో ఇచ్చారు, సంతకం పెట్టి అన్నారు. దాని మీద పేర్లున్నాయి, మారెప్ప గారి పేరు, ఎంపి గారి పేరు, చీఫ్ మినిస్టరు గారి పేరు, ఇంకొకరి పేరు, ఇంకొకరి పేరు ఉన్నాయి. ఎవరు రాసేరన్నది ప్రధానమైన విషయం. ఎలా వచ్చిందన్నది ప్రధానమైన విషయం. అది తెలకుండా, ఎవరు తప్పు చేశారో, ఎవరు చేయలేదో తేలకుండా, వారి మీద కేసు పెట్టాలి, వీరి మీద కేసు పెట్టాలి అనే ఆలోచన న్యాయ శాస్త్ర రీత్యా, చట్ట ప్రకారం మంచిది కాదని అభిప్రాయం ఒకటుంది. నోముల నర్సింహయ్య గారు

చెప్పారు.  409 చెప్పినా, 420 చెప్పినా, 464 చెప్పినా ఏ సెక్షను చెప్పినా, ఐపిసిలో క్రిమినల్ లా లో మొత్తం ఆఫీసర్లకు గాని, ప్రజలకు గాని, పత్రికా విలేఖరులకు గాని, ఎమ్మెల్యేలకు గాని ఎవరికైనా సరే అందరికీ వర్తించే చట్టం ఇది, పత్రికా విలేఖరులకు వర్తించదని చెప్పడం మాత్రం ధర్మం కాదని మనవి చేస్తున్నాను.  ఇక ఎవరు రాశారన్న విషయానికొస్తే, ఒక సెక్రటరీ ముఖ్యమంత్రి గారి పేరు ,  మంత్రి గారి పేరు, ఎంపి గారి పేరు, ఎమ్మెల్యే గారి పేరు రాశారని చెప్పడం ఇది సత్యదూరమైన విషయం.  దీని మీద సమగ్రమైన విచారణ జరిపించాలి.  అది న్యాయమైన పద్ధతి అని మనవి చేస్తున్నాను.

ఇంకో విషయం కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.  ఇంత ప్రతిష్ఠాత్మకంగా భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ జరగని విధంగా, కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి వారికీ పక్కా ఇల్లు కట్టించాలని చేసిన నిర్ణయం ఇది మరిచిపోదగ్గ విషయం కాదని మనవి చేస్తున్నాను.   ఈ సందర్భంగా కావాలని కొన్ని శక్తులు, కొన్ని పత్రికలు ఈ ప్రతిష్ఠాత్మకమైన ఇళ్ల కార్యక్రమం జరుగుతూవుంటే కొన్ని అపోహలు ప్రజలలో కలిగించి, ఇది సక్రమంగా జరగడం లేదని, అన్యాయం జరుగుతోందని, కరప్షన్ జరుగుతోందని ప్రూవ్ చేయడానికి, రోజూ ఇదే కార్యక్రమంగా కొన్ని పత్రికలు  పెట్టుకున్నాయి.  మా ఏరియాలో కూడా అధ్యక్షా.  నేను ఎంక్వయిరీ చేయించాను.  రెండిళ్లు కట్టుకుంటే ఒక పక్క నుంచి ఫొటో తీసి,  హాలు కట్టుకున్నాడని చూపిస్తున్నారు.  కావాలని చేస్తున్నారు.  ఇది గమనించవలసిన అవసరం ఉంది.

ఆయన బెయిలు మీద రిలీజ్ అయ్యాడు.   సంతోష కరమైన విషయం.  అయితే కేసు విత్‌డ్రా చేయాలన్నది పద్ధతి కాదు, సాంప్రదాయం కాదు.  ఇంకొక విషయం ఉంది.  రాజ్యాంగం ద్వారా మనకు సంక్రమించిన హక్కులలో పత్రికా స్వేచ్ఛ కూడా ఉంది.  పత్రికలను గౌరవించవలసిన అవసరం ఉంది.  పత్రికా విలేఖరులను గౌరవించవలసిన అవసరం ఉంది. పత్రికలను,  పత్రికా విలేఖరులను ఏ విధంగా ప్రోత్సహిస్తున్నదో ప్రభుత్వం రామనారాయణ రెడ్డి గారు చెప్పడం జరిగింది.  వారికేదో పత్రికల మీద ప్రేమ ఉన్నట్లు, వేరే వారికి లేదన్నట్లు మాట్లాడటం ధర్మంగా లేదు అధ్యక్షా.  పత్రికలు తప్పు చేస్తే సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గారు చెప్పినది దృష్టిలో పెట్టుకుని జర్నలిస్టులైనా, ఎమ్మెల్యేలు అయినా తప్పు చేస్తే,   శిక్ష అనుభవించక తప్పదు. ఎంక్వయిరీ చేయాలి.  సెక్రటరీ మీద అభియోగం చేయడానికి అవకాశం లేదు.  సెక్రటరీ ఫోర్జరీ చేసేవాడు కాదు.  సంతకం పెట్టాడు.  డెరిలిక్షన్ ఆఫ్ డ్యూటీస్‌గా సస్పెండు చేశారు.  అతని మీద క్రిమినల్ కేసు పెట్టాల్సిన అవసరం లేదు. ఈ విలేఖరులు తప్పు చేశారా?  ఫోర్జరీ చేశారా?  ఎవరు రాశారీ పేర్లు?  ఇవి నిర్ధారించకుండా కేసును విత్‌డ్రా చేసుకోమనడం, మాఫీ చేసుకోమనడం దుష్టసాంప్రదాయం అవుతుంది. మంచిది కాదు.  పత్రికా విలేఖరులు అంటే ఇష్టం వచ్చినట్లు పేపరులో ఎవరి మీదనైనా రాయడం ధర్మం కాదు.  ఈ కేసు మీద సమగ్ర విచారణ జరిపించి చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :  అధ్యక్షా, క్లారిఫికేషన్.  గాదె వెంకట రెడ్డి గారు న్యాయశాస్త్రానికి సంబంధించిన ప్రవీణులు.  కాదనడం లే దు.  విలేఖరుల మీద కేసులు పెట్టవద్దు, సెక్షన్లు లేవు అని చెప్పడం లే దు.  Most probably  భారత శిక్షాస్మృతి చట్టం  415, 416 cheating or cheating in personation ఒకడి బదులు ఇంకొకడి పేరు రాయడం.  కాని ఇచ్చిన వాడెవడు?  తమరికి పంపించింది ఏమిటి?  ఇటువంటి కర్తవ్యాన్ని నిర్వహించడం కోసం ప్రభుత్వ దృష్టికి రావాలి, ప్రజల దృష్టికి రావాలి, మెషినరీ సెట్‌రైట్ కావాలని ఒక ప్రయత్నం జరిగింది.  ఇది కాకుండా బ్లాక్‌మెయిలింగ్ ఉన్నా, మరొకటున్నా ఖచ్చితంగా కేసు పెట్టాల్సిందే అని చెప్పాను నేను.  కాని మా వెంకట రెడ్డి గారు ఏదో చెబుతున్నారు, నేనేదో వాళ్ల గురించి చెప్పినట్లు.  ఎవరు సార్?

పివి నర్సింహారావు గారు జైలుకు పోలేదా? ఇందిరాగాంధీ గారు జైలుకు పోలేదా? చట్టం ముందు అందరూ సమానమే.

ఉ.11.50

కానీ, ఇక్కడ 'సెక్షన్ ఆఫ్ లా'కి సంబంధించి ఇంప్రిజన్‌మెంట్ ఫర్ లైఫ్ 7 సంవత్సరాలా, 10 సంవత్సరాలా? ఇప్పుడు సెషన్ కోర్ట్‌లో ట్రైల్ కేసుకుగాను అంత విగరస్‌గా చేయవలసిన పని లేదు. వారు చేసిన దానిలో కంప్లయింట్ అయినా మార్చాలి. విలేఖరులతో 15 రోజుల తరువాత, తరువాత రోజు కూడా మొత్తం రికార్డ్, మంత్రిగారిచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారంగా కరెక్ట్ లేదు. 'సెక్షన్ ఆఫ్ లా' అప్లై అయినా కాదు. రూల్ ఆఫ్ లా అందరికి సమానంగా ఉంటుందని వారు చెబుతున్నారు. ప్రభుత్వానికి బాధ్యత ఉంది. ఆ కేసులను డ్రాప్ చేయమంటున్నాము. బ్లాక్‌మెయిల్ ఉన్నా, ఏదున్నా చర్య తీసుకోవాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాము.

శ్రీ జి. కిషన్‌రెడ్డిః సమాచార శాఖామంత్రిగారు మాట్లాడుతూ...

( అంతరాయం )

MR.SPEAKER : I don't want both the legal luminaries to put their expertise to test here. We will leave it here now.

శ్రీ గాదె వెంకటరెడ్డిః కంప్లయింట్ ఎవరి మీద ఎవరిచ్చారనేది దీనికి సంబంధించిన విషయం. A complaint was made by the D.M., Housing against Secretary, Panchayat on the basis of the report published in Andhra Jyothi paper. Is it not correct? Yes, it is a fact. So, what he has done and what report he has given is the fundamental point. He mentioned about security. That is why the department has taken immediate steps to suspend him. Another point for consideration is the Police conducted enquiries and during investigation they came to know that these people were responsible for forgery ……

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః గవర్నమెంట్ వర్షన్ రానివ్వండి.

శ్రీ ఎం.ఏ. గఫూర్ః నేను ఛాలెంజ్ చేస్తున్నాను. రుజువు చేయమనండి.

శ్రీ గాదె వెంకటరెడ్డిః ఫోర్జరీ చేసినవారిని క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయవలసిందే కాని ఊరికే ఏదో పేపర్లో వచ్చింది కాబట్టి సెక్రటరికి కంప్లయింట్ ఇచ్చారు కాబట్టి క్రిమినల్ కేసు బుక్ చేసి, వీరందరిని ఇలా చేయడం ధర్మం కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డిః సమాచార శాఖామాత్యులు మాట్లాడుతూ, స్టింగ్ ఆపరేషన్ గురించి చెప్పారు. ఇది మంచి సాంప్రదాయం కాదన్నారు. మంచిది కాదో అవునో చర్చ జరగాలనే నేనూ కోరుకుంటున్నాను. ఎందుకంటే, జాతీయ స్థాయిలో ఢిల్లీలో అక్కడున్న పత్రికా విలేఖరులు కృత్రిమమైన కంపెనీ సృష్టించి మీరు ఈ ప్రశ్న లోక్‌సభలో అడగండి. అవసరమయితే సహాయం చేస్తామని చెప్పారు.

( శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి గారు లేచి మాట్లాడసాగారు )
ఆయన ఎందుకు ఇప్పుడు రన్నింగ్ కామెంటరీ చేస్తున్నారు. చీఫ్ విప్‌గా ఉండి వారు జనార్ధనరెడ్డిగారిని రన్నింగ్ కామెంటరీ చేస్తు ఉంటావని ఉంటారు. ఇప్పుడు ఆయనెందుకు చేస్తున్నారు.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు): వారి పార్టీ జాతీయ ప్రెసిడెంట్ లక్ష రూపాయలు తీసుకున్నారు. అది స్టింగ్ ఆపరేషన్‌లో వచ్చింది. అది మనసులో పెట్టుకొని మాట్లాడమనండి. మళ్లా మేము మాట్లాడి రిమైండ్ చేయవలసిన అవసరం లేదు.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: కొన్ని కంపెనీలు సృష్టించబడి ఎం.పిలను ప్రశ్నలు అడగమనడం జరిగింది. దాని మీద అనేక రకాల చర్చ వచ్చింది. ఆ విషయంలో స్టింగ్ ఆపరేషన్ జరిగింది. దాని మీద అనేక రకాల చర్చ జరిగింది. సుప్రీం కోర్ట్ ఇన్‌వాల్వ్ అయింది. లోక్‌సభ స్పీకర్, ఎం.పిల సభ్యత్వాన్ని రద్దు చేశారు. ఇటీవల తెహల్కా సంస్థకి సంబంధించిన స్టింగ్ ఆపరేషన్ గుజరాత్‌లో జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఫైనాన్స్ చేసి ప్రోత్సహించింది. గుజరాత్ ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా రిపోర్ట్ వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీ చంకలు కొట్టుకుంటూ ఈ రోజు గుజరాత్‌లో దాని మీద ప్రచారం చేసుకుంటోంది. అదేమో మంచిది. ఇక్కడ కర్నూలులో ఇందిరమ్మ ఇళ్లలో స్టింగ్ ఆపరేషన్ పత్రికా విలేఖరులు చేస్తే అది తప్పా? దీని మీద చర్చ జరగాలని కోరుతున్నాను. దీని మీద ఆలోచన చేయాలి. ద్వంధ విధానాలు, రెండు నాలుకల ధోరణి వద్దు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి తప్పు జరుగుతోంది. అలాట్‌మెంట్‌లో తప్పు జరుగుతోందని తమ దృష్టికి తీసుకువచ్చాము.

మిస్టర్ స్పీకర్: కిషన్‌రెడ్డిగారికి స్టింగ్ ఆపరేషన్స్ మీద వేరే ఉద్ధేశ్యం ఉంది. వారికి వేరే వ్యూ ఉంది.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు): అధ్యక్షా, స్టింగ్ ఆపరేషన్స్‌కి సంబంధించి నేను మాట్లాడింది రికార్డ్‌లో ఉంది. ఇది చేయడంలో తప్పు అనడం లేదు. కొన్ని సందర్భాలలో సమాజాన్ని ప్రభావితం చేసే విషయంలో తప్పదారి వైపు వెళ్లే అవకాశాలు ఏర్పడుతున్నాయి. చేసే విధానాల్లో మార్పు రావాలనీ, దానిలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రెజంట్ ఛైర్మన్ జి.ఎన్.రేగారు దీనిని కోడ్ చేశారు. కాబట్టి దీనికి సంబంధించి ఒక పరిధి, పరిమితి లేని పరిస్థితులున్నాయి. దానిని సమాజానికి ఉపయోగపడేవిధంగా తీసుకుంటే మంచి భావన వస్తుంది. తప్పుడు మార్గాల్లో తీసుకువెళ్లినప్పుడు దాని ప్రయోజనాలు వేరుగా ఉంటాయి. సమాజానికి కూడా దుష్ఫలితాలను ఇచ్చిన వారమవుతామని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. సోదరుడు కిషన్‌రెడ్డి చెప్పినట్లు, స్టింగ్ ఆపరేషన్ విషయంలో అక్కడ ఢిల్లీలో, గుజరాత్‌లో, నిన్న కర్నూలులో జరిగినా, వాస్తవాలు తెలుసుకుందాము. దాని ప్రకారంగా వెళదాము. దానికిగాను ప్రభుత్వం ఎంక్వయిరీ కమిటి వేసింది. ఎంక్వయిరీ రిపోర్ట్ వస్తుంది. నివేదిక వచ్చిన తరువాత, ఆ స్పష్టమైన నివేదికను ముందు పెట్టుకొని వాస్తవాలు తెలుసుకొన్న తరువాత ఏమైనా చేద్దాము. ప్రభుత్వం రెండు రోజు నుండి చెబుతూ ఉంటే తప్పుడు విధానాలు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. మరొక విషయం, ప్రస్తుతం ప్రతిపక్ష నాయకులు చెప్పారు. నేను దాని గురించి చెప్పడం లేదు. ఈ రోజు ఒక ఆంధ్ర జ్యోతి పత్రికకు సంబంధించింది కాదు. ఆంధ్ర భూమి పత్రికా విలేఖరి మీద కూడా కేసు పెట్టడం జరిగింది. ఏదో ఒక పత్రిక గురించి చెప్పడం లేదు. వారు 9 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు, 2000వ సంవత్సరంలో పాపం ఈ విలేఖరులందరూ, వారు ముఖ్యమంత్రిగా వచ్చారని ఈ విధంగా చెప్పారు......

మిస్టర్ స్పీకర్ః మంత్రిగారూ, డిబేట్ వేరే తీరుగా అవుతోంది. ఇది ఇక్కడ వదిలేద్దాము. మనం డిబేట్ క్లోజ్ చేద్దాము. కిషన్ రెడ్డిగారూ మీరు మాట్లాడండి.

శ్రీ జి. కిషన్ రెడ్డిః ఈ రోజు కర్నూలులో చేసింది సమాజానికి ఉపయోగపడుతుందా, కాదా? ప్రభుత్వం చెప్పినట్లు, చాలా పెద్ద ఎత్తున ఇందిరమ్మ పథకం తీసుకుంటున్నాము. పేదవారికి ఉపయోగపడుతుంది. రాష్ట్రానికి ఉపయోగపడుతుందని వారు చెబుతున్న దాని ప్రకారం నిజమైతే, ఆ పథకాల్లో పొరపాట్లు జరుగుతున్నాయని చెప్పడం వారికీ, సమాజానికి ఉపయోగపడుతుందా,కాదా? ఇది పత్రికా విలేఖరుల బాధ్యత కాదాఅని అడుగుతున్నాను. ఇందిరమ్మ పథకాల్లో అవకతవకలు జరుగుతున్నాయి. అలాట్‌మెంట్ విషయంలో పొరపాట్లు జరుగుతున్నాయి. ఇందులో ఎంక్వయిరీ చేయడానికి ఏమీ లేదు. అయితే హోమ్ మినిస్టర్ 15 రోజుల నుండి ఎంక్వయిరీ చేస్తున్నామని అన్నారు. ప్రధానమైన విషయం, ఇందులో నేరం ఉంటే కదా, నేరమే లేదు. అది ప్రధానమైన విషయం. మొన్నటి రోజు మంత్రిగారు నోట్ సర్క్యులేట్ చేస్తూ మూడే సెక్షన్ పెడుతున్నామని చెప్పారు. వాస్తవానికి సభను తప్పుదారి పట్టిస్తున్నారు. మూడు సెక్షన్స్ మాత్రమే పెట్టామని అన్నారు. వాస్తవానికి మూడు సెక్షన్స్‌తోబాటు ఆరు సెక్షన్స్ అందులో 465,468,469,471,505,384,511 ఉంది. ఇన్ని కేసులు పెట్టినప్పుడు, ఒక శాసనసభకు మంత్రిగారు లిఖితపూర్వకంగా ఇచ్చేటప్పుడు సెక్షన్స్ తగ్గించి చెప్పడం ఎంతవరకూ న్యాయమో చెప్పవలసిన అవసరం ఉంది. ఇందులో అవినీతికి సంబంధించిన విషయాలను, ఈ పథకంలో జరిగిన అవకతవకలను ప్రజల దృష్టికి తేవడం కోసం దానితోబాటు ముఖ్యమంత్రి పేరుపెడితే, వారు బాగా స్పందించి, ఈ పథకం లోటుపాట్లు సరిదిద్ది అమలుచేస్తారని ఒక మంచి దృక్పధంతో పత్రికావారు వారి దృష్టికి తీసుకువస్తే స్పందించాలని అంటే, నిద్ర పోతున్న ప్రభుత్వం కళ్లు తెరవాలని కోరుతున్నారు. ముఖ్యమంత్రిగారు ఒక పథకాన్ని ప్రకటించారు.

మ. 12.00

ఇందిరమ్మ ఇళ్లలో ఎక్కడైనా పొరపాటు జరిగితే నాకు చెప్పండి, ఆ చెప్పిన వారికి నేను రూ. 1000 బహుమతి ఇస్తానని అన్నారు. ఇలా సంఖ్యను చూసి ప్రభుత్వం చేస్తారా అని అడుగుతున్నాను. దీనిని పాజిటివ్‌గా తీసుకోండి. ముఖ్యమంత్రి గారు ఇచ్చిన పిలుపుకు కర్నూలు జిల్లాలో కోడుమూరు ప్రాంతంలో పత్రికా విలేఖరులు స్పందించి, ముఖ్యమంత్రి గారికి తెలియజేయడం కోసం రాస్తే ఇప్పుడు జరుగుతున్న పొరబాట్లు తెలియజేస్తే, మీరు పాజిటివ్‌గా తీసుకోకుండా నెగిటివ్‌గా తీసుకున్నారు. అతిగా ప్రవర్తించింది ఈ ప్రభుత్వం. అతిగా స్పందించింది ప్రభుత్వం. దయచేసి, ఇప్పటికైనా మీరు పత్రికా విలేఖరులు దురదృష్ట వశాత్తు ఇక్కడ రాశారు.

( అంతరాయం)

రిపోర్టర్సు డబ్బు లడిగేరని ఎవరో ఆఫీసరు రాసిచ్చేరు. రెండు రెండు ఇళ్లు ఇచ్చారు. మీరు ఎవరికైనా రాసుకోవచ్చు. అవినీతి అనేది ఉంటే, పత్రికా విలేఖరులు వాళ్ల బంధువుల పేర్లను ఇంకెవరి పేర్లయినా రాసుకోవచ్చు. కాని వాళ్లు అలా రాసుకోలేదు. రెండు రెండు ఇళ్లు, నాలుగు ఇళ్లు అని రాసిచ్చారు. ఎవరూ అడగలేదు. ముఖ్యమంత్రి గారు రాకపోయారు. కానీ రాష్ట్రంలో పత్రికా విలేఖరులు ప్రజల దృష్టికి తీసుకువెళ్లడం కోసం ముఖ్యమంత్రి గారి పేరు, ఇంకో పేరు ...

( ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

ఎట్టి పరిస్థితులలోనూ కోరుతున్నది, చర్చకు తీసుకోవాలని.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు అతిగా ప్రభుత్వం గాని, ఎవరూ కూడా ప్రవర్తించకూడదు అన్న అంశాన్ని చెప్పారు. అది అందరికీ పరిమితం చేసుకుంటే బాగుంటుందని నేను అపీల్ చేస్తున్నాను. ఈ విషయంలో కూడా అతిగా వ్యవహరిస్తున్న పరిస్థితులను కూడా గమనించాలి. నేను రెండు మూడు విషయాలను క్లుప్తంగా చెప్పబోతున్నాను.

ముందు ఒకటి రెండు అవసరమైన సమాధానాలను మీకు చెప్పడానికి ప్రయత్నం చేస్తాను. కిషన్‌రెడ్డి గారూ, మీరు చెప్పింది, 69, 470 సెక్షన్సు పెట్టామని. మంత్రి గారు తప్పు దోవ పట్టించారని చెబుతున్నారు. మీరు సరిగా చదువుకోండి. ఫస్టులో పెట్టినది ఎఫ్ఐఆర్ మాత్రమే. ఫస్టు ఇన్ఫర్మేషను రిపోర్టులో మాత్రమే 420, 464, 409 నమోదు చేయబడింది. కేసులు నమోదు **చేయబడినప్పుడు** పెట్టినటువంటి సెక్షన్సు అవి. విచారణ చేసిన తర్వాత నిర్ధారణకు వచ్చి, ఆల్టర్ చేసి, వాళ్ల పైన పెట్టినటువంటి సెక్షన్సు మిగతావి. అరెస్టు చేశాం అన్నాంగానీ ఏ సెక్షన్సు అన్నవి చెప్పలేదు. అది కోర్టుకు చెప్పాము. Court will see it. కాబట్టి, ఆ సెక్షన్సు మీకు అవసరం లేదు. కేవలం నమోదు వరకే చెప్పాను. అంతవరకే గుర్తుంచుకోండి. ఇందులో ఎక్కడా తప్పు తోవ లేదు. మేము పాజిటివ్ వే లోనే ఉన్నాము.

చాడ వెంకట రెడ్డి మొన్న చెప్పిన దాని నుంచి కొంచెం బ్యాక్ అవుతున్నారన్నారు. ఎక్కడా బ్యాక్ కాలేదు. మొన్న చెప్పినటువంటి స్టేట్‌మెంటు స్టేట్‌మెంటుగానే ఉంది. ఈ రోజు ఇచ్చింది, దీనికి అడిషనల్ స్టేట్‌మెంటు. అది కంటిన్యూ అవుతూనే ఉంది. ఎక్కడా పోలేదు.

నర్సింహయ్య గారూ మీరు అడ్వకేట్. సెక్షన్ 464, 420, 409 there is criminal breach of trust by public servant అన్నది ఇది ఎలా వర్తిస్తుంది? వాళ్లకు వర్తించదు. మద్దిలేటి పైన కదా డిఎన్ ఇచ్చింది? అతని పైన కదా ఇచ్చింది. మద్దిలేటి ఎవరు? He is a public servant. మద్దిలేటి పైన ఇచ్చిన కంప్లయింట్ ఆధారంగా 464, 420, 409 నమోదు చేశారు. నమోదు చేసుకుని విచారణ ప్రారంభించే క్రమంలో విలేఖరులు మధ్యలోకి వచ్చారు. వారి పైన కూడా కేసు విచారణ కొనసాగుతోంది. 409, 420, 464 కు సంబంధించి మద్దిలేటి మీద విచారణ సాగుతోంది. prima facie ఉందనే ఉద్దేశంతోనే అతనిని సస్పెండు చేయడం జరిగింది. ఇంతవరకూ క్రిమినల్‌గా విచారణ జరుగుతున్న దాని కింద ఆ సెక్షను వేస్తే దాని పైన చర్య తీసుకోవడం జరుగుతుంది. అతిగా అని వారు చెప్పారు. అతిగా వద్దని చెప్పిన నేనే అతిగా బాగుండదని చెప్పి, నేనే ఎక్కువ సేపు మాట్లాడటం బాగుండదని భావిస్తూ ఏదో మూడు నాలుగు విషయాలు సెక్షన్సుకు సంబంధించి, లా కు సంబంధించి కోర్టులో సబ్మిట్ చేశారు. అక్కడ చర్చ చేస్తారు. అక్కడేదైనా సెక్షను తప్పుగా ఉంటే, జడ్జి గారే ఇది సరైంది కాదు తీసెయ్యండి అని అంటారు. ఒకవేళ ఇటువంటి కేసులు పెట్టి, మా యూనిట్ ఆఫీసర్సు, పోలీసులు ఇంకా ఎఫెక్టివ్‌గా లేకపో తే మా రెవ్యూలో వారి పైన ఏ విధమైన చర్యలు తీసుకోవాలనేటటువంటిది చూసి ఆ విధమైన చర్యలు తీసుకుంటాము. అందుకు అసెంబ్లీలో ఆర్గ్యుమెంట్సు, లా క్లారిఫికేషన్సు కొరకు ఎక్కువ అవకాశం ఇచ్చి సమయాన్ని వృధా చేయదలచుకోలేదు.

పత్రికా స్వేచ్ఛకు, పత్రికల వారిపై ఎటువంటి కక్ష సాధింపు చర్యలూ ఈ ప్రభుత్వం తీసుకోదు. పత్రికల స్వేచ్ఛ గురించి ఆహ్వానిస్తున్నాం. వారి స్వేచ్ఛకు ఏమీ ఇబ్బంది లేదు. గౌరవ సభ్యులకు నేనొక మనవి

చేస్తున్నాను. అది లేదు  కాబట్టి ఎవరినైనా అదే పనిగా అరెస్టు చేసి ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశ్యం  మాకు లేదు. మీరు ఏ ఉద్దేశ్యం అయితే వ్యక్తపరుస్తున్నారో ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని కూడా  మీరు అర్థం చేసుకోవలసిందిగావిజ్ఞప్తి చేస్తున్నాను.

ఇందులో ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ 469  ఒక వ్యక్తి పరువు తీయడమో లేక టార్నిష్ చేయడంలోకి వస్తుంది అన్నారు. అది వస్తుంది కదా.  అందుకే 469 దానిని పెట్టారు. ఎందుకు పెట్టారు, ఏమిటి అనే విషయాలను మీరు గమనిస్తే ఇందులో పెద్ద ఎక్కువ ఏమీ లేదు.  ఎవరికీ కూడా వాళ్ల హక్కులను గుర్తు చేయడమే అందులో ఉన్న ఉద్దేశ్యం తప్ప అణచివేత కాదు.  మద్దిలేటి తప్పు చేశాడు.  సంతకం చేసి ఇవ్వడం అన్నది, చాలా తప్పు.  అందువల్ల అతనిని సస్పెండు చేశారు.  విచారణ చేస్తున్నాము.  కాని ఆ తర్వాత జరిగిన విచారణలో పైన రాజశేఖర రెడ్డి గారు, మారెప్ప గారు ఇవన్నీ రాయబడ్డాయి.  అది ఎవరో ఒకరి చేత రాయబడ్డాయి.  ఎవరు రాశారన్నదానిపై విచారణ సాగినపుడు  ఆ సర్కమస్టాన్షియల్ ఎవిడెన్సులో  ఈ విలేఖరుల ద్వారా ఇది జరిగింది, ఎవరి రాత అన్న దానిపై ఫోరెన్సిక్ కు కూడా పంపుతున్నాము.  469 రాజశేఖర రెడ్డి గారు అని చెప్పి పైన  రాసి ప్రజలందరికీ తెలియజేసి, కొంత సేపు టార్నిష్ చేసిన తర్వాత ఇమేజ్ పోదా? ఇది వారి పరువు తీయడం కాదా? అది తీయడానికి కారకులు ఎవరు?  కింద ఏమో  మద్దిలేటి సంతకం పెట్టి ఇచ్చిన కాగితం మధ్యలో రాసుకున్న వారు కారకులు. ఈ రాసుకున్న వాళ్లు విలేఖరులని  మా విచారణలో నిర్ధారణ  అయింది. విచారణ ఇంకా కొనసాగుతోంది. అందువల్ల మేము ఎవరినీ కక్షతో చేయాలన్న ఉద్దేశ్యం కాదు.  ఇక లా చట్టానికి పోయేబదులు,  మీరు ఎంత సానుభూతితో ఉన్నారో  ప్రభుత్వానికి  కూడా అంత సానుభూతి  ఉంది.  కాని, చట్ట పరంగా తప్పు చేసి వుంటే, మేము విచారణ తర్వాత  అధికారులపై యాక్షను తీసుకుంటాము.  లేదా, అందులో సత్యం, అసత్యాలను గమనించి కేసులను రెడ్యూస్ చేయడం గాని, సత్యం లేదంటే, దానిని విత్‌డ్రా చేయడం గాని ఏం చేయాలన్నది ప్రభుత్వం పరిశీలిస్తుందని, ఆ తర్వాత జరిగిన సంఘటనలపై యదార్థాలను విచారణ చేస్తూ ఎవరికి ఎంత వరకూ పరిమితం అవుతాయని చెప్పే ప్రయత్నం చేసే సందర్భంలో దీనిని ఒకరికొకరు అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది.  రేపు పొద్దున్న ఎవరి వ్యక్తిత్వాలకు భంగం కలిగినా గాని, మీకు వచ్చినా మంచిది కాదు.  రేపు పొద్దున్న జర్నలిజం ఈ పద్ధతిలో పోకూడదని, ప్రభుత్వాలు కూడా పోకూడదని, పోలీసులు పోకూడదని, ప్రతిపక్షాలు పోకూడదని అందరూ అర్థం చేసుకోవాలి. ఎవరికి వారుగా సర్దుకుందాము. సరిచేద్దాము అని మీ అందరికీ మనవి చేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : జానారెడ్డి గారు చక్కగా చెప్పారు అధ్యక్షా.  ఎవరి పరిమితిల్లో వారు ఉంటే సమస్యలు చాలా తక్కువుంటాయని.  ఆయన చెప్పారు ఎవరూ అతిగా పోకూడదని అన్నారు.  అతిగా అంటే ఆ పదం కొంచెం బాగా లేదు వద్దు.  ఎవరి పరిమితిలో వారు పని చేస్తే, ఎవరి పరిధిలో వారు పని చేస్తే  సమస్యలు ఉండవు.   ఈ ఇన్సిడెంట్ తర్వాత, మూడు నాలుగు రోజుల క్రితం అనుకుంటాను, ఈ జర్నలిస్టులకు సంబంధించిన రాష్ట్రనాయకులు అందరూ నా దగ్గరకు వచ్చి ఉన్నారు.

మ.12.10

డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి(కం):   అధ్యక్షా, ఈ ఇన్సిడెంట్ తర్వాత, మూడు నాలుగు రోజుల క్రితం  అనుకుంటా,  ఈ జర్మలిస్టులకు సంబంధించిన రాష్ట్ర  నాయకులందరూ నాదగ్గరకు వచ్చారు.   ఈ సంఘటన జరిగింది ఏడో తారీఖున  అనుకుంటా .  8 వ తారీఖు ఉదయమే కడపలో వాళ్ల ప్రతినిధులు కొంత

మంది నాదగ్గరకు వస్తే ఎంక్వైరీ చేయిస్తాను by higher level officer తో  అని అన్నాను.  ఆ higher level officer దగ్గర నుంచి రిపోర్టు వచ్చిన తర్వాత రూ. 6కోట్లు కూడా prima facie గా what ever it is, he has derelected his duties. అని వచ్చింది, కాని still I told them investigation పూర్తి కానివ్వండి, ఇన్వెస్టిగేషన్ పూర్తి అయిన తర్వాత మొత్తం ఫ్యాక్ట్స్ మీముందు పెడతామన్నాను.  వాళ్లు మమ్ము లను అప్పుడు అడిగిందేమంటే, అదే రోజు కేసును బేషరతుగా విత్‌డ్రా చేసుకోమన్నారు.  నేను అన్నాను వారితో, మాకైతే జర్నలిస్టులంటే, పత్రికా ప్రతినిధులంటే అత్యంత గౌరవ భావం వుంది, ఒకవేళ మేనేజ్‌మెంట్లతో ఇబ్బందులుంటే ఉండవచ్చు, Even that is not there.. మేనేజ్‌మెంట్లకు సెపరేట్ లైనుంటే ఉండవచ్చు, fine. Management lines లోనే కొంతమంది పత్రికా ప్రతినిధులు ఏ ఒక్కరైనా ఒక స్టోరీ క్రియేట్ చేయ డానికి ప్రయత్నం చేస్తే, లేని ఎవిడెన్స్ సృష్టించడానికి ప్రయత్నం చేస్తే, బ్లాక్ మెయిలింగ్ గాని, ఛీటింగ్ గానీ ఇటువంటి పనులు చేస్తే అది తప్పు అవుతుంది, దీంట్లో The crux of the problem , ఈకేసు గౌరవ సభ్యులందరికీ అర్థమయింది . village secretary ని నమ్మించి ఇద్దరు పత్రికా ప్రతినిధులు సంతకం పెట్టించుకుని , బెనిఫీషియరీస్ పేర్లు మేమే రాసి వర్క్ ఇన్స్‌పెక్టర్‌కు ఇస్తామన్నారు. Work Inspector knows the beneficiaries, బెనిఫీషియరీస్ ఎవరన్నది వర్క్ ఇన్స్‌పెక్టర్‌కు తెలుసు , నేను సంతకం పెట్టి ఇచ్చిన కాగితంపైన బెనిఫీషియరీస్ పేర్లురాసి వర్క్ ఇన్స్‌పెక్టర్‌కే కదా ఇచ్చేది అనే ఉద్దేశ్యంతో విలేజీ సెక్రటరీ సంతకం పెట్టారు.  even that is not correct. ఏ ఒక్కరు కూడా తెల్లకాగితాల మీద సంతకాలు పెట్టడం అంత మంచిది కాదు.  whatever.it is, he has derelected his duties.అతన్ని ఆ విధంగా నమ్మించి... తర్వాత, క్రింద సంతకం వున్న ఆ తెల్ల కాగితాలపైన సంబంధం లేని నలుగురు పేర్లను రాసి అది మరుసటి రోజు పేపర్లలో వచ్చే ఏర్పాట్లు చేశారు.  I beg.to explain the difference between the string opeation, direct cheating and black mailing is sting operation అంటే ఎక్కడైనా జరుగుతున్న తప్పును కెమెరాల ద్వారానో, మరొక విధంగానో పట్టుకోవడం .  కానీ ఇక్కడ జరిగింది స్టింగ్ ఆప రేషన్ కాదు. , because writing experts final opinion వచ్చిన తర్వాత గానీ, పూర్తి స్థాయిలో దీని డీటెయిల్స్ తెలియవు.  as things.stand today,, it appears that these two journalists have submitted their evidence .fabricated evidence ను మళ్లీ ఎక్స్‌పోజ్ చేస్తామని చెప్పి they .tried to extract the money from the Work Inspector and the Village Secretary.వాళ్లు ఇవ్వకపోయేసరికి మరుసటి రోజు పేపర్లలో వచ్చేటట్లు చేసి గవర్నమెంటుయొక్క ప్రతిష్టను దెబ్బతీసే విధంగా ప్రయత్నం చేశారన్నదే the entirety of the case. ఒకవేళ ఈ ఇద్దరు జర్నలిస్టులు తప్పు చేసి వుండి ఆరోజు రాష్ట్ర జర్నలిస్టు నాయకులకు నేను చెప్పిందేమంటే ఇన్వెస్టిగేషన్ పూర్తి కానీయండి, వీళ్లు తప్పు చేశారని ఇన్వెస్టిగేషన్ రిపోర్టు వచ్చి వుంటే కూడా  I place.all the investigation reports in front of you.మీరు ఏవిధమైన నిర్ణయం తీసుకున్నా ఆ నిర్ణయాన్ని నేను ఇంప్లిమెంటు చేస్తానని చెప్పాను, as head..of the Government, I have given option to the State Leaders of the Working Journalists.నేను ఒట్టి ఫ్యాక్ట్స్ మీముందు ఉంచుతాను, అప్పుడు ఈ కేసును తీసేయాలా లేదా అన్నది మీరే డిసైడ్ చేయండి, మీరు చెప్పిన దాని ప్రకారం గవర్నమెంటు యాక్ట్ చేస్తుందని 45 నిముషాల సేపు కూర్చోబెట్టుకుని చెప్పాను.  మాకు వాళ్లను దెబ్బతీయాలనో, కక్ష తీర్చుకోవాలనే ఉద్దేశ్యం ఎందుకు ఉంటుంది? మా రామనారాయణ రెడ్డిగారు చాలా క్లియర్‌గా చెప్పారు. as the Congress Party is always cares for the welfare of the Journalists. ఆ ఉద్దేశ్యం మాకుంది.  మిమ్ములను కోరేదేమంటే, ఒకవేళ మన ఇంట్లో మన పిల్లవాడు ఏదైనా తప్పు చేసి వుంటే, ఆ తప్పును తప్పు అని చెప్పి, ఖండించి ఇంకొకసారి ఆ తప్పు చేయ కుండా చేసే ప్రయత్నం చేయాలే తప్ప, మన పిల్లవాడు తప్పు చేసినా కూడా ఆ తప్పున సమర్థించే విధంగా, ఆ

తప్పును ఒప్పు అని చెప్పే ప్రయత్నం చేస్తే, ఈనాడు చిన్న దొంగతనం చేస్తాడు, రేపు ఇంకొక పెద్ద దొంగతనం చేస్తాడు . మన ఇంట్లో పిల్లలు కూడా ఆవిధంగా తప్పుడు పద్ధతిలో ఎదగడానికి అవకాశం వుంటుంది. మాకు ఏ ఒక్కరి మీద చెడు అభిప్రాయం గానీ, పత్రికా స్వేచ్ఛను హరించాలనే ఉద్దేశ్యంగానీ లేదు. the crux. of the problem is ఇప్పటి వరకు కూడా వాళ్లు రాశారా లేదా అన్నది తేలలేదు. ఆ ఇద్దరు పత్రికా ప్రతినిధులు విలేజ్ సెక్రటరీని నమ్మించి సంతకం పెట్టించుకుని పైన రాసిన రాత వారిదో కాదో ఇంకా తేలలేదు. అది తేలిన తర్వాత I place all the facts before the State Working Journalists Association. వాళ్లు ఏవిధమైన నిర్ణయం తీసుకున్నా , వాళ్లు ఈ కేసును తీసేయమన్నా తీసేయడానికి సిద్ధంగా వున్నామనే విష యాన్ని మనవి చేస్తూ, తప్పు మన పిల్లలు చేసినా మనం దండించాలే తప్ప ఆ తప్పును కప్పిపుచ్చుకోవడం తప్పు . ఇన్వెస్టిగేషన్ వివరాలు బయటకు రానీయండి, వాళ్లు గనక ఆవిధంగా తప్పు చేశారనే విషయం రుజువు అయితే కూడా ఈ కేసును విత్‌డ్రా చేసుకోవడానికి ఇబ్బంది వుండదు, తప్పకుండా చేస్తాం .

## ...సభా సమక్షంలో ఉంచిన పత్రం

Notification issued in G.O.Ms.no.,1228, Revenue (Ex. II) Department Dt. 9th September,2007

SRI JAKKAMPUDI RAMMOHANA RAO, Minister for Excise and Prohiibition:-- Sir, I beg to lay on the Table a copy of the Notification issued in G.O.Ms.no.1228, Revenue (Ex.II) Department, dated 9th September, 2007, as required under Section 72 (4) of the Andhra Pradesh Excise Act, 1968..

MR. SPEAKER ; Paper laid.

## సభా కార్యక్రమము

## కర్నూలు జిల్లాలో విలేకరులపై జరిగిన సంఘటన మరియు అరెస్టు గురించి

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, హోం మినిస్టర్‌గారు, ముఖ్యమంత్రిగారి సమాధానం చూసిన తర్వాత ఏదో పత్రికా విలేఖరులు పెద్ద నేరం చేసినట్లుగా, అధికారులు ఏమీ చేయనట్లుగా వారు మాట్లా డుతున్నారు. సంతకాలతో వచ్చినపుడు ఫస్ట్ మీరు విలేజీ సెక్రటరీని అరెస్ట్ చేసి ఇంటరాగేట్ చేసి వుంటే కరె క్టుగా వుండేది. మీరు ఆ పని చేయలేదు. మీ ఉద్దేశ్యము ఏమిటో అర్థం అవుతోంది. ఈరోజు జర్నలిస్టు లను బెదిరించి, బ్లాక్‌మెయిల్ చేసి, భయభ్రాంతులను చేసి రాబోయే రోజుల్లో మీకు వ్యతిరేకంగా రాయకుండా చేయాలన్నదే తప్ప తప్పులు రాసినపుడు అవి కరెక్టు చేసుకునే మనస్తత్వం మీకు రాలేదు. వాకపల్లి సంఘటన విషయంలో బాధితులు నేరుగా ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రిగారు ఈ కేసు విషయంలో ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదు. వాకపల్లిలో పదకొండు మంది గిరిజన మహిళలపై అత్యాచారం జరిగింది, డైరెక్టుగా పోలీసు స్టేషన్‌కు వచ్చి కాంప్లెయింట్ ఇచ్చి కేసు కూడా రిజిస్టర్ చేసుకున్నారు బాధితులు . ఇక్కడ మాత్రం కేసు కూడా రిజిస్టర్ కాదు, ఎవ్వరూ కాంప్లెయింట్ ఇవ్వలేదు, ఇవ్వకపోయినా కావాలని పదిహేను రోజుల తర్వాత మీరే కాంప్లెయింట్ ఎస్టాబ్లిష్ చేసి మేమే ఇన్వెస్టిగేషన్‌లో చేశామని చెప్పే పరిస్థితి వచ్చింది.

మ 12.20

అక్కడ మీ పోలీసులు కూడా అది మేము చేయలేదు, పై నుండి ఆదేశాలు వచ్చాయి, ఆ ఆదేశాల ప్రకారంగా చేశామని వారు కూడా చాలా స్పష్టంగా చెప్పారు. ఈ రోజు ముఖ్యమంత్రి గారు మాట్లాడినప్పుడు కొన్ని విషయాలు చూస్తే మేనేజ్‌మెంట్స్‌తో మనకు డిఫరెన్స్ వున్నాయి, పత్రికా విలేఖరులు మాత్రం ఇవి రాసిన దానిలో వాస్తవాలన్నీ వెలికి తీయాలని అనుకుంటున్నామని అంటున్నారు. ఇదేమి పెద్ద నేరమని నేను అడుగుతున్నాను. మీ పేర్లు రాశారు. వాళ్లు రాసిన దానిలో ఈరోజు కూడా బజారులో కొన్ని వేల, ఇవన్నీ కూడా డూప్లికేట్‌వి కాదు, ఫోటోస్టాట్‌వి కాదు. కొన్ని వేల గ్రామ కార్యదర్శులు......

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఇవన్నీ కూడా మెన్షన్ అయిపోయినవి కదా చంద్రబాబు నాయుడు గారూ.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : అదే అధ్యక్షా, ఇలాంటి వాళ్ల పైన మీరు యాక్షన్ తీసుకోండి. ఎవరైతే తప్పులు చేశారని, రాసిన వారిపైన యాక్షన్ తీసుకోండి. తప్పులు కప్పిపుచ్చుకోవడం కోసం మీరు ప్రయత్నం చేస్తున్నారు తప్ప ఇది ఒక ఫీడ్ బ్యాక్‌గా తీసుకొని దీని పైన యాక్షన్ తీసుకొనే ప్రయత్నం మీరు చేయడం లేదు. ఈ రోజు సమాల్ కమిటీ రిపోర్టు చేశారు. దానిలో కమిటీ రికమెండేషన్‌లు చాలా వచ్చాయి. అవినీతి జరిగిందని వచ్చింది. వాళ్ల పైన మాత్రం యాక్షన్ తీసుకోకండి, అవినీతి జరిగిందని రాస్తే వాళ్ల పైన యాక్షన్ తీసుకొనే పరిస్థితి వస్తుంది. ఈ రోజు ముందుగానే ముఖ్యమంత్రి గారు గానీ, హోం మినిష్టరు గారు గానీ ఒక కంక్లూజన్‌కు వచ్చారు. వాళ్లేదో సంతకాలు కూడా ఫోర్జరీ చేశారనే విధంగా వీళ్లు మాట్లాడుతున్నారు. నేను అడుగుతున్నాను. మీరు, మీ యొక్క గ్రామ కార్యదర్శులు సంతకాలు పెట్టిన పేపర్లు మీకు పంపిస్తున్నాము. దాని పైన మీరు మాట్లాడడం లేదు. అంటే ఇది చాలా స్పష్టంగా ముఖ్యమంత్రి గారు ఇంకా ఒక అడుగు ఎత్తుకు పోయి మన పిల్లలు తప్పు చేస్తే తప్పు, ఆరోపణలు ఎంక్వయిరీ చేసిన తరువాత మనం ఏం చేయాలనేది ఆలోచిస్తున్నాము అన్నారు. ఒకవేళ అదే మాదిరిగా వాళ్లు గానీ ఇప్పుడు గానీ ఖండించకపోతే ఇంకా పెద్ద తప్పు చేస్తారని. నేను ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. ఎన్ని ఆరోపణలు వచ్చాయి, ఆ ఆరోపణల పైన మీరు యాక్షన్ తీసుకున్నారా? ఇదే హౌస్‌లో చూస్తే కొన్ని వేల ఆరోపణలు వచ్చాయి. మీ ఎంఎల్‌ఏల పైన అవినీతి ఆరోపణలు, ల్యాండ్ గ్రాబింగ్ మీద వచ్చాయి అవన్నీ తీసుకోవడం లేదు.

( అంతరాయం )

వాళ్లేదో న్యాయం కోసం, వాస్తవాలను బయటకు తేవడం కోసం ఈ యొక్క హౌస్‌లో పెద్దయెత్తున అవినీతి జరుగుతుందని చెప్పడం కోసం వాళ్లు రాస్తే వాళ్ల పైన యాక్షన్ తీసుకొనే పరిస్థితి వస్తుంది. ఈ రోజు గవర్నమెంట్‌కి మీకు ఎవరు ఇచ్చారు అధికారం అనేది మీరు చెప్పవలసిన అవసరం వుంది. అవినీతి జరిగిన అధికారులకు మారటోరియం ఇచ్చారు, వారి పైన మాత్రం యాక్షన్ లేదు. అవినీతి జరిగిందని రాసిన విలేఖరులను మాత్రం ఐదు రోజులు జైలుకు పంపారు. ఇంకా కక్ష తీర్చుకుంటున్నారు, ఇది కరెక్ట్ కాదు. గవర్నమెంట్ తీరుకు నిరశనగా ఇది జరిగిందని మేము అడిగాము. జరిగిన తరువాత ప్రభుత్వం ఇప్పటికైనా అర్థం చేసుకొనమని, వారిని వదలి పెట్టమని అంటే, కేసు విత్‌డ్రా చేసుకోమని అంటే దానికి కూడా ఒప్పుకోవడం లేదు. వాస్తవంగా అయితే దీని పైన ఎంక్వయిరీ చేయాలి. ఎంక్వయిరీ చేసి ఎవరి డైరెక్షన్‌లో వారి పైన కేసులు పెట్టారు? అది ఎస్టాబ్లిష్ చేయవలసిన అవసరం వుంది. ఆ విధంగా చేయడం పోయి ఈ రోజు కావాలని పత్రికా విలేఖరులను భయభ్రాంతులను చేస్తున్నారు, భయపెడుతున్నారు, బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. అందుకు నిరశనగా మా పార్టీ వాకౌట్ చేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్ : You can protest in one sentence ఇప్పుడు చర్చలు బాగా అయినాయి, మరలా రిపిటీషన్ అవుతుంది, చెప్పినవే చెబుతున్నారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి : ఈ రోజున ముఖ్యమంత్రి గారు చాలా ప్రాముఖ్యతతో కూడిన స్టేట్‌మెంట్ ఇచ్చారు. టివి-9 నిఘా వుంటుంది. ఆ నిఘాలో టివి-9 రిపోర్టర్సే పాత్రలు పోషించి, పట్టుకున్నటువంటి సంఘటనలు చూశాము. ఈటివి వాళ్లు కూడా వాళ్లే పాత్రలు పోషించి, వాళ్లు చేసినటువంటి సంఘటనలు వున్నాయి. ఈ రకమైనటువంటివి అన్నీ కూడా మీరు ప్రభుత్వ స్టాండ్‌కి తీసుకువచ్చిన ఏసిబిని కూడా భవిష్యత్తులో మూసుకోవలసి వస్తుంది. ఏసిబి అంటే యాంటీ కరప్షన్ బ్యూరో. కాబట్టి నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మీరు చేస్తున్నటువంటిది చాలా ప్రమాదకరమైన ఆలోచన. దయచేసి ఈ విషయంలో దర్యాప్తు చేయవలసింది ఏమీ లేదు. రిపోర్టర్స్ ఒప్పుకున్నారు. ప్రభుత్వం యొక్క వైఫల్యాలను ప్రజల ముందు పెట్టడం కోసం మేమే రాశామని ఒప్పుకున్న తరువాత కూడా ఇంకా దర్యాప్తు ఏమి చేయాలి? కాబట్టి దయచేసి ప్రభుత్వం ఎట్టి పరిస్థితులలోనూ ఈకేసును ఉపసంహరించుకోవాలని చెబితే ఈ ప్రభుత్వం మొండిగా ప్రవర్తిస్తుంది కాబట్టి ఇప్పుడు విలేఖరుల మీద కక్ష సాధింపు చర్యలు చేసే ప్రయత్నం చేస్తుంది కాబట్టి, ఒక సత్య దూరమైన స్టేట్‌మెంట్ మంత్రిగారు ఇచ్చారు కాబట్టి బిజెపి పార్టీ తరపున ప్రభుత్వ వైఖరికి నిరశనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

శ్రీ నాయని నర్సింహారెడ్డి : సార్, ముఖ్యమంత్రి గారు చాలా పాజిటివ్‌గా మాట్లాడారు. జర్నలిస్టుల మీద వదిలి పెడతామని అన్నారు, చాలా సంతోషం. ఏది ఏమైనా ఇప్పుడు హౌస్‌లో ఈ కేసులన్నీ విత్‌డ్రా అయితే బాగుండేది, చాలా సంతోషం. అయినా ప్రభుత్వం తన వాదనను అట్లే కంటిన్యూ చేస్తుంది కాబట్టి మేము ప్రొటెస్ట్ చేసి కూర్చుంటున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను ఒక్క వర్డ్‌తో ముగిస్తాను. నేను చెప్పినట్లుగానే ఆ ఒక్క వర్డ్‌ను ప్రభుత్వం వైపు నుండి, ముఖ్యమంత్రి గారి వైపు నుండి ఆలోచించమని కోరుతున్నాను. ఎవిడెన్స్ యాక్ట్, భారత సాక్షాధార చట్టం ఏమి చెబుతుంది సార్ Admitted fact need not be proved.. ందుకే వాళ్లు ఖాళీది సంతకం పెట్టి తీసుకువచ్చాము, మేము రాశామని చెప్పి అన్నారు. అది వచ్చింది కూడా. అందుకనే బయటివాళ్లు లబ్దిదారులు వున్నారనే ఫ్యాక్ట్ మీ స్టేట్‌మెంట్‌లో వచ్చింది. ఇంతమందిమి అడిగాము. మీరు సభా నాయకుడిగా మన సభా గౌరవాన్ని పెంచడానికి ప్రయత్నిస్తున్నారు. మీకూ గౌరవం పెరుగుతుంది, సభకూ గౌరవం పెరుగుతుంది. అన్ని రకాలుగా ఉపయోగం జరుగుతుంది, ఇంక తేలేది ఏమి వుంది అందులో. మేమే ఈ రకంగా ఖాళీ పేపర్ల మీద సంతకాలు పెడుతున్నారని చూపడం కోసమే మేము ఇది చేశామని చెప్పారు. దానిని మీరు ఇంకా దానికి రుజువు కావాలి. ఆ హేండ్ రైటింగ్ ఎక్స్‌పర్ట్, ఇంకోటి ఇంకోటి అక్కరనే లేదు. అందుకనే మనకు మీడియా వాచ్‌కు సంబంధించి ఎంత రభస అయింది. ఆ జీవో డ్రాప్ చేస్తున్నారు. ఈ రకమైనవంటివన్నీ కూడా ఆ కోణాల నుండి చూడకుండా వుండాలంటే, సభా నాయకుడిగా మీ గౌరవం పెరగాలంటే కేసును అన్‌కండిషనల్‌గా వాళ్లు ఒప్పుకున్నారు, మీరు డ్రాప్ చేయడం మంచిదనేది మా అందరి అభిప్రాయం. అందుకనే మీరు ఆ కేసును డ్రాప్ చేయనందుకు నిరశనగా మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

శ్రీ వై.యస్. రాజశేఖరరెడ్డి : నా దగ్గర వున్న ఇన్‌ఫర్‌మేషన్ ప్రకారం మన నర్సింహయ్య గారు గానీ, కిషన్ రెడ్డి గారు గానీ వాళ్లు ఈ హేండ్ రైటింగ్ మాది అని ఒప్పుకున్నారని అంటున్నారు. కాని నా దగ్గర వున్నది

అది కాదు. The Press Reporters..have challenged in the Criminal Court.. మా దగ్గర వున్న ఇన్‌ఫర్‌మేషన్ అది కాదు. వాళ్లది మా హేండ్ రైటింగ్ అని ఒప్పుకోలేదు అధ్యక్షా.

( అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య : ఇంతకు ముందు ఒప్పుకున్నారు అంటున్నారు.

శ్రీ వై.యస్. రాజశేఖరరెడ్డి : నో,నో. ఇంతకు ముందు నర్సింహయ్య గారు గానీ లేదా కిషన్ రెడ్డి గారు గానీ చెప్పినట్లు వాళ్లు ఒప్పుకున్నారని అంటున్నారు గానీ వాళ్లు ఒప్పుకోలేదు సార్. ఇంకా ఏమైనా కాంప్లికేషన్స్ వున్నాయేమో? కానివ్వండి, ఎందుకు అంత తొందర పడుతున్నారు తమరు. ఇప్పుడు ఇబ్బంది లేదు కదా. వాళ్లు బయటకు వచ్చారు, వాళ్లు జైలులో లేరు. ఇంకొకటి అధ్యక్షా, మేము ఏదో కావాలని నాలుగు రోజులు జైలులో పెట్టాలనే ఉద్దేశ్యంతోనే వాళ్లను మేము ఫలానా శుక్రవారం సాయంత్రం వాళ్లను అరెస్ట్ చేశామని అన్నారు. అట్లాంటి ఉద్దేశ్యం కానే కాదు. అదే రోజు కలెక్టరు గారు విషయం తెలుస్తూనే మీరు వెంటనే మేజిస్ట్రేట్ దగ్గరకు కానీ లేదా సంబంధిత కోర్టు జ్యూడీషియల్ ఆఫీసర్ ఎవరైతే వుంటారో వారి ఇంటికి వెళ్లండి, మా దగ్గర నుండి ఏ విధమైన అబ్జెక్షన్ లేకుండా చేస్తామని అన్నారు. అంటే వాళ్లు మువ్ చేసే బెయిల్ పిటీషన్‌కు ఏ విధమైన అబ్జెక్షన్ లేకుండా చేస్తామని చెప్పి అన్నారు. దానికి వాళ్లు ఒప్పుకోలేదు. లేదు,లేదు గవర్నమెంట్ కేసు విత్‌డ్రా చేయాలి తప్ప మేము బయటకు పోమనే పద్ధతిలో మాట్లాడారు. ఇంకొక విషయమేమంటే ప్రధాన ప్రతిపక్ష నాయకుడైతే ఇటువంటి సర్టిఫికేట్‌లు అన్నీ కొత్తగానే వచ్చాయి, ఈ రాష్ట్రంలో గడచిన మూడు,నాలుగు సంవత్సరాలలో ఇటువంటి ఫేక్ సర్టిఫికేట్ వచ్చాయని ఏవో మూడు,నాలుగు సర్టిఫికేట్‌లు చూపించారు. ఆ ప్రాసెస్‌లో అధ్యక్షా, మోనికాబేడీకి సంబంధించిన నేటివిటీ సర్టిఫికేట్ కూడా మా గవర్నమెంట్ ఇచ్చినట్లు అనే పద్ధతిలో మాట్లాడారు. మోనికాబేడీకి ఎవరు అధ్యక్షా? ఎవరు అధికారంలో వున్నప్పుడు ఈ సర్టిఫికేట్ ఇచ్చింది?

( అంతరాయం )

ఆ రోజు అధికారంలో వున్నది ఎవరు అంటున్నాను? మోనికాబేడీకి నేటివిటీ సర్టిఫికేట్ కర్నూల్‌లో ఇచ్చినప్పుడు అధికారంలో వున్నది ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారా, నేనా? దయచేసి తెలియకుండా మాట్లాడుతున్నారు. నేను అనుకుంటాను ఎవరైనా ఇన్‌ఫర్‌మేషన్ పాసాన్ చేస్తారేమో అని అనుకుంటున్నాను. ఏమి చదువుతున్నారో కూడా తెలియకుండా చదివేశారు.

మ.12.30

ఇంకొకటి ఏమన్నారంటే వాలంటరీ డిస్‌క్లోజర్ ప్రకారం ఎనభై తొమ్మిది వేల ఇండ్లు తప్పుగా నిర్ధారణ చేశారని అన్నారు. ఎనభై తొమ్మిది వేల ఇండ్ల గురించి వెరిఫై చేస్తే కొన్ని ఇండ్లు ఎక్కువ విస్తీర్ణంలో కట్టినట్లు, కొన్ని ఇండ్లు తండ్రి కొడుకులు పక్కపక్కనే కట్టుకొని మధ్యలో ద్వారారం పెట్టుకున్నారు. అటువంటివి చాలా ఉన్నాయి. కొంతమంది కాస్త డబ్బు చేతిలో అదనంగా ఉంటే విస్తీర్ణం వంద అడుగులో, యాభై అడుగులో పెంచుకొని ఇల్లు నిర్మించుకోవడం జరిగింది. అటువంటి వాటిని కూడా పెద్ద తప్పులుగా నిర్ధారించారు. మొత్తం ఎనభై తొమ్మిది వేల ఇండ్లలో కేవలం పందొమ్మిది వేల ఇండ్లు మాత్రమే బోగస్ ఇళ్లుగా గానీ, మంజూరులో తప్పుగా గానీ చేసి ఉంటే వాటికి సంబంధించి చర్యలు తీసుకొనే కార్యక్రమం చేస్తున్నాము. కానీ 89 వేల ఇండ్లు తప్పుగా వారంటున్నారు. ఇరవై లక్షల ఇండ్లలో పందొమ్మిది వేల ఇండ్లకు సంబంధించి తప్పులు జరిగాయి. మిమ్మల్ని అందరినీ కూడా అడుగుతున్నాం . నారా చంద్రబాబు నాయుడుగారిని కూడా అడుగుతున్నాం .

వారి తెలుగుదేశం పార్టీ రాష్ట్రమంతటా విస్తరించి ఉంది. ఏ వ్యక్తి అయినా, రాజకీయా పార్టీ అయినా గానీ ఫలానా చోట తప్పు జరిగిందని, ఇల్లు మంజూరు చేశారని తెలియజేస్తే తప్పకుండా ఎంక్వయిరీ చేపిస్తాం . విచారణలో మంజూరు తప్పు అని తేలితే ప్రభుత్వానికి నలభై వేల రూపాయలు ఒక్కో ఇంటికి మిగులుతుంది కదా. అందుకని ప్రభుత్వం ఆ సమాచారం ఇచ్చినవారికి వెయ్యి రూపాయలు పారితోషికంగా ఇస్తామని చెప్పాం . మాది పారదర్శకమైన ప్రభుత్వం కాబట్టి తప్పులు జరిగితే బయటపెట్టమని అడుగుతున్నాం . పీపీయం పార్టీవారు నాలుగైదు గ్రామాల్లో శాంపిల్ సర్వే చేపించి తప్పులు గమనించామని చెబితే ఎంక్వయిరీ చేపిస్తున్నాం . ఎవరు అవకతవకలు జరిగాయని ఫిర్యాదు చేసినా ఆ ఫిర్యాదు నిజమని తేలితే వారందరికీ వెయ్యి రూపాయలిస్తాం . సీపీయం పార్టీ తరపున పంపించినా, లేక వ్యక్తులపేరు మీద పంపించినా ఎవరి పేరుతో పంపిస్తే వారికి పారితోషికం అందజేస్తాం . న్యూస్‌పేపర్లు అవకతవకలు జరిగాయని తెలియజేస్తే ఆ మేనేజ్‌మెంట్‌కు అయినా ఇవ్వడానికి మాకు అభ్యంతరమేమీ లేదు. పారదర్శకత కావాలని కోరుకుంటున్నాం కాబట్టే ఆ విధంగా వీలైనంతవరకు ఎక్కడైనా ఇళ్ల మంజూరులో తప్పులు జరిగాయని తెలిస్తే ఇప్పటికైనా మీ దృష్టికి వస్తే I am taking this opportunity to request all the journalists and all the political parties in the state of Andhra Pradesh and also newspaper managements - మీకు తెలిసి తప్పులు ఎక్కడెక్కడ జరిగాయో దయచేసి రాతపూర్వకంగా మాకు పంపించండి. మేం అవన్నీ ఎంక్వయిరీ చేపిస్తాం . ఎంక్వయిరీ తప్పని తేలితే తప్పకుండా తెలియజేసినవారికి వెయ్యి రూపాయల పారితోషికం అందిస్తాం . పత్రికా ప్రతినిధుల విషయంలో మాకు ఏవిధమైన దురభిప్రాయం లేదు. పత్రికాస్వేచ్ఛను హరించివేయాలనే ఉద్దేశం లేదు. అన్నింటికంటె ముఖ్యంగా మాకు పత్రికలంటే చాలా గౌరవం . కాంగ్రెస్ పార్టీ గత యాభై సంవత్సరాలనుంచి రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు కూడా మాకు పత్రికలు బాగా సహకరించాయి. అంతే కాదు భారతదేనికి స్వాతంత్ర్యం రావడానికి కూడా పత్రికలు బాగా పాటుపడ్డాయి. కావున మాకు పత్రికలంటే మాకెంతో గౌరవం ఉంది. ఎవరో ఒక చిన్న తప్పు చేస్తే Let us not blame the entire journalists community for that. ఒకవేళ మేనేజ్‌మెంట్ తప్పు చేయమని ఒక లైన్ నిర్దేసిస్తే కూడా ఒక లెవల్ వరకు వెళ్లవచ్చు . Not beyond a level. దయచేసి మీరు మీ స్వేచ్ఛను తప్పకుండా వాడండని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

## ప్రభుత్వ బిల్లులు

## 1. 2007, ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛను చెల్లింపు, అనర్హతల తొలగింపు (మూడవ సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI D. SRINIVAS: (Deputizing the Hon'ble Chief Minister): Speaker sir, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Third Amendment) Bill, 2007."

MR. SPEAKER: Motion moved. The question is:

" That leave be granted to introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Third Amendment) Bill, 2007."

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

## 2. 2007, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విద్యా సంస్థల నిర్వహణ గ్రాంటు (క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI C. DAMODAR RAJANARSIMHA: Speaker sir, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Private Educational Institutions Maintenance Grant (Regulation) (Amendment) Bill, 2007. "

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

## నోడల్ ఏజన్సీ ఏర్పాటుపై గౌరవ ముఖ్యమంత్రిగారి క్లారిఫికేషన్

మిస్టర్ స్పీకర్: నోడల్ ఏజెన్సీ పైన ముఖ్యమంత్రిగారిని క్లారిఫికేషన్ అడిగారు. The Chief Minister will clarify on the Nodal Agency.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు నోడల్ ఏజెన్సీ వేయమని గట్టిగా అడిగారు. మేం ముందు నోడల్ ఏజెన్సీ కాకుండా అపెక్స్ బాడీ స్థాపించితే బాగుంటుందని అనుకుని అపెక్స్ బాడీని జీవో నం 77, తేది.18.9.2007న ఏర్పాటుచేశాం. ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా అపెక్స్ బాడీని ఏర్పాటుచేయడం జరిగింది. రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు దీనివలన పెద్దఎత్తున ప్రయోజనం కలగదని నోడల్ ఏజెన్సీని ఏర్పాటుచేయాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌లోని నిధులు సరిగా ఖర్చు కావడంలేదని తెలియజేసిన మీదట 5.11.2007న జీవో నంబరు 117 జారీ చేయడం జరిగింది.

(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఎస్సీ నోడల్ ఏజెన్సీకి సాంఘిక సంక్షేమ శాఖామంత్రిని ఛైర్మన్‌గా, ఎస్టీ నోడల్ ఏజెన్సీకి గిరిజన సంక్షేమ శాఖామంత్రిని ఛైర్మన్‌గా నియమించడం జరిగింది. వీటిలో అత్యంత ప్రధానమైన విషయం ఏమంటే ఏదైనా ఒక శాఖలో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన నిధులు ప్రత్యేక అకౌంట్లయిన 789, 796లలో చూపించిన మేరకు ఖర్చు చేయకపోతే, ఆ మొత్తాలను ఖర్చుచేసే డిపార్టుమెంట్లకు బదలాయించే అధికారాన్ని ఇవ్వడం జరిగింది. This G.O. reads like this. " Such of those departments, which are not in a position to incur expenditure in proportion to the allocation, the Nodal Agency shall have power to reappropriate the amounts to other needy departments, which have the schemes benefiting the scheduled castes and scheduled tribes. " ఇటువంటి ప్రతిపాదన, చర్యదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా చేపట్టలేదని సభకు తెలియజేస్తున్నాను. ఖర్చు చేయని శాఖ నుంచి నిధులను ఖర్చుచేస్తున్న శాఖకు రీఅప్రాప్రియేట్ చేయడానికి ఈ ప్రొవిజన్ పెట్టడం జరిగింది. కానీ ఆ జీవో జారీ అయిన తరువాత కొన్ని రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు ఈ ఏజెన్సీలో ఆర్థిక శాఖ కార్యదర్శులలో ఒకరిని పెట్టకపోయినచో పెద్ద ఉపయోగం ఉండదని మరలా విన్నవిస్తే జీవో నం 118, తేదీ8.11.2007న విడుదల చేయడం జరిగింది. "Secretary/Principal Secretary/Special Chief Secretary, Finance Department is also Member in both the Nodal Agencies for Scheduled Castes and Scheduled Tribes Sub Plans." అని సవరణ చేయడం జరిగింది. This Government is totally committed. నిర్దేశించిన మేరకు అంటే ఎక్కువగా షెడ్యూలు కులాలకు, జాతులకు సంబంధించి ఎంత డబ్బు ఖర్చు చేయాలో అంత

కంటె ఎక్కువగా ఖర్చు పెట్టాలని ఉంది. ఏ ఒక్క చోట కూడా తప్పు జరగడానికి వీలు లేదు. అన్నింటికంటె ప్రధానంగా పెరుగుతున్న ఆర్థికవ్యవస్థ ద్వారా రాష్ట్ర, దేశ సంపద ద్వారా వచ్చే ఆదాయం సమాజంలోని అట్టడుగునున్న వారికి ఎంత ఎక్కువగా చేరగలిగితే అంత త్వరగా దారిద్ర్య నిర్మూలన జరుగుతుంది. షెడ్యూలు కులాలకు, జాతులకు సంబంధించిన ఈ కార్యక్రమం ఎంత బాగా అమలుచేయగలిగితే సమాజం అంత ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో మా ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలుచేస్తున్నది.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

నేను మాట్లాడడం మీకు ఇష్టం లేదా!

మ.12.40

స్టేట్‌మెంట్ ఇస్తానని చెప్పలేదు. వాస్తవానికి, ఆ రోజు బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో అందరు సభ్యులూ వున్నారు. తెలుగుదేశం సభ్యులు లేరు. ఆ రోజు క్లియర్‌గా స్పీకరు గారు స్టేట్‌మెంట్ కాదు, అనౌన్స్‌మెంట్ చేస్తారని చెప్పడం జరిగింది. కాబట్టి అనౌన్స్‌మెంట్ చేస్తున్నాను. మీకేమన్నా అభ్యంతరం వుంటే చెప్పండి . If you want me to continue I will continue.

( అంతరాయం )

( తెలుగుదేశం పార్టీ సభ్యులు ముఖ్యమంత్రిగారిని స్టేట్‌మెంట్ చేయమని కోరడం జరిగింది )

శ్రీ నోముల నర్సింహయ్య : మా సలహాలను, సూచనలను కూడా తీసుకోండి సార్ ..

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, మా ప్రభుత్వం పూర్తిగా షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తరగతుల ఆర్థిక, సాంఘిక, సామాజిక పురోగతికి కట్టుబడి వుందనేదానికి ఇది ప్రబల తార్కాణం. నిజంగానే మేము అధికారంలోకి వచ్చిన తరువాత 20 పాయింట్ ఎకనామిక్ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్‌లో ఇంతకు ముందు చాలా తక్కువ లెవల్‌లో వున్నాము. ఇవాళ నాకు తెలిసినంత వరకు మొదటి స్థానంలోనో, రెండో స్థానంలోనో వున్నాము. షెడ్యూల్డు కులాలకు సంబంధించి భూములిచ్చే విషయంలోగానీ, లేదా ఆ ఇచ్చిన భూములను అభివృద్ధి చేసే విషయంలోగానీ మిగిలిన అన్ని రాష్ట్రాలకంటే అత్యధికంగా చేస్తున్నాము. మేము అధికారంలోకి వచ్చిన తరువాత గత మూడున్నర సంవత్సరాలలో నాలుగున్నర లక్షల ఎకరాల భూములు భూములు లేని నిరుపేదలకిచ్చినాము. అందులో షెడ్యూల్డు కులాల వారు యాభై శాతం వున్నారు. యాభై శాతం షెడ్యూల్డు తరగతులకు చెందిన వారు వున్నారు. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తరగతుల వారికి భూములు ఇచ్చినా కూడా అభివృద్ధికి నోచుకోలేదు, అభివృద్ధి చేసుకోలేకున్నారు అని ఇందిర ప్రభ అనే కార్యక్రమం ద్వారా రు. 500 కోట్లు ప్రత్యేకమైన రుణం నాబార్డు దగ్గర తీసుకువచ్చి, ఆ భూములను అభివృద్ధి చేయాలనే కార్యక్రమం చేసి ఇప్పటికే అందులో దాదాపు 230 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. ఇక ఎన్.ఆర్.ఇ.జి.పి. (జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం) లో దాని ద్వారా వచ్చే డబ్బులు కూడా ఈ భూముల అభివృద్ధికి ఖర్చు పెట్టి, ఒక వైపు భూములు అభివృద్ధి చేయడం, అభివృద్ధి చేయబడిన భూముల్లో నీటికి సంబంధించి బోర్లు గాని, పంప్‌సెట్‌లు గాని, ఎనర్‌జైజ్ చేయడం గాని, ఇవన్నీ కూడా చేసి మేలైన శాశ్వత ప్రయోజనాలు కలుగ చేయాలని చెప్పి చాలా కృత నిశ్చయంతో వున్నాము. వీటన్నింటితో పాటు, ఈ సంవత్సరం మరొక కొత్త కార్యక్రమాన్ని మొదలు పెట్టాము. దాదాపు రు. 150 కోట్లతో చీఫ్ మినిస్టర్ ప్యాకేజ్ ఏర్పాటు చేసి, ఆ చీఫ్ మినిస్టర్ ప్యాకేజిలో ఇతర

రాష్ట్రాల నుంచి మంచి సంకర జాతి పశువులు అంటే గేదెలు గాని, ఆవులు గాని తీసుకువచ్చి, ఈ రు. 150 కోట్లలో 90 శాతం ప్రత్యేకంగా షెడ్యూల్డు కులాలు, తరగతులకు చెందాలని నిర్దేశించాము. ఈ స్కీములో దాదాపు లక్ష పశువులు, ఒక్కొక్క పశువుకు రు. 35,000 లు ఖర్చు అవుతుంది కాబట్టి అందులో రు. 20,000 బ్యాంకుల ద్వారా, రు. 15,000 సబ్సిడి ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము. కేవలం పశువులు ఇవ్వడమే కాదు, ఆ పశువులు మేపుకోవడానికి పొలాలు, ఆ పొలాలు మళ్లా సాగు యోగ్యం చేసి గడ్డి పొలాలుగా తయారు చేసుకోవడానికి కనీసం ఒక్కొక్క పశువుకు 25 నుంచి 50 సెంట్లు పొలం కూడా ఇచ్చే ఏర్పాటు గురించి ప్రయత్నం చేస్తున్నాము. ఒక లక్ష మందికి ఈ సంవత్సరం చేయాలనుకుంటే, వచ్చే సంవత్సరం దీనికి రెట్టింపు చేయాలనే ఆలోచన కూడా వుంది. ఇక ఈ విషయంలో కూడా మేము చేసిన అభివృద్ధి కార్యక్రమాలలో కూడా, ఇళ్లు నిర్మించే కార్యక్రమంలో కూడా సాట్యురేషన్ కాన్సెప్ట్ తీసుకువచ్చి ఇళ్లు లేని ప్రతి నిరుపేదకు ఇళ్లు నిర్మించాలనే మా ఆలోచనా విధానాన్ని అమలుపరిచే దశలో వున్నాము. కొంతమంది షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు చెందిన వారు ఇళ్లు కట్టుకోలేకపోతున్నారు. వాళ్లు ఇళ్లు కట్టుకోవడానికి ఏ పద్ధతులు అవలంభించాలి అనే విషయంలో వాలంటరీ ఆర్గనైజేషన్స్‌ను ఇన్‌వాల్వ్ చేస్తున్నాము. అదనంగా రుణం యిప్పించే ప్రయత్నం చేస్తున్నాము. ఎన్.ఆర్.ఇ.జి.పి.ని లిబరలైజ్ చేస్తున్నాము. ఏదో ఒక విధంగా ఇళ్లు లేని ప్రతి నిరుపేదకు ఇళ్లు నిర్మించే కార్యక్రమంలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తరగతుల వారికి చాలా ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాము. ఇకపోతే పెన్షన్ల విషయంలో కూడా ఇంతకు ముందు రు. 75 పెన్షన్ ఇస్తున్న విషయం మీకు తెలుసు. ఇవాళ ఇందిరమ్మ కార్యక్రమంలో పెన్షన్లు రు. 200 చేస్తున్నాము. ఆ పెన్షన్లు కూడా ప్రతి నెల 1వ తారీకున ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము. ఇప్పటికి మొదటి, రెండవ విడత ఇందిరమ్మ కార్యక్రమంలో పెన్షన్లు 25 లక్షల కోట్ల రూపాయలు ఇచ్చాము. వచ్చే సంవత్సరం ఇందిరమ్మ కార్యక్రమంలో మూడవ విడత పెన్షన్లు ఇవ్వబోతున్నాము. ఇళ్లు నిర్మించే విషయంలో గాని, పెన్షన్లు ఇచ్చే విషయంలోగాని, అర్హులైన ప్రతివారికి రేషన్ కార్డులు ఇచ్చే విషయంలో కూడా ఇంతకు ముందు చాలా తక్కువ రేషన్ కార్డులు వుండేవి, కానీ ప్రస్తుతం 30 లక్షల మందికి అదనంగా రేషన్ కార్డులు ఇప్పించే ఏర్పాట్లు చేశాము. ఇంకా ఇందిరమ్మ క్రాంతి పథంలో నమోదు కాని వారిని కొత్తగా నమోదు చేసి గ్రూపులు ఫార్మ్ చేసి వాళ్లందరిని కూడా బాంకుకు అటాచ్ చేసి ఆ విధంగా వారికి అదనంగా రుణం యిప్పించే ఏర్పాటు చేస్తున్నాము. అధ్యక్షా, మీకు తెలుసు ఎక్కడైనా ఆర్థికంగా ముందుకు రావాలంటే పెట్టుబడులు కావాలి. అ పెట్టుబడులు 20 శాతం వడ్డీ, 36 శాతం వడ్డీ లేదా 60 శాతం వడ్డీ అంటే రకరాలైన విపరీతమైన వడ్డీలతో వడ్డీ వ్యాపారస్తుల దగ్గరకు వెళ్లి అప్పులు తీసుకురావాలంటే ఆ వడ్డీ కట్టడానికే వీరి ఆదాయం సరిపోయే పరిస్థితి. అందుకే పావలా వడ్డీకే బ్యాంకుల ద్వారా రుణం యిప్పించే ఏర్పాటు చేస్తున్నాము. బ్యాంకులు ముప్పావలా వడ్డీ వసూలు చేసినా కూడా అందులో మేము 6 శాతం ప్రాంప్ట్‌గా ఏర్పాటు చేసి, ఈ 6 శాతం వెనక్కు ఇచ్చే ప్రక్రియ చేస్తున్నాము కాబట్టి బాంకుల ద్వారా రుణం యిప్పించే ఏర్పాటు చేస్తున్నాము. ఇందిర క్రాంతి పథం ద్వారా ఇచ్చే రుణంలో మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో రు.1100 కోట్ల రుణం ఇస్తే, రెండవ సంవత్సరంలో రు. 2100 కోట్లు, పోయిన సంవత్సరం రు. 3300 కోట్లు, ఈ సంవత్సరం రు. 7700 కోట్లు పేద వర్గాల వారికి రుణం ఇస్తూ వుంటే, ఇందులో చాలా ఎక్కువ మొత్తం షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తరగతులకు సంబందించిన శాతం వుంది. అదే విధంగా గ్రామాలలోని షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తరగతులకు సంబధించి ప్రత్యేకమైన ఆర్థిక మేలును జరిపించే ఉద్దేశంతో మేము చాలా ప్రయత్నం చేస్తున్నాము. రాజ్యాంగ బద్ధమైన దీనికి సంబందించిన ప్రతి మేలును చేయాలనే ఉద్దేశంతో కృత నిశ్చయంతో ఉన్నాము కాబట్టి ఇటువంటి జి.ఓలు ఇవ్వడం జరిగిందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఇంకా కూడా మంచి ప్రక్రియ మొదలుపెట్టాము. కొంతమంది ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీకి చెందిన వారు అన్నారు మీరు జి.ఓలు ఆషామాషీగా ఇస్తున్నారు. ఇది ఆషామాషీగా కాదు.

ఇది కొత్త ప్రక్రియ. ఇంకా జి.ఓ.లు ఇచ్చే విషయంలో చిన్న చిన్న తప్పులు జరిగే వుంటే చెప్పండి. జి.ఓ. ఇచ్చే విషయంలో ఏదైనా తప్పులు ఉన్నాయి అనే విషయాన్ని మా దృష్టి కి తీసుకు వస్తే సవరించుకుందాం, తప్పు జరిగి ఉంటే సవరించుకుందాం తప్పులేదు . కానీ ఎక్కడైనా కూడా ఒక వేళ తప్పు ఉందని చెప్పి చూపించినా కూడా మేము సవరించుకోకపోతే మమ్మల్ని నిలదీయండి అంటాము. ఆ విధంగా కాకుండా మేము బాగా ఫ్లెక్సిబుల్‌గా ఉంటున్నాము. అయినా గానీ మీ ఉద్దేశం మా ఉద్దేశం ఒక్కటే. అదీ కాకుండా మేము ఇందిరమ్మ రాజ్యం అంటున్నాము. ప్రతి ఇంటిలో సౌభాగ్యం ఉండాలని అంటున్నాము. ఇందిరమ్మ రాజ్యం అన్న తరువాత, ఇందిరాగాంధీ పార్టీ అన్న తరువాత ఎన్ని రకాల ఇబ్బందులు వచ్చినా కూడా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తరగతులకు సంబంధించి ప్రత్యేకమైన మేలు చేయించే విషయంలో మేము ఏ ఒక్కరి కంటే వెనుక ఉండము అనే విషయాన్ని సవినయంగా మనవి చేస్తున్నాను. ఇది మా కమిట్‌మెంటు. ఈ కమిట్‌మెంట్‌లో ఏ ఒక్కరూ మా కంటే అగ్రగామిగా ఉండలేరు అని మనవి చేస్తున్నాను. అందుకే సవినయంగా అందరు ప్రతిపక్ష నాయకులను కోరుతున్నాను, మా పార్టీకి సంబంధించిన శాసన సభ్యులు కూడా ఈ జిఓ ను చూసి ఇది ఒక విప్లవాత్మకమైన జి.ఓ., ఈ జి.ఓ. ఇతర రాష్ట్రాల్లో లేదు చాలా మంచి ప్రక్రియ మొదలైంది, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తరగతులకు సంబందించి ప్రత్యేకమైన ఆర్థిక మేళ్లు దీంతో జరగబోతాయి అని చెప్పి అన్నారు. అలాకాదంటే, ఈ జి.ఓ.ను పకడ్బందీగా అమలు చేయాలనే భావన మీలో వుంటే సలహాలు ఇవ్వండి. మంచి సలహాలు యివ్వండి. అది ఆచరణయోగ్యం అయితే దానివల్ల షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తరగతుల ప్రయోజనాలు ఇంకా పెరుగుతాయి అనుకుంటే , పరిపాలనాపరంగా ఎటువంటి ఇబ్బందులు లేకపోతే, తప్పనిసరిగా అటువంటి జి.ఓ.లు అమలుపరచడానికి, తీసుకురావడానికి మాకు ఏ విధమైన ఇబ్బంది వుండదు. తప్పనిసరిగా చేస్తాము అనే విషయాన్ని మనవి చేస్తూ, మీరు ఏమైనా వుంటే దయచేసి ఇప్పుడైనా చెప్పండి. ఇవాళ అవకాశం లేదనుకుంటే మీరు చెప్పిన మేరకు ఇవాళ ఒట్టి అనౌన్స్‌మెంటు అని చెప్పి అన్నారు.

మ. 12.50

ఇంకా పకడ్బందీగా, ఇంకా గట్టిగా అమలు చేయాలనే భావన మీకుంటే, మీరేవైనా సలహాలు ఇవ్వండి. అటువంటి మంచి సలహాలు అచరణ యోగ్యమైతే, వాటి వల్ల షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తరగతుల ప్రయోజనాలు ఇంకా పెరుగుతాయనుకుంటే. వాటివలన పాలనా పరమైన ఇబ్బందులు లేకపోతే, తప్పనిసరిగా అటువంటి జి.వోలను తీసుకురావడానికి, అమలు చేయడానికి మాకు ఏ విధమైన ఇబ్బంది వుండదు. కావున, తప్పనిసరిగా చేస్తామని మనివి చేస్తున్నాను. ఇంకా ఏవైనా సలహాలు వుంటే దయచేసి ఇప్పుడైనా చెప్పండి. ఈ రోజు మీకు అవకాశం లేదనుకుంటాను. ఎందుకంటే, ఈ రోజు ఒట్టి అనౌన్స్‌మెంట్స్ అన్నారు. ఇన్‌డైరెక్ట్‌గా మాకు పంపించేయండి. తప్పకుండా ప్రతి విషయంలో కూడా, మీరు చెప్పిన ప్రతి సూచన కూడా, చాలా సీరియస్‌గా తీసుకొని తప్పకుండా ఆచరణలో పెట్టడానికి శాయశక్తులా ప్రయత్నిస్తామని మనవి చేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: అధ్యక్షా, యస్.సి, యస్.టిల సబ్ ప్లాన్ అమలు తీరు ఏ విధంగా వుండాలనేదానిపైన. మన రాష్ట్రంలో చాలా రోజులుగా చర్చ జరుగుతుంది. ఈ సబ్ ప్లాన్ ఐడియా ఈ రోజుకీరోజు వచ్చింది కాదు. చాలా సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం, ప్లానింగ్ కమీషన్ ఇవిఅన్నీకూడా అట్టడుగు వర్గాలైనటువంటి యస్.సి, యస్.టి లకు, తప్పకుండా వారి expenditure as per polulation Ratio ప్రకారం కేటాయింపులు చేసి. అవి సక్రమంగా అమలు చేసే పద్ధతిలో యంత్రాంగాన్ని సిద్ధం చేసుకోవాలని. ఒక వ్యవస్థను స్థాపించాలని ప్లానింగ్ కమీషన్‌తో సహా guidelines వున్నాయి. కాని మన దగ్గర

ఎందుకు ఈ డిమాండ్ వస్తుందో ఆలోచన చేస్తే. సమాజంలోని అట్టడుగు వర్గాలు ఇప్పటికీ విద్యకు, వైద్యానికి, కనీస వసతులకు నోచుకోని వర్గాలకు చెందిన వారి సంక్షేమం పట్ల. ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిన అవసరం వుందని. రాజ్యాంగబద్దంగా చాలా స్పష్టంగా చెప్పబడింది. ఆవిధమైన కేటాయింపులు సరిగా జరగడంలేదు. జనాభా దామాషాకు అనుగుణంగా కేటాయింపులు జరగడం లేదు. ఒక వేళ కేటాయింపులలో చూపట్టినా, బడ్జెట్‌లో అవి ఖర్చు రావడం లేదు. ఎందుకంటే ఇది మన యొక్క అనుభవము. శాసన సభలో చాలా ఆర్భాటంగా మనం బడ్జెట్ ప్రవేశ పెడతాం. ఆర్భాటంగా ప్లాన్స్ తయారు చేసుకుంటాం. కాని ultimate గా ఖర్చు చేసేది చూస్తే దానికి దీనికి పొంతనుండదు. అ విధంగా కాకుండా ఖచ్చితంగా సబ్-ప్లాన్ వుంటే ఆ సబ్ ప్లాన్ ప్రకారం ఖర్చైతే, ఆ సబ్ ప్లాన్ సిస్టమేటిక్‌గా అన్నీ డిపార్ట్‌మెంట్‌లలో జరిగే వ్యవహారమేకాకుండా. స్వతహాగా సబ్-ప్లాన్ క్రింద నిధులు ఉన్నట్లైతే కచ్చితంగా ఖర్చు చేసే అవకాశం వుంటుంది. ఈ నాడు ఏమి జరుగుతుంది, మీకు బాగా తెలుసు, మేము కూడా అడ్మినిస్ట్రేషన్‌లో చూసినాము. ఎప్పుడైనా రిలీజ్, డబ్బులు వచ్చిన తరువాత వాటిని డబ్బులు కేటాయింపు ఒక ఎత్తైతే దాని ఖర్చు మరొక ఎత్తు. ఎక్కడ తక్కువ బడినా ఆర్థిక శాఖ వాళ్లు వెంటనే దెబ్బకొట్టేది వెల్‌ఫేర్ పైన. ఎందుకంటే నోరు లేని వాళ్లు, ఎవరూ అడగరు గనుక వెల్ఫేర్ శాఖకు రావలసిన రిలీజెస్‌కు కోతపెడతారు. మిరు ఎప్పుడైనా చూడండి. ముందు కేటాయింపులు అక్కడ ఆటోమెటిక్‌గా తగ్గిపోతాయి. దాంతో దాని ప్రభావం ఎంత తీవ్రంగా వుంటుందో గ్రౌండ్‌లో మనము ఆలోచన చేసుకోవాల. కనుకనే, ఈ వర్గాలకు చెందిన ప్రతినిధులందరూ సబ్-ప్లాన్ తప్పకుండా వుండాలి. దానిని రెవ్యూ చేసే మెకానిజం తప్పకుండా వుండాలని డిమాండ్ ఇంకా చాలా విధితంగా వస్తోంది. దానిని అర్థం చేసుకోవాలని మేము చెప్ప దలచుకున్నాము. ఒక్కసారి మీరు ఆలోచన చేయండి, ముఖ్యమంత్రిగారు చెపుతున్నారు, మేము కూడా చాలా చెప్పాము, ఇతరులు చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలైయింది, ఇప్పటికి కుడా యస్.సి, యస్.టి లలో మరియు బి.సి లలో విద్యా పరంగా చూస్తే, వీరిలో యస్.టిల పరిస్థితి ధారుణం. 60 నుండి 70 శాతం వరకు విద్యార్థులు ఇప్పటికీ పాఠశాల మానివేస్తున్నారు. కాలేజి విద్యాను చూస్తే ఎస్టీలు నాలుగు నుండి ఐదు శాతం మాత్రమే కనిస్తున్నారు. ఈ నాటికి యస్.సిలలో 46 శాతం మంది పిల్లలు పౌష్టిక ఆహారం అందని పరిస్థితిలో ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెపుతున్నారు. ఆ విధంగా మన అభివృద్ధి అద్దములో కనిపిస్తుంది. ఎన్నో స్కీములు పెట్టవచ్చు, గేదేలివ్వవచ్చు. అది ఇచ్చాము, ఇది ఇచ్చామని మీరు చెప్పవచ్చు మేము చెప్పవచ్చు. కాని what is the net results. సమస్య తీరుతున్నదా లేదా. ఫలితాలు వస్తున్నాయా లేదా అనే కోణంలో ప్రభుత్వం అలోచించాలని చెప్పదలచుకున్నాను. గనుక బడ్జెట్ కేటాయింపులు లేకుండా, ఆ పథకం, ఈ పథకం అని చెప్పినంతమాత్రాన వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయా? గనుక బడ్జెట్ కేటాయింపులు వుండాలి. పకడ్బందీగా అమలు చేసే యంత్రాంగం వుండాలి. దానిని రెవ్యూ చేసే యంత్రాంగం కూడా వుండాలి. లేకపోతే కేటాయింపులు ఇచ్చినా అవి సక్రమంగా ఖర్చు పెట్టనట్లైతే, ఆ డబ్బు ఎక్కడకు పోతుందో తెలియదు. డి.పి.యఫ్‌లో మిస్‌యూజ్ ఏ విధంగా జరిగిందో మనము చూసాము. గనుక కరెక్ట్‌గా నోడల్ ఏజన్సీస్ అన్నీ కూడా పకడ్బందీగా రెవ్యూ చేసుకోవడానికి సరైన యంత్రాంగం ఉండాలి. ఒక్కసారి గత మూడు సంవత్సరాల అనుభవమే చూస్తే, యాభై సంవత్సరాలది కాదు. ఈ మూడు సంవత్సరాలలో మనము ఇచ్చినటువంటి ప్లాన్ ప్రకారంగా, నాన్-ప్లాన్ ఎవరైనా ఖర్చు పెడతారు. ప్లాన్‌లో కేటాయింపులు 2004-05 సంవత్సరానికి రు.363 కోట్టు కేటాయింపులు చేస్తే, ఖర్చు చేసింది కేవలం రు.320 కోట్లు మాత్రమే మరియు 2005-06 సంవత్సరానికి కేటాయింపులు చూస్తే రు.373 కోట్లు మీరు ప్లాన్‌లో పెట్టినారు, కాని కేవలం రు.230 కోట్లు మాత్రమే ఖర్చు అయ్యింది.

డా.వై.యస్.రాజశేఖర్ రెడ్డి: అధ్యక్షా, ఫిగర్స్‌లోకి పోవాలనుకుంటే we will have a detailed discussion. నాకు అభ్యంతరం లేదు, ఎందుకంటే ఆయన 2004 నుంచి ఏదో చెపుతున్నారు. అంతకు ముందు కూడా జరిగిన విషయాలు అన్నీ కూడా discussion లోకి రావాల్సి వుంటుంది. Discussion అంటు వుంటే ఇంతకు ముందు ఏ విధంగా జరిగింది. ఈ ఈ మూడు సంవత్సరాలలో ఏ విధంగా జరిగింది అనే విషయాలన్నీ కూడా discussion చేసుకుందాము no problem. ప్లాన్‌లో ఉన్నదేమిటి? డైరెక్ట్‌గా రిఫ్లెక్ట్ అయినవేమిటి ? ఈ ఫిగర్స్‌లో డైరెక్ట్‌గా రిఫ్లెక్ అయినవి వున్నాయి, కానివి కూడా వున్నాయి. ఈ ఫిగర్స్ కూడా అప్ డేట్ చేసే కార్యక్రమం కూడా జరుగుతుంది. దీనికి సంబంధించి కూడా detailed dicsussions కి పోవాలనుకుంటే please allot time madam, we will have a detailed discussion on this.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: అధ్యక్షా, ఇక్కడ ఇచ్చిన ఫిగర్ నాయొక్క ఫిగర్స్ కాదండి, ఇదే శాసన సభలో మీ యొక్క మంత్రిగారు శ్రీ పిల్లి శభాష్ చంద్రభోస్, Minister for Social Welfare గారు ఒక ప్రశ్నకు సమాధానంగా ఇచ్చిన ఫిగర్స్‌నే నేను కోడ్ చేస్తున్నాను, ఎక్కడ నుంచి సంపాదించినవి కావు. నేను ఒక్కవిషయం చెప్పదలచుకున్నా ముఖ్యమంత్రి గారు ప్రతి విషయంలో ఒక విషయాన్ని ముందుకు తీసుకువస్తున్నారు. మీరు ఏమి చేసారు, మేమేమి చేసాము అది కాదు ఇక్కడ ప్రశ్న కొన్ని సందర్భాలలో మాకున్న పరిస్థితులను బట్టి ఆనాడు వున్న వనరులను బట్టి మేము చేసాము, దానికంటే మీరెంత పెంచారో అది చెప్పండి. ఆదాయం ఎప్పుడు నిలకడగా వుండదు ఎల్లప్పుడూ పెరుగుతూ వుంటుంది. ఆదాయం పెరిగినప్పుడు అట్టడుగున వున్నవారి కొరకు ముందు కేటాయింపు ఎక్కువ చేస్తారా? ఇతర వర్గాలకు ఎక్కువ చేస్తారా? దానికి సమాధానం చెప్పండి, నాకు కావలసింది అది, అది వదిలిపెట్టి మీరేం చేసారు మేమేం చేసాము అనడం సబబుకాదు. మీరు పెంచినదానిని నేను చూసాను 5 శాతం, 10 శాతం మీరు మాకంటే పెంచినారు, పెంచి మేము పెంచినాము కదా మీకంటే, మీరు ఏమి చేసినారప్పుడనిచెప్పి అనడం, ఇది ఎక్కడి న్యాయం. అక్కడ ప్రజలు తిండి లేక ఎన్నో ఇబ్బందులు పడుతుంటే, వాళ్లకు కావలసిన you do better than us మాకంటే మంచి పనులు చేయండి. మాకంటే improve చేసుకోండి, ఎక్కువ నిధులు కేటాయించండి, మంచి పేరు తెచ్చుకోండి, అంతేగాని మీరు చేయలేదు గనుక మేము చేయమని మీరు చెపితే, మేము కూడా చెపుతాము.

డా.వై.యస్.రాజశేఖర్ రెడ్డి: నా ఉద్దేశం అది కానేకాదు గౌడ్ గారు, నేను చెపుతున్నది ఏమిటంటే, if you want a detailed discussion on that going into the figurs, అంతేకాకుండా మరో మాట కూడా చెప్పాను, ఈ ఫిగర్స్ అప్ డేట్ చేసే కార్యక్రమం కూడా జరుగుతోంది. మేడం if you allot a time we will have a detailed discussion అంటున్నాను, చంద్రబాబు నాయుడు గారు మాటి మాటికి అంటూ వుంటారు, ఎదురు దాడి, ఎదురు దడి అని, ఇది ఎదురు దాడి కాదు ప్రక్క దాడి కాదు ఇది. ఉన్న విషయం చెపుతున్నా, ఎందుకంటే detailed లోకి పోదామనంటే if you want to go in to the detailed, we have detailed discussion మేడమ్ ను సమయం కేటాయించమని చెపుతున్నాను అంతేకాని మరో ఉద్దేశం కానే కాదు.

మేడం డెప్యూటీ స్పీకర్: ఇప్పుడు, Announcement మీద clarification అని చెప్పారు. మీరు చర్చ కావాలంటే అన్ని పార్టీల వాళ్లు ఒప్పుకుంటే O.K. ఇప్పుడు statestics అవి డీప్‌గా పోతే చర్చకు

ప్రభుత్వం సిద్ధంగా వుందని చెపుతున్నారు. మరి అందరు అన్ని పార్టీల వాళ్లు ఒప్పుకుంటే చర్చ లేదా clarification లేదా ఇప్పుడు announcement మీద clarification ఇంకా ఏదైనా సవరణలకు సూచనలు ఇవ్వమని కోరుతున్నారు.

మ.1.00

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అత్యంత పేద వర్గాలకు సంబంధించిన సమస్య ఇది. ఈ నిర్ణయం మూలంగా మనం నోడల్ ఏజెన్సీ ఇచ్చేసి, as per population .........

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : దానికే సూచనలు, సవరణలు చెప్పమన్నది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : వారి జీవితాల్లో మార్పులు తీసుకొని రావడానికి చాలా అవకాశం ఉంది. అటువంటి ముఖ్యమైన సబ్జెక్టు మంత్రిగారి కంట్రోల్‌లో లేదు. వారు చెపుతున్నారు, మేము చెపుతున్నాము, అల్టిమేట్‌గా what is the result ? కాబట్టి మానవీయ కోణంలో ఆలోచించమని రెక్వెస్టు చేస్తున్నాను. గతంలో మనం చూశాం, కేవలం పేపర్ల మీదనే అన్నీ ఉంటున్నాయి, కాని ఒక్కటి కూడా జరగడం లేదు. ఆ విషయాన్ని ముఖ్యమంత్రిగారు చూశారు, మేము చూశాం...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మంచి ఫలితాలు వచ్చే దానికి ఎట్లా చేస్తే వస్తాయో సూచన చేయండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : నేను అదే ప్రయత్నం చేస్తున్నానమ్మా ! Centrally sponsorned schems రోజు రోజుకి తగ్గిపోతున్నాయి. ఆ స్కీమ్స్‌కు రావలసినంత సొమ్ము రావడం లేదు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఇంకా తగ్గిపోయాయి. ఈ విషయంలో మీరు కేంద్ర ప్రభుత్వం ఎంత ఒత్తిడి తీసుకుని రావాలో అంత ఒత్తిడి తీసుకుని రావడం లేదు. మీరు గట్టిగా చేయడం లేదని నేను గట్టిగా చెప్పదలచుకున్నాను. You take it whatever you want - అందుకే Centrally sponsored schemes తగ్గిపోవడం, వాటికి రావలసిన డబ్బు రాకపోవడం జరుగుతోంది. దాంతో ఇబ్బందులు వస్తున్నాయి. స్టేట్ బడ్జెట్‌లో కూడా కేటాయింపులు తగ్గిపోతున్నాయి. ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ. 860 కోట్లు చూపించి, రూ. 320 కోట్లు ఇస్తే ఎట్లాగండీ? ఏమి కావాలండీ పేద వర్గాలు? బడ్జెట్‌లో బ్రహ్మాండంగా ఫిగర్ చూపిస్తున్నారు. తీరా రిలీజెస్ దగ్గరకు వచ్చేసరికి కోత విధిస్తున్నారు. అందుకే నోడల్ ఏజెన్సీ పెట్టి, as per their population బడ్జెట్ కేటాయించండి. వాళ్లు ఒక్క పైస కూడా ఎక్కువ అడగడం లేదు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలు 25 శాతం ఉన్నారు. కాబట్టి ఆ పాప్యులేషన్ ప్రకారం ఏవయితే కేటాయింపులు ఉన్నాయో, వాటిని ఈ నోడల్ ఏజెన్సీకి ఆటోమేటిక్‌గా ఇచ్చేయండి. కాని మీరు నోడల్ ఏజెన్సీ ఇచ్చేసి, దానికి ఎటువంటి ఫైనాన్షియల్ పవర్స్ ఇవ్వకపోతే ఏమి లాభముండీ? మీరు ఏదో ఒక కమిటీ వేస్తామంటారు. సి.ఎం.కి మించిన వ్యక్తి ఈ సిస్టమ్‌లో ఎవరు ఉంటారండీ? సి.ఎం. నాయకత్వంలో మీరొక ఒక కమిటీని వేస్తామని చెప్పినా ఉపయోగం ఉండదు. ఎందుకంటే, వారు అనేక కమిటీలకు ఛైర్మన్‌గా ఉంటారు. కాబట్టి వారికి వీలుపడదు. కాబట్టి నోడల్ ఏజెన్సీకే స్టాటిట్యూరీ పవర్స్ ఇవ్వండి. వారు తమ బడ్జెట్‌ను రీఅప్రాప్రియేట్ చేసుకునే అవకాశం కల్పించండి. ఒకవేళ ఏ డిపార్టుమెంట్ అయినా ఖర్చు పెట్టకుండా పోతే, ఆ డిపార్టుమెంట్‌ను నిలదీసే అధికారం ఇవ్వండి. మనకు తెలియనది ఏమీ లేదు. 31 మార్చి ముందు ఏమి జరుగుతుందో మనకు తెలుసు. ఫైనాన్స్ డిపార్టుమెంట్ చివరి, పది, ఇరవై రోజుల ముందు బడ్జెట్ రిలీజ్ చేస్తారు. ఆ డబ్బులు ఖర్చు కావు. దాంతో బడ్జెట్

కేటాయింపు ల్యాప్స్ అయిపోతుంది. దాన్ని తరువాతి సంవత్సరంలో ఖర్చు పెట్టే అవకాశం ఉండదు. ఈ తమాషాలన్నీ మనం ఎన్ని చూడలేదండీ? మీరు అధికారంలో ఉన్నా, మేము అధికారంలో ఉన్నా జరిగేది ఇదే. దాని కోసం మనం ఏ చెక్ పెట్టాలా, ఏ విధంగా ఈ పేద వర్గాలకు డబ్బు కేటాయించి, ఆ డబ్బు సక్రమంగా ఖర్చు పెట్టాలన్నదే కదా ఈ తాపత్రయం అంతా. ఆ విధంగా కాగితాల మీద ఒకటి, ప్రాక్టికల్‌గా జరిగేది ఒకటి. కాబట్టి ప్రాక్టికల్‌గా కరెక్టుగా జరగాలంటే, కంప్లసరీగా ఈ ఏజెన్సీకి పవర్స్ ఇవ్వాలి. రీఅప్రాప్రియేషన్ పవర్స్ ఇవ్వాలి. ఒకవేళ ఖర్చు కాని బడ్జెట్ కేటాయింపు ఉంటే, ఆ బడ్జెట్‌ను, in addition to the regular budget, రీఅప్రాప్రియేట్ చేసుకునే అధికారం ఇవ్వండి. ఈ విధమైన అధికారాలు ఇస్తే, నోడల్ ఏజెన్సీకి ఒక అర్థం ఉంటుంది. లేకపోతే వట్టి కాగితాలకే మన ఉపన్యాసాలన్నీ పరిమితమవుతాయి. అల్టిమేట్‌గా వాళ్ల పరిస్థితి అదే విధంగా ఉంటుంది. ఎటువంటి మార్పు ఉండదు. ఇప్పటికీ ఏజెన్సీ ప్రాంతాల్లో.......... మళ్లీ నేను ఏదైనా మాట్లాడితే, ఎన్నడో నేను ఏదో ఒక హాస్టల్‌లో పడుకుని, మాకు ఉపన్యాసాలిస్తున్నాడు అని చెపుతారు అధ్యక్షా. ఆ విధంగా ఎదురు దాడిచేయవచ్చు. మేము సరిగా చేసుకోకపోయి ఉండొచ్చు. ఈనాడు ప్రజలు మా మాటల్ని నమ్మలేదు, మీ మాటల్ని నమ్మారు, మిమ్మల్ని గెలిపించినారు, మమ్మల్ని ఓడగొట్టినారు. మరి గెలిచిన వాళ్లు మా కంటే బాగా చేయాలనా, లేకపోతే worst గా చేస్తారా? కనుక ఆ విషయం కూడా ఆలోచన చేయండి. నేను ఇదే ముఖ్యమంత్రికి గతంలో చెప్పాను, ఇప్పుడు కూడా చెపుతున్నాను. ఆయన ఇప్పుడు కూడా సభలో ఉన్నారు. అయ్యా ! మీరు రోజూ ఎన్నో జిల్లాలు తిరుగుతున్నారు. పక్కనే అయిదు నిమిషాల్లో వెళ్లి రావొచ్చు. మీరు ఒకసారి వెళ్లిరండి. మీరు నింబోలిఅడ్డలో ఉన్న హాస్టల్‌లో 400 మంది విద్యార్థుల పరిస్థితి చూసి రండి. ఒకవేళ మీరు satisfy అయితే, నేను ఈ సభలో సిగ్గుతో తలదించుకుని ఉంటాను. మళ్లీ వెల్ఫేర్ గురించి ఒక్క మాట కూడ ఇక మాట్లాడను. ఎస్సీ, ఎస్టీలకు చెందిన పి.జి. స్టూడెంట్స్ పశువుల కంటే దారుణంగా అక్కడ నివశిస్తున్నారు. వారికి ఏదో కొంత సహాయం దొరికేటట్లు ఏర్పాటు చేయమని మేము కోరితే, మేమేదో ప్రతి దానికి ఉపన్యాసాలు ఇస్తున్నామంటారు. మీరూ మాట్లాడక, మేము మాట్లాడకపోతే ఈ యొక్క విషయాలు ఎట్లా తెలుస్తాయి? నేను ముఖ్యమంత్రిగారిని, ప్రభుత్వాన్ని అడుగుతున్నాను-- మనకు ఈనాడు ఉన్న సిస్టమ్‌లో, స్టాటిట్యూరీ పవర్స్ వారికి ఇవ్వండి, రీఅప్రాప్రియేషన్ చేసే అధికారం ఇవ్వండి. ఒకవేళ unspent amount ఉంటే, దాన్ని ఖర్చు పెట్టే పద్ధతిలో మీరు కొన్ని మార్పులు తీసుకుని వస్తూ జి.ఓ.లు తీసుకుని రండి. తీసుకుని వస్తే దానికి ఉపయోగం ఉంటుంది. మనది వెల్ఫేర్ స్టేట్ అండీ. It is not a Police Raj. విషయాన్ని మరచిపోవద్దు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ఏరియాల్లో కూడా కంప్లసరీగా ఈ మార్పులు తీసుకుని రావాలని కోరుతున్నాను. అదే విధంగా ఇతర బలహీన వర్గాలు, మైనార్టీలకు సంబంధించి బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. కేటాయించిన నిధులు సరైన విధంగా ఖర్చు అయ్యేటట్లు చూడండి. ఇంతకు ముందు డబ్బులు లేనినాడు మీరు, మేము ఎన్ని ఉపన్యాసాలు చేసినా, నడిచిపోయింది. కాని ఈనాడు దేశంలో, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతున్న పరిస్థితుల్లో, 9 శాతం గ్రోత్‌రేటు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న పరిస్థితుల్లో ఈనాడు కోట్లాది రూపాయలు ఆర్థిక వనరులు వస్తున్న సమయంలో కూడా, మీరు కనీసం వాళ్లకు తిండి, బట్ట ఇవ్వకపోతే జాతి క్షమించదు. మీరు ఈనాడు చెపుతున్నారు 70 లక్షల ఇళ్లు కట్టించామని. 50 శాతం ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వాలని జి. Are you following it? ఆ జి.ఓ.ను టేబుల్ మీద పెట్టమనండి. మేము కూడా ఏదో రకంగా expenditure చేశామనే పద్ధతిలో మాట్లాడవద్దు. సమయం ఇంకా మించిపోకముందే మనమందరం కళ్లు తెరవాలని నేను చెప్పదలచుకున్నాను ఈనాడు. ఈనాడు ధనిక పేద వర్గాల మధ్య గ్యాప్ విపరీతంగా పెరిగిపోతున్నది. అది మంచి పద్ధతి కాదు. అల్టిమేట్‌గా, అంబేద్కర్ చెప్పినట్లుగా వ్యవస్థ మీదే నమ్మకం పోయినట్టయితే, ఆ యొక్క పేద వర్గాలు తిరుగుబాటు చేసి మీ యొక్క సౌధాలను కూల్చివేసే పరిస్థితి వస్తుంది. ఆ పరిస్థితి రాకుండానే కాస్త జాగ్రత్త పడి, ఇప్పటికైనా సరిచేసే ప్రయత్నం

చేయమని చెపుతున్నాను.  అంతేతప్ప, మసిపూసి మారేడుకాయ చేసే విధంగా కాగితాలకే పరిమితం చేయవద్దు. Let it be a practical thing. కంప్లసరీగా ఇది అయ్యేటట్లు మీరు చర్యలు తీసుకోవాలి. ఆ మేరకు మీరు మార్పులు తీసుకొని రావాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

శ్రీ ఇ. రాజేందర్ : అధ్యక్షా, నాకు పెద్దగా అనుభవం లేదు.  కాబట్టి నేను దీన్ని డిబేట్‌గా కన్‌వర్ట్ చేయడానికి ప్రయత్నం చేయను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : డిబేట్ కాదు, సూచనలు, సిఫార్సులు చేయండి.

శ్రీ ఇ. రాజేందర్ : కొంత చరిత్ర చెప్పకపోతే, దీని సీరియస్‌నెస్ అర్థం కాదు.  కాబట్టి అయిదు నిమిషాల్లో పూర్తి చేస్తాను.  స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాల అయిన తర్వాత కూడా ఇటువంటి వాటి మీద చర్చించుకునే ఆస్కారం కల్గడం దురదృష్టకరం.  ఎందుకంటే రాజ్యాంగానికి బద్దులమై పాలించే వాళ్లం మనం. అంబేద్కర్ చెప్పినట్లుగా development with equal distribution అని చెప్పుకుంటున్నప్పటికీ, ఆచరణలో అమలు కావడం లేదు కాబట్టే ఈనాడు ఈ విషయాన్ని మనం చర్చించుకుంటున్నాం.  సరే ఎవరు ఏమి చేస్తున్నారో చెప్పలేను కాని, ఒకటి మాత్రం సత్యం.  గత ప్రభుత్వం చేసిన విధానాలన్నీ కూడా ప్రజల చేత అసహ్యంచుకోబడ్డాయి కాబట్టే , వాటి నుండి గుణపాఠాలు నేర్చుకుంటేనే నాలుగు కాలాల పాటు ఉంటామనే భావన వాళ్లకు ఉంది కాబట్టే ఇవన్నీ మాట్లాడుతున్నారని నేను భావిస్తున్నాను.  నేను అందుకే కోరుతున్నాను సంఖ్య కాదు కావల్సింది.  అలాగే వాళ్లు ఎంత కేటాయించారు, మీరెంత కేటాయించారు అని comparative statement కాదు కావల్సింది.  ఈనాడు ప్రైమ్ మినిస్టర్ కాని,ఛీఫ్ మినిస్టర్ గాని, అందరూ మాట్లాడుకుంటున్నాము-- శాస్త్ర సాంకేతిక ఫలాలు, అభివృద్ధి ఫలాలు అశేష ప్రజానీకానికి అందుబాటులోకి రావడం లేదు అని.  మన పాలసీలు కూడా అట్లాగే రిఫ్లెక్ట్ అవుతున్నాయి.  మనం గ్రామాల్లో చూస్తున్నాము. ఈవేళ ముఖ్యమంత్రిగారే చెపుతున్నారు 75 రూ.లు ఉన్న పింఛను రూ.200 లకు పెంచామని. గతం కంటే సంఖ్య కూడా పెంచామని.  ఒకనాడు గ్రామాల్లో ప్రభుత్వం మీద ఆధారపడే వారి సంఖ్య తక్కువగా ఉండేది.
మ.1.10

కాని ఈవాళ ప్రభుత్వ సహాయం లేకుండా బ్రతకలేము అనే వారి శాతం పెరిగింది.  అంటే మనం ఈ 60 సంవత్సరాల కాలంలో బాగు పడ్డట్లా లేక బ్రతికి చెడ్డట్లా అనేది ఆలోచిస్తే, వీటి అన్నిటికీ ఆన్సర్స్ దొరికే అవకాశం వుంటుంది.  మేము గతంలో వెల్ఫేర్ హాస్టల్స్‌లో వుండే వారము.  ఆ రోజులలో మాకు నెలకు రు.40 కాని, రు.80 కాని ఎంత వచ్చినా, నెలకు రు.40 వచ్చినపుడు ఎంత మంచి భోజనం చేసామో అటువంటి మంచి భోజనం ఇప్పుడు తినలేకపోతున్నాము.  మేము చదువుకునే రోజులలో పాకెట్ మనీ వచ్చేది.  ఈ రోజు విశ్వ విద్యాలయాలలో కూడా 20 రోజులకు కూడా సరిపోని పరిస్థితి వచ్చింది.

అందుకని ప్రభుత్వం కాకి లెక్కలు చెప్పకుండా, ఆచరణ యోగ్యంగా, ఏ నిర్ణయాలు తీసుకుంటే బాగుపడతామో ఆలోచించి, ప్రాక్టికల్‌గా ఆచరణలో అమలయ్యే విధంగా వుంటే బాగుంటుంది.  ఈవాళ ఒకటే గొడుగు క్రిందకు వస్తే బాగుంటుందని మనవి చేసాను.  నిజాయితీగా చేయడానికి ప్రయత్నిస్తున్నాము కాబట్టి నిజాయితీగా అమలు చేయడానికి ఏ పద్ధతి బాగుంటుందో, ఆ పద్ధతి అడాప్ట్ చేసుకుని 5 శాతం కాని, 16 శాతం కాని, ఒకే గొడుగు క్రిందకు తీసుకొచ్చి ఖర్చు చేసినట్లయితే బాగుంటుంది.

ఇప్పటికే సమాజం రెండు వర్గాలుగా చీలిపోయింది. ఒక వర్గానికి అన్నీ అనుభవించే విధానం వుండగా, ఇంకొక వర్గానికి తినడానికి తిండి లేదు, వుండడానికి ఇల్లు లేదు, కట్టుకోడానికి బట్టలేదు. ఈ రోజు ప్రైవెటైజేషన్ కాన్సెప్ట్ వచ్చిన తరువాత, privatization leads to concentrated economy and concentrated economy leads to poverty. ఉన్న వారు మరింత ధనవంతులై ఒకే జనరేషన్‌లో కోటీశ్వరులైపోతున్నారు. మరొక వర్గం వారు వారి కనీస అవసరాలు తీరకుండా వున్న పరిస్థితిని మనం చూస్తున్నాము. అట్టడుగు వర్గాల వారి కోసం నిర్ణయం తీసుకుంటున్నాము కాబట్టి 60 సంవత్సరాల చరిత్ర మన కళ్ల ముందు కనపడుతోంది కాబట్టి అణగారిన వర్గాలకు అన్యాయం జరిగింది కాబట్టి, వారి విషయమై మనం నిర్మాణాత్మకంగా, ఆచరణాత్మకంగా ఆలోచించాలి.

ఈ రోజు మనం ఎ, బి, సి, డి, ల వర్గీకరణకు పోరాటం చేస్తున్నాము. కొన్ని కులాల వారు తమకింకా న్యాయం జరగలేదని, రిజర్వేషన్ కావాలని పోరాడుతున్నారు. అంబేద్కర్ గారు చెప్పినట్లుగా, ఆ రోజు 10 సంవత్సరాల కాలంలోనో, 20 సంవత్సరాల కాలంలోనో ఈ మొత్తం వ్యవస్థ ఈక్వల్ అవుతుందని భావించారు. కాని కాలేదు. రాజ్యాంగం తప్పు కాదు, రాజ్యాంగం అమలులోనే లోపం వుంది కాబట్టి దయచేసి ఈ ప్రభుత్వమైనా ఈ వర్గాలకు న్యాయం చేయాలి.

మీరు ఇందిరమ్మ రాజ్యమని చెబుతున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో నాకు తెలిసి ఎకనామికల్ ఎజండా వుండేది. 1975 వరకూ ల్యాండ్ డిస్ట్రిబ్యూషన్ కాని, రాజభరణాల రద్దు కాని ఇండస్ట్రీస్ తేవడం కాని, ఇటువంటి ఘనత మీకు వుంది కాబట్టి మళ్లీ పరిస్థితి మారుతోంది కాబట్టి, సంపద కొద్ది మంది చేతులలోకి పోతోంది కాబట్టి, ఆ కాన్సెప్ట్ ముప్పు తెస్తోంది కాబట్టి అణగారిన వర్గాల వారి ఆర్థిక పరిస్థితి మెరుగు పడాలని, ఆ వర్గాల వారు ముందుకు పోవాలని ఎక్కడో అక్కడ ఒక చెక్ పాయింట్ పెట్టి బడ్జెట్ అలొకేషన్స్ చేసి, వారి పరిస్థితిని మెరుగు పరచవలసిన బాధ్యత మన పైన వుంది కాబట్టి, ఆ వైపుగా ఆలోచించి చర్యలు చేపట్టాలని తమరి ద్వారా కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ దారా సాంబయ్య (సంతనూతలపాడు): అధ్యక్షా, మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1977-79 మధ్య కాలంలో జనతా పార్టీ పరిపాలించింది, మధ్యలో 6 సంవత్సరాల పాటు వాజ్‌పాయ్ గారు పరిపాలించారు. ఎవరూ కూడా ఈ స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ గురించి కాని, ట్రైబల్ సబ్ ప్లాన్ గురించి కాని, ఎస్‌సి/ఎస్‌టి సంక్షేమం గురించి కాని ఆలోచించిన వారు లేరు. ఇందిరాగాంధీ గారు 3వ సారి ప్రధానమంత్రి అయినపుడు 1980లో బాక్‌వర్డ్ క్లాసెస్ మినిస్టర్స్ కాన్ఫరెన్స్ ఒకటి ఢిల్లీలో పెట్టి ఒకటే ఒకటి సింగిల్ పాయింట్ అజండా ఇచ్చారు. S.C./S.T welfare shall be the highest priority of every State Government. అని డిక్లేర్ చేయడం జరిగింది.

ఆ మీటింగ్ తరువాత, ఇందిరాగాంధీగారు ప్లానింగ్ కమిషన్ సభ్యులుగా మన్‌మోహన్ సింగ్‌గారు వుంటే, స్పెషల్ కంపోనెంట్ ప్లాన్‌ను ప్రవేశపెట్టి, ఎస్‌సి/ ఎస్‌టి జనాభా ప్రాతిపదికగా వారికి ఎంత నిధి కేటాయించాలో ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో నిధులను కేటాయించి, ఖర్చు చేయాలని చెప్పి మొట్టమొదటిసారిగా ఎస్‌సి, ఎస్‌టి సంక్షేమానికి నాంది ప్రస్తావన పలికింది కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరాగాంధీ గారి ఆధ్వర్యంలోనని ప్రతివారూ గుర్తుంచుకోవాలి.

వారికి ముందర కాని, తరువాత కాని పరిపాలించిన ప్రభుత్వాలు ఎవరూ కూడా దీని గురించి ఆలోచించలేదు. మొట్టమొదట ఇందిరాగాంధీ గారే ఆలోచించారు. రాజ్యాంగంలో మౌలిక సూత్రాలలో ప్రీయామబుల్‌ను ఎస్‌సి/ఎస్‌టిల కోసం, అణగారిన వర్గాల వారి కోసం ఇందిరాగాంధీ గారు మార్చారు. ప్రీయామబుల్‌లో India is a Sovereign, Democratic republic అని వుండేది మొదట. ఇందిరాగాంధీ గారు ప్రధానమంత్రి అయిన తరువాత India is a Sovereign, Socialist, Secular, Democratic republic అని ' సోషలిస్ట్, సెక్యులర్ ' అనే రెండు పదాలను రాజ్యాంగంలోని ప్రియామబుల్‌లో చేర్చారు. రాజభరణాల రద్దు గురించి కాని, ఈ వర్గాల వారి అభివృద్ధి గురించి కాని మొదట ఆలోచించింది ఎవరు ?

దళితులు, ఆదివాసీల సంక్షేమం గురించి తాను ఎక్కడకు వెళ్లినా సరే, టూర్‌కు వెళితే వారితో కలసి మెలసి వుంటూ, చివరకు చనిపోయేముందు కాలంలో కూడా ఒరిస్సాకు వెళ్లి ఆదివాసీలను కలసి వచ్చారు. ఈ వర్గాల వారికి ఆమె ఏమి చేసారో జాతికి తెలుసు. అందువల్ల ఇందిరమ్మ పేరు మీద మా ప్రభుత్వం కొన్ని పథకాలను ఏర్పాటు చేసింది. సోషలిస్టు సమాజాన్ని తీసుకురావాలనుకుంటే, అణగారిన వర్గాలను ఆర్థికంగా పైకి తీసుకురావాలని అనుకుంది. అందుకే ఈ కంపోనెంట్ ప్లాన్‌ను ఏర్పాటు చేసారు. ఈ స్పెషల్ కంపోనెంట్ ప్లాన్ గురించి కాని ట్రైబల్ సబ్ ప్లాన్ గురించి కాని చాలా మంది సోదరులకే కాదు, జాయింట్ కలెక్టర్లకు, కలెక్టర్లకూ తెలియదు. జనాభా మొత్తంలో 25 శాతం వున్న ఎస్‌సి/ఎస్‌టి లకోసం వున్న స్పెషల్ కంపోనెంట్ ప్లాన్, ట్రైబల్ సబ్ ప్లాన్ గురించి తెలుసుకుంటేనే అధికారులు కాని, నాయకులు కాని వారి సంక్షేమం గురించి పాటు పడగలరు. మనకు 6వ పంచవర్ష ప్రణాళిక నుంచి స్పెషల్ కంపోనెంట్ ప్లాన్, ట్రైబల్ సబ్ ప్లాన్ మొదలైంది. ప్రతి సంవత్సరమూ కూడా 5 సంవత్సరాల పాటు సెంటర్ నుంచి సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్, స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ అని కొంత బడ్జెట్ కేటాయిస్తారు.

కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే స్పెషల్ కంపోనెంట్ ప్లాన్, ట్రైబల్ సబ్ ప్లాన్‌ను పూర్తిగా ఖర్చు పెడితేనే స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ అందుతుంది. అయితే గత ప్రభుత్వాల కాలంలో, ముఖ్యంగా తెలుగుదేశం ప్రభుత్వంలో 10 సంవత్సరాలూ కూడా సంవత్సరానికి యావరేజ్‌న 600 కోట్లు చొప్పున సుమారు రు.6000 కోట్లు ఇతరత్రా మళ్లించడం కాని, ఖర్చు పెట్టకుండా వుండడం కాని జరిగింది. ఇక్కడకు వచ్చేసరికి ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నేను, కోనేరు రంగారావు గారు, ఇతర ఎం ఎల్ ఎ లతో 2005లో ముఖ్యమంత్రి గారిని కలసి జనాభా ప్రాతిపదికన వారికి బడ్జెట్‌లో నిధులను బడ్జెట్‌లో కేటాయించాలని అడిగినపుడు 7-11-2005 నాడు ముఖ్యమంత్రి గారు ఒక జి.ఒ. ఇచ్చారు.

ఆ జి.ఒ. ప్రకారంగా బడ్జెట్‌లో జనాభా ప్రాతిపాదికన నిధులను కేటాయించడం ప్రారంభమైంది. ఇప్పుడు నోడల్ ఏజన్సీ అని గగ్గోలు పెడుతున్న నాయకులు, వారు పరిపాలించిన కాలంలో నోడల్ ఏజన్సీ గురించి ఆలోచించ లేదు. జిల్లా స్థాయిలో ఏమి జరుగుతుంది, రాష్ట్ర స్థాయిలో ఏమి జరుగుతుంది, ఈ ఫండ్స్‌కు బడ్జెట్‌లో అకౌంట్ నెంబర్ వుందా లేదా అనేది చూడాలి. ఈ ఫండ్స్‌ను ఇతరత్రా డైవర్ట్ చేస్తున్నారు.
మ.1.20

హెలీ ప్యాడ్ కట్టడానికి ముఖ్యమంత్రులు ప్రధాన మంత్రులు వస్తే వేదికలు ఏర్పాటు చేయడానికి ఎమ్.ఎల్.ఏ., ఎమ్.ఎల్‌సి. గ్రాంట్‌లకు ఎస్.సి. ఎస్.టి. సబ్ ప్లాన్‌లో ఉన్న డబ్బంతా కూడా ఇతరత్రాగా డైవర్ట్

చేస్తున్నారు. ఎస్.సి. ఎస్.టి. సంక్షేమానికి గండి కొట్టారు. ఇందిరమ్మ బాటలో నడుస్తున్న ఈ ప్రభుత్వం, రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో నోడల్ఏజన్సీని ఏర్పాటు చేస్తూ మొట్టమొదట 2005 లో, జనాభా ప్రకారం ఈ జీ.ఓ.ని తీసుకు వచ్చారు. ఇది చాలా మంచి జి.ఓ. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, ఈ వర్గాల వారి గురించి ఇంత మంచి జీ.ఓ. ఏ ప్రభుత్వాలు తీసుకోలేదు. ఎస్.సి. లకు ఒక జీ.ఓ., ఎస్.టి. లకు ఒక జీ.ఓ. సంబంధిత మంత్రులు ఛైర్మన్స్‌గా, జీ.ఓ.లో పేర్కొన్న అధికారులు సభ్యులుగా ఉన్నారు. జీ.ఓ.789 ఎస్.సి. లకు, జి.ఓ. 796 ఎస్.టి.లకు బడ్జెటు నెంబర్లు ఇవ్వడం వల్ల, రేపు బడ్జెటు ప్రతిపాదనలు చేసేప్పుడు ఈ వర్గాలకు జనాభా ప్రకారం డబ్బు అంతా ఈ నెంబరు అకౌంట్స్‌లోకి వస్తుంది. ఈ నోడల్ ఏజన్సీ దీన్ని మానీటర్ చేస్తుంది. తప్పనిసరిగా ప్రతి పైసా నోడల్ ఏజన్సీ వీరి సంక్షేమానికి ఖర్చు చేసేట్లు చేస్తుంది. మేము మహారాష్ట్ర వెళ్లి వచ్చాము. దీనికి సంబంధించి అక్కడేమి జరుగుతుందో తెలుసుకొన్నాము. కర్నాటక, కేరళ రాష్ట్రాల నుండి సమాచారం తెప్పించుకొన్నాము. ఎక్కడేమి జరుగుతోందో పరిశీలించి, ఇక్కడ అంతకంటే బాగా చేయాలని ఈ ప్రభుత్వం తీసుకువచ్చింది. ఎస్.సి. ఎస్.టి. లకు రెండు నోడల్ ఏజన్సీలను ఏర్పాటు చేసింది. ఏ ప్రభుత్వం ఉన్నా ఈ నెంబరు అకౌంట్‌లోకి డబ్బు చేరుతాయి. వారి సంక్షేమానికి ఇప్పుడు మన వారు 42 శాఖల్లో గుర్తించారు. ఆ 42 శాఖలుగానీ లేకపోతే ఎస్.సి. లోకేషన్స్‌లో ఉండే రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ, రూరల్ ఎలక్ట్రిఫికేషన్, మంచి నీరు ఇంకేమైనా సరే వారి సంక్షేమానికి ఈ డబ్బు ఖర్చు చేస్తారు. పాఠశాలలు, కళాశాలలు, టెక్నికల్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు వంటివి స్థాపించడానికిఈ డబ్బు వినియోగిస్తారు. ప్లానింగ్ కమీషన్ గైడ్‌లైన్స్ ఏమంటే, this is neither divertable nor lapsable. This money will not lapse. ఈ మనీ ఉంటుంది కాబట్టి ప్రత్యేకంగా దీన్ని ఈ వర్గాలకే ఖర్చు చేయాలి. కాబట్టి, ఈ వర్గాలకు సంబందించి రెండు అకౌంట్ నెంబర్లు ఇచ్చారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ వర్గాల సంక్షేమాన్ని నిజాయితీగా ఆలోచించి జి.ఓ. ఇస్యూ చేసింది. కాబట్టి వీరి సంక్షేమం ఇంతకు ముందు జరిగిన దాని కంటే ఇందిరమ్మ ఆదర్శం ప్రకారం, ఇందిరాగాంధీ ఏదైతే కోరుకొందో 'శ్రేయోరాజ్యం సంక్షేమ రాజ్యం' ఈ ప్రభుత్వం ద్వారానే వస్తుందని మనవి చేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :అధ్యక్షా, ఇక్కడ చర్చ ప్రారంభించిన రోజే జి.ఓ.లు తెచ్చారు. అలా కాకుండా సభని విశ్వాసంలోకి తీసుకొని జి.ఓ. తెచ్చి ఉంటే బాగుండేది. అలా కాకుండా జి.ఓ. వచ్చిందంటే, సభమీద మీకు ఎంత విశ్వాసం ఉందో అర్థమౌతోంది. సాంబయ్య గారు చాలా విషయాలు చెప్పారు. ఇంతకు ముందే నోడల్ ఏజన్సీ ఉంటే ఇప్పుడు తేవాల్సిన అవసరం లేదు కదా. ఇంతకు ముందు లేదన్న మాట నిజమే. 1999 సంవత్సరం నుండి 2006 వరకు సుమారు 13 వేల కోట్లు కేటాయిస్తే, ఆరు వేల కోట్ల డైవర్ట్ అయిన విషయం అందరికి తెలుసు. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత, 2004-06 సంవత్సరాల్లో సుమారు రూ.1800కోట్లు డైవర్ట్ అయ్యాయి. ఇవన్నీ నేను చెప్పేవి కావు. ఎకనామిక్ సర్వేలో వచ్చాయి. చూడండి. ముఖ్యమంత్రి గారు స్వయంగా మహారాష్ట్ర తరహాలో నోడల్ ఏజన్సీ ఇస్తున్నామని ఈ సభలో పదే పదే చెప్పిన రికార్డ్స్ మన దగ్గర ఉన్నాయి. కానీ ఇది మహారాష్ట్ర తరహాలో లేదు. ప్లానింగ్ చేసుకోడానికి నోడల్ ఏజన్సీకి అధికారం ఉండాలి. సబ్ ప్లాన్ నిధులన్ని ఒకే పూల్ క్రిందకు రావాలి. వాటిని ఖర్చు చేసి ప్రత్యేకమైన అధికారాలు ఇచ్చి ఉన్నారు. రీ అప్రాప్రియేట్ చేసిన తరువాత వాటిని ఎట్లా ఉపయోగించుకోవాలి. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి దాకా ప్రత్యేక ఏజన్సీ ఉండాలి. మహారాష్ట్ర తరహా అంటే ఇది. మహారాష్ట్ర తరహాని, ఆంధ్రప్రదేశ్ తరహాలో తయారు చేస్తే ఏమి ఉపయోగమని ప్రశ్నిస్తున్నాను. సబ్ ప్లాన్ నిధులు పూల్ అప్ చేయడానికి అవకాశం ఇవ్వండి. ఇవి ప్రధానమైనవి కదా. ఇవి లేకుండా ఉంటే ఉపయోగం ఏమి ఉంటుంది. మీ జీ.ఓ. అన్ని పళ్లు రాలిపోయిన వాడి నోట్లో కందులు పోసి నమలమన్నట్లు ఉంది. ఇది మంచి జీ.ఓ. దీన్ని

ఆహ్వానిద్దాము. కానీ దీని పరిస్థితిని కూడా ఆలోచించమని చెపుతున్నాను. మహారాష్ట్రలో వారు ఇచ్చే రెగ్యులర్ అమౌంట్ కాకుండా, 70 వేల నుండి లక్ష రూపాయలు అక్కడ నుండి వస్తున్నాయి. సపరేట్ మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి. వారి బ్రతుకు, జీవన విధానం మారడం కోసం ఈ డబ్బుని ఖర్చు చేసే పరిస్థితి ఉంది. మహారాష్ట్ర తరహాలో ముఖ్యమంత్రి గారు ప్రకటించినా ఇటువంటివి లేకుండా పోతున్నాయి. వివిధ జిల్లాల నుండి, వేలాది మంది దళితులు హైదరాబాద్‌కి వచ్చి ఏమి చెపుతారా అని ఆత్రుతతో ఉన్నారు. జీ.ఓ. మంచిదే.. దాని దీని ఉపయోగం గురించి ఆలోచించాలని ముఖ్యమంత్రి గార్కి చెపుదామంటే, పాపం ముఖ్యమంత్రి గారు సభలో లేరు. ఎస్.సి. ఎస్.టి. ఉప ప్రణాళిక విధానం నోడల్ ఏజన్సీ క్రిందకు రావాలి. ప్లానింగ్ చేసుకొనే అధికారం ఇవ్వాలని చెప్పాము. నోడల్ ఏజన్సీకి సంబంధించి, మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు యింప్లిమెంటింగ్ ఏజన్సీ కావాలి. ఇది కావాలంటే మీరేమీ చేయలేదని తెలుగుదేశం వారిని అంటున్నారు. వారే నోడల్ ఏజన్సీ చేసి ఉంటే, ఈ అవకాశం మీకెందుకు వచ్చేది. అంటే ఏదో మోసం చేసి, మసిపూసి మారేడు కాయలమ్మితే మీకే గతి పడుతుందో కూడా మీరు ఆలోచించుకోవాలి. ఈ జి.ఓ.ని పళ్లు లేని జీ.ఓ.గా ఉంచుతారా? లేక దీన్ని పూల్ చేసుకోడానికి అవకాశం ఇస్తారా అని అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగార్కి, సంబంధిత మంత్రులకు మేము ఆల్‌రెడీ రిప్రజంటేషన్ ఇచ్చాము. దీని గురించి పట్టించుకోలేదు. దళిత సంఘాలు, రాజకీయ పార్టీలతో ఒక సిటింగ్ ఏర్పాటు చేయండి. మీరు మొట్టమొదటి క్వార్టర్ అయిపోక ముందే నేను ఈ క్వార్టర్ డబ్బులు ఇస్తాను. ఈ డబ్బు ఉపయోగపడే విధంగా నేను నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేస్తాను అన్నారు. మీ మాటలకు చేతలకు పొంతన ఉండాలన్నదే మా ఆలోచన. నిరంతరం ముఖ్యమంత్రిగార్ని విమర్శించడానికే మేము ఉన్నామని ఎవరైనా అనుకొంటే అది తప్పు. మీరు చేస్తున్నవాటిలోని లోపాలను ఎత్తి చూపిస్తున్నాము. నోడల్ ఏజన్సీ ద్వారా దళితుల జీవితాల్లో మార్పులు వస్తాయి. మహారాష్ట్రకి వెళ్లి మనం స్టడీ చేశాము.

మ. 1.30

అధికార పార్టీ మిత్రులు సాంబయ్య గారు ప్రసాద్ గారు మహారాష్ట్ర వెళ్లి అధ్యయనం చేశారు. వారేమీ మాట్లాడడం లేదు. అందుకే ప్రభుత్వం ఆత్మవంచన చేసుకోకుండా ఖచ్చితంగా అవసరమైన నిధుల్ని పూల్ చేయడానికి తగిన ఏజెన్సీని పెట్టాలి. నేను ఒక్కటేచెప్పదలచుకున్నాను. 1980లోనే మేడమ్ ఇందిరాగాంధి గారు మొదలుపెట్టారన్నది నిజమే. ప్రధాని మన్మోహన్ సింగ్ గారు అప్పుడు ప్లానింగ్ కమీషన్ పెద్దలుగా వున్నప్పుడు ఆయన కూడా చెప్పింది నిజమే. మరి మీరు నిరంతరం రాజీవ్ గాంధి జపం చేస్తున్నారు. ఇందిరమ్మ బాట అంటున్నారు. ఇది తప్పు అని తెలిసినా దానిని సరిదిద్దుకోవడానికి చర్యలు ఎందుకు తీసుకోకూడదు? గుడ్డివానికి కళ్లు ఇవ్వడానికి కృషి చెయ్యాలి. అలాగే నేను ఇంతకు ముందు చెప్పినట్లు నమలలేనివాడి నోట్లో కందులు పోస్తే ఎట్లా వుంటుందో అలా వుంది మీరు చేస్తున్న పని. దళితులను మరొకసారి మోసం చేసేవిధంగా వుంది ఈ జీవో. ఇప్పటికే దగాకు గురైన వాళ్లను ఇంకా దగాకు గురి చేసేవిధంగా ఈ నోడల్ ఏజెన్సీ జీవో వుంది. తగిన అధికారాలతో నోడల్ ఏజెన్సీ లేకపోతే వాళ్లకు ఏ మాత్రం లాభం లేకపోగా నష్టం జరుగుతుంది. అందువల్ల వారి పట్ల మీరు ధృత రాష్ట్ర ప్రేమ చూపితే మీకే నష్టం జరుగుతుంది. కాబట్టి దళితుల పట్ల ధృత రాష్ట్ర కౌగిలి కాకుండా వారికి ఉపయోగపడే విధంగా మేం చెప్పిన ఐదారు లోపాలను సరిదిద్దాలని కోరుతున్నాను. మీరు వచ్చిన తరువాత రెండేళ్ల కాలంలో సుమారు రు. 1800 కోట్లు డైవర్ట్ అయ్యాయి. ఏ ప్రభుత్వాలు అధికారంలో వున్నా ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ నిధులపైనే దెబ్బ. ఎంపీ నిధులు, ఎమ్మెల్యే నిధులు ల్యాప్సబుల్ కావా? మరి దళితుల, బలహీన వర్గాలసంక్షేమ నిధులు మాత్రం ల్యాప్స్ అవుతాయా?ఆ నిధులు ఏవిధంగా ల్యాప్సబుల్ కావో అదేవిధంగా వీటిని కూడా ల్యాప్సబుల్‌గా వుండడానికి వీల్లేని

విధంగా వుండాలి. అదేవిధంగా ఒకపక్క నోడల్ ఏజెన్సీ గురించి ఆందోళనలు జరుగుతుంటే మరోపక్క శాసనసభ జరుగుతున్నప్పుడు సభను విశ్వాసంలోకి తీసుకోకుండా ఫైనాన్స్ సెక్రటరీని నియమించడం శాసన సభను విశ్వాసంలోకి తీసుకునే తీరేనా? ఒకవైపు మమ్మల్ని సూచనలు చేయమంటారు. మరోవైపు మేము సూచనలు చేయలేదంటారా? మేమిచ్చిన సూచనలు పట్టించుకోకుండా మీ అంతట మీరు వన్‌సైడెడ్‌గా ఈ కార్యక్రమాలు చేస్తారా? ఇది ఎట్లా న్యాయం అవుతుంది? ఈ జీవో ఏ రూపంగా అయినా వారికి ఉపయోగపడేలా వుండాలి. కాబట్టి మేం చేసిన సూచనలు, విజ్ఞప్తులను దృష్టిలో పెట్టుకొని నోడల్ ఏజన్సీ ఇంప్లిమెంటేషన్ వుండాలి. అందువల్ల అన్ని దళిత సంఘాలను, రాజకీయ పక్షాలను సమావేశపరచండి. మహారాష్ట్ర తరహా నివేదిక వారి ముందు పెట్టండి. నిధుల ప్లానింగ్, పూలింగ్ విషయాలపై వారి సలహాలూ, సూచనలూ తీసుకోండి. వాటిని అమలు చేయడానికి ఒక ఇంప్లిమెంటేషన్ యంత్రాగాన్ని నియమించండి.ఏనుగుదంతాలు బయట కనిపించేవి ఒకటి, లోపలనమిలి మింగడానికి వుండేవి వేరొకటి. అందువల్ల అధికారులు సర్కార్‌కు నిధులు మిగిలించే పద్ధతుల్లో కాకుండా అన్నినిధులను ఖర్చుపెట్టే విధంగా దళితుల సంక్షేమం కోసం కృషి చెయ్యాలని మీ ద్వారా ప్రభుత్వా న్ని కోరుతున్నాను.

శ్రీచాడా వెంకట రెడ్డిః మేడం, ప్రధానంగా ఎస్సీ,ఎస్టీలకు సంబంధించిన ఈ నోడల్ ఏజెన్సీల విషయంలో గత బడ్జెట్ సమావేశాల సందర్భంగా వామపక్షాలు, కులవివక్ష పోరాట సమితి, దళిత హక్కుల పోరాట సమితి అట్లాగే వివిధ ప్రజా సంఘాలు జరిపిన ఆందోళనలు,నిరవధిక దీక్షలు, పోరాటాల ఫలితంగా శాసనసభలో చర్చకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి గారు ఏదియేమైనా ఈ రాష్ట్రం ఇందిరమ్మ రాజ్యం కాబట్టి ఎస్సీ, ఎస్టీలకు మా ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించి ఖర్చు చేస్తామని ప్రకటించడం జరిగింది. చాలా ఆలస్యమైనప్పటికీ జీవో 117ను5.11.2007న, అలాగే అందులో ఫైనాన్స్ సెక్రటరీని భాగస్వామిని చేస్తూ మరొక జీవోను 8.11.2007న విడుదల చేయడం జరిగింది.

ప్రభుత్వం జీవోలు జారీచేయడం జరిగిందన్నారు కాని ఆ జీవోలు మా చేతికి అందలేదు. శాసన సభ సమావేశాలు జరుగుతున్నప్పుడు ప్రభుత్వం ప్రకటించిన అంశాలకు సంబంధించిన జీవోలు కూడా ప్రతిపక్షాలకు అందించడం ఆనవాయితీగా వుండాలని ఈ సందర్భంగా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. అలాగే పెద్దలు సాంబయ్య గారు మాట్లాడుతూ 1980లోనే కీ.శే. శ్రీమతి ఇందిరాగాంధి గారు ఎస్సీ యాక్షన్ ప్లాన్, ట్రైబల్ సబ్ ప్లాన్ ప్రకటించారని చెప్పారు. అంటే ఇప్పటికి 27 సంవత్సరాలైనా అది అమలు కావడం లేదంటే ఈ 27 కాలంలో వారి జనాభా ప్రాతిపదికన వారికి సంబంధించిన నిధులన్నీ ల్యాప్స్ అయిపోయినట్లు స్పష్టమవుతున్నది. 27 సంవత్సరాల సుదీర్ఘ కాలం గడచిపోయిన తరువాత కూడా మన అనుభవాల ద్వారా కొన్నిగుణపాఠాలు నేర్చుకోని పరిస్థితి కనపడుతున్నది. ఇప్పుడు జారీ చేసిన జీవోలకు సంబంధించి కొన్ని అంశాలను నా సూచనలుగా మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికలకు సంబంధించిన నిధులన్నిటిని కూడా ఒక దగ్గరకు తీసుకురావాలి. అంటే పూలింగ్ చేయాల్సిన అవసరమున్నది. ఇంతకుముందు మిత్రులు నర్సింహయ్య గారు చెప్పినట్లు ఎంపీల్యాడ్స్ నిధులు, ACDF నిధులు ఎట్లా అయితే ల్యాప్స్ కాకుండా వుంటాయో అట్లాగే ఈ నిధులు కూడా ఖచ్చితంగా ల్యాప్స్ కావడానికి వీలులేని పద్ధతుల్లో అమలు చేయాలి. ఇంతకుముందు కొంతమంది మిత్రులు రాజ్యాంగం బ్రహ్మాండంగా వుందని అయితే సక్రమంగా అమలు కాకపోవడం గురించి ప్రస్తావించారు. పదేళ్ల కాలం పాటు రిజర్వేషన్లు అమలు జరిగితే అసమానతలు తొలగుతాయని మొదట్లో భావించినా వాటిని ఇన్నాళ్ల తరువాత కూడా

పాడిగించాల్సిన అవసరమేర్పడుతున్నది. అంటే రాజ్యాంగాన్ని సక్రమ పద్ధతుల్లో అమలు జరిపి వుంటే ఈ పరిస్థితి వచ్చి వుండేది కాదు. అదే పద్ధతుల్లో ఈ జీవో బాగానే వున్నది. కాని అమలు చేసే పద్ధతులపైనే తంటా వస్తుందని ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. దీని అమలుకు సంబంధించి రాష్ట్రస్థాయిలో మినిస్టర్ గారి ఆధ్వర్యంలో ఒక కమిటీ వుంటుందని చెబుతున్నారు. అలాగే జిల్లా స్థాయిలో, డివిజన్ స్థాయిలో, మండలస్థాయిలో ఉప ప్రణాళికకు సంబంధించిన నిధులు ఎట్లా ఖర్చు అవుతున్నాయో రెవ్యూ చేసి అణగారిన వర్గాకు, అట్టడుగు వర్గాలకు ఆ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేరేవిధంగా ఎంతవరకు అమలు జరుగుతున్నాయో సమీక్ష చేయడానికి, ఆ కార్యక్రమాల అమలును పర్యవేక్షణ చేయడానికి కూడా కమిటీలను వేయాల్సిన అవసరమున్నదని నేను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. అలాగే నోడల్ ఏజెన్సీల నిబంధనలను కూడా రూపొందించాల్సిన అవసరమున్నది. అలాగే ఇంకా అనేక విషయాలు చెప్పారు. ల్యాండ్ పర్చేజ్ స్కీం క్రింద అందరికి ల్యాండ్స్ బ్రహ్మాండంగా ఇచ్చామన్నారు. అయితే వాటిని అభివృద్ధి చేయడానికి తగిన రిసోర్సెస్ లేకపోవడం వల్ల అవి అలాగే వేకెంట్‌గా పడివున్నాయి. అలాంటివి నా కాన్‌స్టిట్యుయన్సీలోనే దాదాపు 400 ఎకరాల వరకు వున్నాయి. ఇంకా రాష్ట్రంలోని చాలా చోట్ల అలాంటి పరిస్థితి వున్నది.

మేడమ్ డెప్యూటీ స్పీకర్: సవరణ పాయింట్ల గురించి చెప్పండి......

శ్రీ చాడా వెంకటరెడ్డి: అలాగే ఇవ్వాళ ఇందిరమ్మ హౌసింగ్‌కు సంబంధించి లక్షల ఇళ్లు కడుతున్నామని ముఖ్యమంత్రి గారు వాటి గృహప్రవేశాల కార్యక్రమలో పాల్గొన్నప్పుడు చెప్పారు. అయితే ఇందిరమ్మ బ్రతికివుంటే ఆవేదన చెందేవారు. ఎందుకంటే ఇవ్వాళ గృహ ప్రవేశాలకు నోచుకోకుండా బేస్‌మెంట్ లెవెల్‌లో, లింటల్ లెవెల్‌లో ఆగిపోయిన గృహాలన్నీ కూడా ఎస్సీ, ఎస్టీలకు చెందినవేనని ఈ సందర్భంగా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను.

మ. 1.40

ఎక్కువగా ఆగిపోయాయి. స్పెషల్‌గా వారికి నిధులు కేటాయించాలి. నోడల్ ఏజన్సీ నిధులు పూల్ చేసి జనాభా ప్రాతిపదికగా సంక్షేమ పథకాలపరంగా, ఆర్థికంగా వారిని అభివృద్ధి చేయడానికి నిధులు ఖర్చు చేసి అన్ని రంగాలలో వారిని ముందుకు తీసుకుపోవలసిన అవసరం మనందరిపై ఉంది. ఇందిరమ్మ పేరుతో పరిపాలన చేస్తున్నామని అంటున్నారు . కాబట్టి అమలుపరచాలని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు (తాడికొండ): నోడల్ ఏజన్సీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఒపై చాలామంది పెద్దలు మాట్లాడారు. దేవేందర్ గౌడ్‌గారు, నర్సింహయ్యగారు, వెంకటరెడ ్డిగారు మంచి సలహాలు ఇచ్చారు. మహారాష్ట్ర మోడల్ గురించి చాలామంది రెఫర్ చేస్తున్నారు. దాని కంటే ముందు దేశం మొత్తం రాజశేఖర్ రెడ్డిగారి మోడల్ అని చెప్పుకుపోతుంది. రాజశేఖర్ రెడ్డిగారి జిఒ చాలా అద్భుతమైనది. 6, 7 క్లాజులలో ఈ నిధులు ఎప్పుడూ ల్యాప్స్ కావు. ఇవి దుర్వినియోగం అయి ఖర్చు పెట్టకపోతే మరల నోడల్ ఏజన్సీ తీసుకుంటుందని చెప్పారు. దీనిపై హయ్యెస్ట్ అథారిటీ ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో కూడా రెవ్యూ చేయడం జరుగుతుంది. రాజశేఖర్ రెడ్డిగారి ఆధ్వర్యంలో అత్యద్భుతమైన మోడల్‌గా ఏర్పడుతుంది. స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ అనే విషయాన్ని కాంగ్రెసు పార్టీలు మాత్రమే అమలు జరిపాయి. దేశంలో ఇందిరాగాంధీగారు మొట్టమొదటిసారిగా తీసుకువస్తే మహారాష్ట్రలో సుశీల్ కుమార్ షిండే ఇంప్లిమెంట్ చేయడం జరిగింది. బిజెపి ప్రభుత్వాలు, ఎన్‌డిఎ ప్రభుత్వాలు, తమిళనాడులో రకరకాల ప్రభుత్వాలు ఉన్నాయి.

తెలుగుదేశం కూడా చాలా కాలం పరిపాలన చేసింది. ఏ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఎస్‌సి, ఎస్‌టిల సంక్షేమాలను పట్టించుకోలేదు. రాజశేఖర్ రెడ్డిగారి విధానం చరిత్రాత్మకమైనది. ఇది ఇందిరమ్మ రాజ్యానికి దగ్గరగా ఉంది. ఈ ఒక్క సంవత్సరంలోనే స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ ద్వారా 13 శాతం నిధులు ఖర్చు చేయడం జరిగింది. సంక్షేమం గురిం చి మాట్లాడితే కమ్యూనిస్టు వారు, టిఆర్ఎస్ వారు ఇతర సభ్యులు మాట్లాడారు. టిడిపి వారికి సంక్షేమం గురించి ఎలా మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదు. ఈ మధ్య గౌడ్‌గారి ఆధ్వర్యంలో ఒక మీటింగు పెట్టుకున్నారు. సంక్షేమం గురించి భవిష్యత్తులో మాట్లాడుతామని అన్నారు. భవిష్యత్తులో చేయగలిగితే మంచిదే. సుధీర్ఘ కాలంగా మీరు సంక్షేమం అంటే తుంగలో తొక్కిన పరిస్థితి ఉంది. దళితులంటే పడదు. ఈ రోజు మీరు మాట్లాడితే కొంగజపం చేసినట్టు అవుతుంది. ఇందిరమ్మ జిఒ ఇది. మంచి సూచనలు ఉంటే అంగీకరిస్తామని ముఖ్యమంత్రిగారు అన్నారు. వాటిని ఇంక్లూడ్ చేసి మరింత వేగవంతంగా, శక్తి వంతంగా ఈ జిఒని ఇంప్లిమెంట్ చేస్తామని రాజశేఖర్ రెడ్డిగారి నాయకత్వంలో దళితులకు మేలు జరుగుతుందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డిః ఈ శాసనసభ సమావేశాలు ప్రారంభమైన రోజున బిఎసిలో ఈ గిరిజనులకు, దళితులకు సంబందించి సబ్‌ప్లాన్‌కు సంబందించి నోడల్ ఏజన్సీ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఈ విషయమై అసెంబ్లీలో చర్చ జరగాలని ఫ్లోర్ లీడర్సు అందరం స్పీకర్ గారి సమక్షంలో చర్చ చేశాము. ముఖ్యమంత్రిగారు సభలో చర్చ జరగాలని నిర్ణయించిన తరువాత ఈ జిఒ తేవడం జరిగింది. బిఎసిలో ముఖ్యమంత్రిగారి , స్పీకర్ గారి సమక్షంలో ఫ్లోర్ లీడర్స్ చర్చించిన తరువాత ఎవరికీ చెప్పకుండా ఈ జిఒ తేవడం , దళిత సంఘాలు కోరిన అంశాలు జిఒలో పొందుపరచకపోవడం, జిఒ ఏకపక్షంగా తేవడం జరిగింది. ఈ దేశానికి స్వాతంత్ర్య వచ్చి 60 సంవత్సరాలు అయినప్పటికీ వారికి సంబంధించి సంక్షేమం ఎంతవరకు విజయవంతం అవుతుందో పరిపాలిస్తున్న రాజకీయ పార్టీలు అన్నీ ఆలోచన చేయాలి. 1978లో జనతా పార్టీ ట్రైబల్ సబ్ ప్లాన్ 6 శాతం తెప్పించాలని ఖచ్చితంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. 1980లో శ్రీమతి ఇందిరాగాంధీ అధికారంలోకి వచ్చిన తరువాత మార్చి 19న అందరు ముఖ్యమంత్రులకు ఉత్తరం వ్రాశారు. జనతా గవర్నమెంట్ తీసుకున్న నిర్ణయం ప్రకారం ఇది ఖచ్చితంగా అమలు చేయాలని ఉత్తరం వ్రాశారు. 1998 జూన్ 26న ఆనాటి ప్రణాళికా సంఘం కార్యదర్శి మన్మోహన్ సింఘ్‌గారు టిఎస్‌పి గురించి ఉత్తరం వ్రాశారు. 1998 నుండి 2005 వరకు గిరిజనులకు కేటాయించవలసిన డబ్బు వేరే వాటికి దారి మళ్లిస్తున్న విషయం దృష్టిలో పెట్టుకోవాలి. జనాభా ప్రాతిపదిక ప్రకారం బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తే , మా ప్రియారిటీ ప్రకారం ఖర్చు పెట్టుకుంటామని దళిత సంఘాలు చెప్పాయి. వారికి తప్పకుండా నిధులు కేటాయించవలసిన అవసరం ఉంది. వారు నాలుగు డిమాండ్సు కోరుతున్నారు. జిఒ. 117 వచ్చిన తరువాత నోడల్ ఏజన్సీలకు సంబంధించి ఎస్‌సి, ఎస్‌టి ఉప ప్రణాళిక ప్రకారం జనాభా ప్రాతిపదికన ఎస్‌సిలకు రావలసిన 16.2 శాతం, గిరిజనులకు సంబంధించిన 6.6 శాతం నిధులు అన్నీ కలిపి నోడల్ ఏజన్సీలకు కేటాయించాలనే నిబంధనను చేర్చాలని కోరుతున్నాను. ఎస్‌సి, ఎస్‌టిల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించే అధికారం నోడల్ ఏజన్సీలకు ఇవ్వాలి. మార్చి నెల నాటికి ఖర్చు పెట్టకుండా మిగిలిన నిధులు ల్యాప్స్ కాకుండా పై సంవత్సరంలో వచ్చే బడ్జెట్‌లో తిరిగి నోడల్ ఏజన్సీలకే కేటాయించాలని, ఆ విధంగా నిర్ధిష్టమైన అధికారాలు ఇవ్వాలని కోరుతున్నారు. నోడల్ ఏజన్సీలలో కమిటీలలో ఆర్థిక శాఖ కార్యదర్శి ఉండాలి. మనం ఎన్ని చేస్తున్నా, ఏ డిమాండ్ అయినా, ఏ ఫైల్ అయినా ఫైనాన్సు డిపార్ట్‌మెంట్‌కు వెళితే నెలల తరబడి తొక్కి పెడుతున్నారు. అది వాస్తవము. నోడల్ ఏజన్సీలలో ఫైనాన్సు సెక్రటరీని సభ్యులుగా చేర్పించాలని కోరుతున్నారు.

మ. 150

అదే విధంగా 5వ డిమాండ్ మేడమ్. నోడల్ ఏజెన్సీల నిర్ణయాల మేరకు, జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో కమిటీలు ఏర్పాటుచెయ్యాలి. జీవో 117లో పై డిమాండ్లను చేర్చడంతోబాటు నోడల్ ఏజెన్సీ నిర్ణయాల అమలుకు నిర్దిష్టమైన గైడ్‌లైన్స్ రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచెయ్యాలని కోరుతున్నాము. మీరు నిర్దిష్టమైన సూచనలు ఇవ్వండి లేకపోతే రాసి పంపించండి అని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఈ అయిదు నిర్దిష్టమైన డిమాండ్లు ప్రభుత్వానిక చెబుతున్నాను. ఇందులో ఏ రకమైన సంకోచం, అనుమానం లేదు. ఈ అయిదు డిమాండ్లను పెట్టి జీవో 117ను రీమాడిఫై చేసి కొత్త జీఒను తీసుకురమ్మన్ని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తద్వారా ఈరోజున్న సమస్య పరిష్కారం అవుతుంది. అరవ సంవత్సరాలుగా రాజకీయ పార్టీలు ఇచ్చిన హామీలు, చేసిన ప్రణాళికలు, చేసినటువంటి కార్యక్రమాలు అమలుజరగలేదనే విషయం స్పష్టంగా కళ్ల ముందు కనబడుతుంది కాబట్టి ప్రభుత్వం ఆలోచించి ఈ జీవోను రీమాడిఫై చెయ్యాలని ముఖ్యమంత్రి గారిని డిమాండ్ చేస్తున్నాను. మేము మళ్లీ ఉత్తరాలు రాయవలసిన అవసరం లేదని ఈ పవిత్ర సభలో మీ ద్వారా చెబుతున్నాను. సభలో చర్చిస్తున్నాము, సూచనలు చేస్తున్నాము. ఈ సూచనలను అమర్చి సాయంత్రం లోపల జీవోను తీసుకురండి. ఈ జీవోను మాడిఫై చేస్తే తప్పకుండా గిరిజనులకు, దళితులకు న్యాయం జరుగుతుందని, నోడల్ ఏజెన్సీ ద్వారా సబ్ ప్లాన్ ద్వారా వాళ్లకు రావలసిన నిధులు దామాషా పద్ధతిలో వాళ్లు ఖర్చు పెట్టుకునే విధంగా, మురిగిపోయిన నిధులు పై సంవత్సరం ఖర్చు పెట్టుకునే విధంగా ఈ ప్రభుత్వం జీవో తీసుకురావలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రెస్టేజ్‌కి పోకుండా ప్రభుత్వం జీవోను తీసుకురావలసిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా.ఎస్. శైలజానాథ్: అధ్యక్షా, దళితుల సంక్షేమం గురించి ఇంత మంది మాట్లాడం నాకు ఆదందం కలుగజేస్తుంది. ఇందిరాగాంధి ఆశాయాలు సుషీల్‌కుమార్ షిండే గారు, రాజశేఖర రెడ్డి గార్లు తప్ప భారతదేశంలో మరెవ్వరూ ఇంప్లిమెంట్ చెయ్యడం లేదనే విషయాన్ని గుర్తుచేస్తున్నాను. దళితుల పట్ల ప్రేమ ఉన్నది కాంగ్రెస్ పార్టీకి మాత్రమే. జీవోలో డబ్బుని రీ అప్రాప్రియేట్ చేస్తామని స్పష్టంగా ఉంది. నేను ఈ పని విధానాన్ని సమీక్షించడానికి సిద్ధంగా ఉన్నానని ముఖ్యమంత్రి గారు చెప్పారు. జీవో ఇచ్చిన తరువాత కూడా ఇంకా మాట్లాడడం మంచిది కాదు. జరగనివ్వండి. ఇంతవరకూ జరగలేదు. ఈ కార్యక్రమాన్ని ముందుకు పోనివ్వండి. ఎక్కడైనా లోటుపాట్లు ఎదురైతే, ఆచరణలో కష్టమైతే మార్చుకోడానికి సిద్ధంగా ఉన్న మా ముఖ్యమంత్రి గారిని మీరు గమనించాలి. ఇంతకు ముందు ముఖ్యమంత్రి గారు స్పష్టంగా ప్రకటించారు. ఈ విధానాన్ని, ఈ స్పెషల్ కాంపొనెంట్ ప్లాన్‌ని అమలు చెయ్యడానికి మేము సిద్ధంగా ఉన్నాము. దళితుల పక్షాన ఉంటాము, సూచనలు, సలహాలు ఇవ్వండి వాటిని అమలు చేస్తామని చెప్పారు. అన్ని రాజకీయపార్టీలు, వాళ్ల అధికారంలో ఉన్న రాష్ట్రాలలో కూడా, ఇది తక్షణమే రావడం కోసం గట్టి ప్రయత్నం చేసి, నిజాయితీగా చేసి, దళితుల పట్ల వారికున్న నిజాయితీని నిరూపించుకోవాలని కోరుతున్నాను.

డా.కె.నగేష్: అధ్యక్షా, నోడల్ ఏజెన్సీకి సంబంధించి ఈ జీవో రావడాన్ని నేను సంతోషిస్తున్నాను. ఈ సవరణలు రాకుండా, అందరూ చెప్పిన వినకుండా చేసినట్లయితే నేతి బీరకాయలో నెయ్యి ఉన్నట్లుగా ఉంటుంది. ఆ విధంగా నోడల్ ఏజెన్సీలో నావెల్టీ కూడా అంతే ఉంటుంది. జీవో యం. ఎస్. నెం. 17, జీవో యం. ఎస్.నెం124, జీవో యం.ఎస్.నెం.77 ఈ మూడు జీవోల సమాహారమే ఈ 117 జీవో తప్ప ప్రత్యేకంగా నోడల్ ఏజెన్సీకి కోరలు లేని జీవోగా ఉంది. ముఖ్యమంత్రి గారు సరిదిద్దుకోవడం కోసం అవకాశం తీసుకుంటున్నారు. అఖిలపక్షాలతోబాటు, హరిజన, గిరిజన, మేధావుల సంఘాలు ఏవైతే ఉన్నాయో వారి

సలహాలు కూడా తీసుకుంటే ప్రభుత్వానికి మంచిపేరు వస్తుంది. తెలుగుదేశం ప్రభుత్వమే ఈ పాపం ఎక్కువ మూటకట్టుకుంది. హరిజన, గిరిజనులకు నష్టం కలిగింది కూడా ఈ సమయంలోనే. దీనిని రెక్టిఫై చేసుకునే అవకాశం వచ్చింది కాబట్టి పార్టీలకు అతీతంగా, భేషజాలకు పోవలసిన అవసరం లేదు. భారత జాతీయ ప్లానింగ్ కమీషన్ నివేదిక ఆధారంగా దీనిని చేసుకుంటే బాగుంటుంది. వంద శాతం దీంట్లో సక్సెస్ కావాలంటే, మంత్రి గారో, సెక్రటరీ గారో అని కాకుండా ఫైనాన్స్ సెక్రటరీ గారిని ముఖ్యమంత్రి గారు కలుపుతామంటున్నారు కాబట్టి సంతోషం. ఈ నోడల్ ఏజెన్సీని పర్యవేక్షించడానికి ఒక స్పెషల్ ఆఫీసర్‌ని పెట్టాలి. కమీషనర్, సోషల్ వెల్ఫేర్, కమీషనర్ ట్రైబల్ వెల్ఫేర్ సరిపోరు. వాళ్ల డ్యూటీస్ వేరేగా ఉంటాయి. నోడల్ ఏజెన్సీని ఇంప్లిమెంట్ చెయ్యడం కోసం, కన్విన్స్ చెయ్యడం కోసం ఒక స్పెషల్ ఆఫీసర్ ఉంటే తప్ప నూటికి నూరు పాళ్లు న్యాయం జరగదు. మహారాష్ట్రలో అదే పద్ధతిలో చేస్తున్నారు కాబట్టి నా మొట్టమొదటి సూచనగా నేను చెబుతున్నాను. నోడల్ ఏజెన్సీ ద్వారా 789,796 జీవోలు వీటి ద్వారా ఇయర్ మార్క్ చేసిన డబ్బును మానిటర్ చెయ్యడానికి, ఆలోచించడానికి అవకాశం ఉంది. 789,796 లో ఏ పద్ధతిలో మనీని పూలప్ చేస్తున్నారు? ఏ పద్ధతిలో మనీని అలాట్ చేస్తున్నారో క్లారిటీ లేదు. ఎందుకంటున్నానంటే పేజ్ నెం. 27లో "such of those departments, which are not in a position to incur expenditure in proportion to the allocation, the Nodal Agency shall have power to reappropriate the amounts to other needy departments that have the schemes benefiting the scheduled castes and scheduled tribes. " అంటే మేడమ్, నీడీ డిపార్ట్‌మెంట్స్‌కి నాలుగు విడతలుగా మనీని డివైడ్ చేసి అలాట్ చేస్తారు. అలాటే చేసినప్పుడు ప్రతి రెండు నెలలకు రెవ్యూ చేసి, అలకేట్ చేసిన డబ్బులను మాత్రమే వీళ్లు మానిటర్ చేసే అవకాశం ఉంది తప్ప అలకేట్ చెయ్యని డిపార్ట్‌మెంట్స్ కాని, అలకేట్ చెయ్యకుండా డైవర్ట్ అయిన డబ్బును రక్షించే అవకాశం ఈ జీవోలో లేదు. అందుకని స్పెషల్ ఆఫీసర్ ఉంటే బాగుంటుంది. డబ్బు డైరెక్ట్‌గా అకౌంట్‌లో వేసే విధంగా అవకాశం వస్తది, అప్పుడు నోడల్ ఏజెన్సీ, డిపార్ట్‌మెంట్స్ కూర్చొని అన్ని విభాగాలకు డబ్బులు పంచి, రెండు నెలలకు, మూడు నెలలకు రెవ్యూ చేస్తే బాగుంటుంది. మన ఎం.ఎల్.ఏ ఫండ్స్ ఏ రకంగా క్యారీఫార్వాడ్ అవుతున్నాయో ఆ రకంగా క్యారీ ఫార్వాడ్ అయ్యే సిస్టమ్ 789,796 జీవోలకు లేదు. కాబట్టి ఖచ్చితంగా క్యారీఫార్వాడ్ చెయ్యాలి. ఏదైనా సరే మహారాష్ట్ర మోడల్‌లో వెళ్లాలి. హౌసింగ్‌కి లక్ష రూపాయలు ఇస్తున్నారు, పట్టణాలలో లక్షా నలభై వేల రూపాయలు ఇస్తున్నారు, ఇక్కడ మనం ఏడు వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నాము. నోడల్ ఏజెన్సీకి అవకాశం ఉంటే తప్ప వీటికి అలాట్ చేసే అవకాశం లేదు. జలయజ్ఞానికి 45 వేల రూపాయలు ప్రభుత్వం ఖర్చుపెడుతుంది. 45 వేల కోట్ల రూపాయలలో ఎస్.సి, ఎస్.టిలకు 16.6, 6.6 శాతం బడ్జెట్ కేటాయించే అవకాశం లేదు.

మ.2.00

జలయజ్ఞానికి 45 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు పెడుతున్నది. 45 వేల కోట్ల రూపాయల్లో యస్‌సీ, యస్‌టీ లకు 16.6 గానీ 6.6 గానీ ఈ రకంగా మనం బడ్జెట్ కేటాయించే అవకాశం లేదు. ఎందుకంటే వారికి భూమి లేదు. భూమి లేని వారందరు ఈ 45 వేల కోట్ల రూపాయలలో హక్కును కోల్పోతున్నారు, అభివృద్ధిని కోల్పోతున్నారు, ఆత్మ గౌరవం కూడా కోల్పోయే పరిస్థితి ఉంది. కాబట్టి నోడల్ ఏజెన్సీకి ప్రభుత్వం ఎన్ని వేల కోట్ల రూపాయలు కేటాయిస్తుందో ఆ బడ్జెట్‌లో లక్ష కోట్లు కేటాయిస్తే దీనిలో 16.6 శాతం యస్‌సీల తరుపున మరియు 6.6 శాతం యస్‌టీల తరుపున కేటాయించుకునే అవకాశం వస్తుంది. అప్పుడు నాలుగు ఎకరాలు మెట్ట భూమి మరియు రెండెకరాలు సాగు భూమి కొనుక్కుని వారు బాగు పడే అవకాశం ఉంది.

మహారాష్ట్రలో మాదిరిగా మెడికల్ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీ, ఐటిఐ కాలేజీ, యంబిఏ కాలేజీ, నర్సింగ్ కాలేజీలు పెట్టి యస్సీ, యస్టీ ల బ్రతుకులను బాగు చేసే అవకాశం వస్తుంది. స్పెషల్ ఆఫీసర్ లేకపోతే హరిజనులకు, గిరిజనులకు, ఆదివాసులకు బడ్జెట్‌లో డబ్బు కేటాయించే అవకాశం ఉండదు. ఎందుకంటే రీఅప్రాప్రియేషన్‌లు గానీ లేదా నివేదికలు వచ్చేందుకు సంవత్సరాలు పడుతుంది. జీఓ 117 లో నాలుగు జీఓలు కలిపేసారు కాబట్టి దీనిలో జరిగే అన్యాయాలకు హై లెవల్ కమిటీ 77 జీఓ ప్రకారంగా రివ్యూ చేసుకునే అవకాశం ఉంది. 124 జీఓ ప్రకారంగా మరలా రివ్యూ చేసుకునే అవకాశం ఉంది. 17 జీఓ ప్రకారంగా కూడా రివ్యూచేసుకునే అవకాశం ఉంది. ఈ విధంగా రివ్యూలతోనే కాలం గడచి పోయి హరిజన, గిరిజనుల సంక్షేమం మళ్లీ కుంటుపడుతుంది.

గత ప్రభుత్వాలు చేసిన తప్పులే మళ్లీ ఈ ప్రభుత్వాలు, అధికారులు చేసే అవకాశం ఉంటుంది కాబట్టి నేనొక హరిజన MLA గా అభ్యర్థిస్తున్నాను, దీంట్లో నోడల్ ఏజెన్సీ ని కేంద్రప్రభుత్వం నిర్ణయించేట్లుగా ఇందిరా గాంధీ గారు ఏ విధంగా ప్లాన్ చేసారో ఆ పద్ధతిలో మరియు మహారాష్ట్రలో ఏ రకంగా ఇంప్లిమెంట్ చేస్తున్నారో ఆ పద్ధతిలో అవసరం అయితే స్పెషల్ ఆఫీసర్ ని నోడల్ ఏజెన్సీ కి ఏర్పాటు చేయాలి. ఫైనాన్స్ సెక్రటరీని దీనిలో ఇన్‌క్లూడ్ చేయాలి. బడ్జెట్‌లో ముందుగానే డబ్బులు పూల్ అప్ చేసే పద్ధతిని ఇన్‌కార్పొరేట్ చేయాలి. అప్పుడే దీనికి న్యాయం జరుగుతుంది. డబ్బులు ఎలాట్ చేయని, ఖర్చు చేయని డిపార్టుమెంటు అధికార్లను తప్పనిసరిగా శిక్షించే పద్ధతిని కూడా దీనిలో పెట్టాలి. ఎందుకంటే మహారాష్ట్రకు ముఖ్యమంత్రిగారు పంపిస్తే MLA ల వెంట అధికార్లు కూడా వెళ్లటం లేదు. భవిష్యత్తులో ఇదే పరిస్థితి వస్తే, మా జీవితాల్లో ఏ రకంగా వివక్ష ఉందో అదే పరిస్థితి ఇక్కడ కూడా వస్తుంది. తరతరాలుగా నష్టపోతున్న వారు మళ్లీ నష్టపోయే దుస్థితి వస్తుంది. నేతి బీరకాయల్లో నేయి లా, కరి మింగిన వెలగ పండులా నోడల్ ఏజెన్సీ ఉండకూడదు. ముఖ్యమంత్రిగారు హరిజనుల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తారని చెబుతున్నారు కాబట్టి, యస్సీ, యస్టీ ల అభివృద్ధి కోసం ఈ జీఓ ను మార్చవలసిందిగా నేను మీ ద్వారా కోరుకుంటున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, యస్సీ, యస్టీ సబ్ ప్లాను గురించి సభ్యులు మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీలు, దళిత సంఘాలు, గిరిజన సంఘాలు మరియు అన్ని ప్రజా సంఘాలు కూడా ఆందోళన చేసారు, ఇంకా చేస్తున్నారు. వారి డిమాండ్లు కూడా ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. ఇక్కడ అధికార పార్టీ సభ్యులు ప్రభుత్వం పైన ఒత్తిడి తెస్తారని అనుకొన్నాను కానీ వారు మమ్మల్ని విమర్శిస్తారని అనుకోలేదు. ఇది చాలా బాధాకరం. ఇక్కడ ఉన్న అంకెలు నేను చెప్పినవి కాదు, నేను చెప్పిన అంకెలయితే మీరు బాధపడాలి, కాని ఇవి సాక్షాత్తూ మంత్రిగారు ఇచ్చిన అంకెలు. ఇదే సభలో ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ 2004-05 లో ప్రభుత్వం కేటాయించింది 860 కోట్ల రూపాయలు, ఖర్చు పెట్టింది 778 కోట్లు. అంటే 82 కోట్ల రూపాయలు తక్కువ ఖర్చు పెట్టారు. 2005-06 లో కేటాయించింది 1020 కోట్లు అందులో ఖర్చు పెట్టింది 662 కోట్లు 358 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టలేదు. 2006-07 లో కేటాయించింది 1553 కోట్లు అయితే అందులో ఖర్చు పెట్టింది 952 కోట్లు మాత్రమే అంటే ఖర్చు పెట్టనిది 591 కోట్లు 2007-08 సంవత్సరంలో 17019 కోట్ల రూపాయలు కేటాయించి సెప్టెంబరు వరకు ఖర్చు పెట్టింది 369 కోట్లు. అంటే మూడు సంవత్సరాల్లో బడ్జెటులో కేటాయించి, ఖర్చు పెట్టకుండా డైవర్ట్ చేసినవి గానీ, ఖర్చు పెట్టకుండా మిగిలి పోయింది గానీ 1100 కోట్ల రూపాయలు. కానీ 2003-04 లో 807 కోట్ల రూపాయలు కేటాయించి 829 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. 2004-05 లో 778 కోట్లు ఖర్చు పెట్టారు. ఒక వేళ ఎన్నికల కోసం మేము ఖర్చు పెట్టామని అనుకొన్నా దాన్ని మీరు హర్షించాలి.

ఆనాడు మా ప్రభుత్వం యస్.సీ ల కోసం 50 శాతం ఇండ్లు రిజర్వ్ చేసింది. ఎక్కడ ఇళ్లు కట్టినా తప్పనిసరిగా 50 శాతం వారి కోసం రిజర్వేషన్ ఉండాలని పెట్టాం. కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ రోజు యస్.సీ లు ఇళ్లు కట్టుకొనే పరిస్థితిలో లేరు. ఇది వాస్తవం, ఒక్క సారి ప్రభుత్వం కట్టించిన ఇళ్లలో ఎంత మంది యస్.సి లు ఇళ్లు కట్టుకున్నారో చెక్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. అంతే కాకుండా యస్.టీ. లు కూడా ఈనాడు ఇళ్లు కట్టుకునే పరిస్థితి లో లేరు. వారికి వచ్చే కూలీ రోజుకు యాభై రూపాయలు, కొంత మందికి ఆ కూలీ కూడా రావడం లేదు. కాబట్టి వారు యాభై వేలు లేదా అరవై వేల రూపాయలు తెచ్చుకొని ఇళ్లు కట్టుకొనే పరిస్థితి లో లేరు. ఈ వాస్తవాన్ని మీరు గుర్తించ కుండా మేము ఇళ్లు కట్టిస్తున్నాం, పెన్షన్లు ఇస్తున్నాం అని మాయ మాటలు చెబుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకొని అన్ని సంఘాల వారు దామాషా వారీగా జనాభా దామాషాకు అనుగుణంగా మాకు డబ్బులు కేటాయించండి, సబ్ ప్లాను తీసుకు రమ్మని దానికి నోడల్ ఏజెన్సీ తీసుకు రమ్మని డిమాండ్ చేసే పరిస్థితి వచ్చింది. ఈనాడు ప్రభుత్వం అస్పష్టంగా జీఓ జారీ చేసారు. అందుకనే మేము దీన్ని గట్టిగా వ్యతిరేకించాం. అందరము కలిసి గట్టిగా ఆందోళన చేసాం. ఎప్పటికప్పుడు రివ్యూ చేసుకుంటూ ఒక వేళ గానీ ఖర్చు పెట్టలేక పోతే వేరే వారు ఎవరన్నా ఖర్చు పెడితే అది కూడా యస్.సీ., యస్.టీ. ల కోసం దాన్ని డైవర్ట్ చేయమని ప్రభుత్వం చెప్పింది. ఆ పద్ధతి కరెక్టు కాదు. ఆ విధంగా డబ్బులు ఖర్చు కావడం లేదు. అందుకని యస్.సీ, యస్.టీ. సబ్ ప్లాను ఉండాలి, దీనికి నోడల్ ఏజెన్సీ ఉండాలి, ఆ నోడల్ ఏజెన్సీ కి కూడా ఫైనాన్స్ సెక్రటరీ ఉండాలి అని తెలుగుదేశం పార్టీ స్పష్టంగా డిమాండ్ చేస్తున్నది. ఒక వేళ డబ్బులు ఆ సంవత్సరం ఖర్చు పెట్టలేక పోతే ఆ డబ్బులు వచ్చే సంవత్సరం కూడా ఖర్చు పెట్టడానికి వీలు ఉండాలి కానీ, ఆ డబ్బులు మురిగి పోకూడదని మా పార్టీ తరఫున స్పష్టంగా చెబుతున్నాం. ఆ రకంగా చేయడం వలన వారికి ఎంతో ఉపయోగం ఉంటుంది. కానీ ఈ ప్రభుత్వం యస్.సి., యస్.టి. ల బడ్జెటు నుంచి మొత్తం MLA గ్రాంట్లకు కూడా ఆ డబ్బులు మళ్లిస్తున్నది తప్ప యస్.సీ, యస్.టీ. ల కోసం ఉంచడం లేదు. గత రెండు సంవత్సరాల్లో కేంద్రం నుంచి రావాల్సిన సుమారు 647 కోట్ల రూపాయల డబ్బును తెప్పించలేక పోయారు. 2007-08 లో 407 కోట్లు రూపాయలు రావాల్సి ఉంటే ఇప్పటికి వచ్చింది 96 కోట్ల రూపాయలు మాత్రమే. ఈ సమస్యలన్నిటి మీద మేము ప్రభుత్వాన్ని ఆలోచించమని కోరుతున్నాము.

ప్రతి యేటా ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతున్నది. ఈ మూడు సంవత్సరాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి సుమారు 28 వేల కోట్ల రూపాయలు ఆదాయం పెరిగింది. కేంద్రప్రభుత్వానికి 2003-04 కంటే నాలుగు లక్షల కోట్ల రూపాయలు అదనంగా ఆదాయం వచ్చింది. ఆ డబ్బును మనం పేద వారి కోసం ఖర్చు పెట్టాలి. ఎక్కువ మంది పేదవారు గిరిజనుల్లో షెడ్యూల్డు కులాల్లో, వెనుకబడిన తరగతుల్లో, మైనార్టీలలో ఉన్నారు. ఆ డబ్బును వీరందరి కోసం ఖర్చు పెట్టాలని మేము డిమాండ్ చేస్తునాం. అందుకని యస్.సీ, యస్.టీ. ఉప ప్రణాళిక కు తప్పనిసరిగా నోడల్ ఏజెన్సీ పెట్టాలి. నోడల్ ఏజెన్సీ లో ఫైనాన్స్ సెక్రటరీ మెంబరుగా ఉండాలి. మొత్తం ప్లానింగ్ చేసుకునే అధికారం వారికి ఇవ్వాలి. ఖర్చు కాని డబ్బుల్ని రీఅప్రాప్రియేషన్ చేసుకునే అధికారం ఆయనకి ఇవ్వాలి. ఇప్పటికి నాలుగు బడ్జెట్‌లు అయిపోయినాయి. ఇంక మిగిలిన ఒక్క బడ్జెట్ లో అయినా ఈ పని చేయాలి.

(ఇంకా ఆరు బడ్జెట్‌లు ఉన్నాయని అంటూ కాంగ్రెసు సభ్యులచే అంతరాయం)

మళ్లీ మేము అధికారం లోకి వస్తాం, ఇంకా ఆరు బడ్జెట్‌లు ఉన్నాయని కలలు కంటూ ఉండండి, మీరు చేసే పనులు చూస్తూ ఉంటే మళ్లీ మీరు అధికారం లోకి వచ్చే సూచనలు కనబడడం లేదు.

నోడల్ ఏజెన్సీ లో కొన్ని నిబంధనలు పెట్టాలి. నోడల్ ఏజెన్సీ నిబంధనలను అమలు చేయడం లో జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో, డివిజన్ల స్థాయిలో కొన్ని కమిటీలు వేసి ఎప్పటికప్పుడు దీని పని తీరును సమీక్ష చేయవలసిన అవసరం ఉంది.

మ. 2.10

ఎప్పటికప్పుడు ఇవ్వన్ని కూడా సమీక్ష చేయవలసిన అవసరం వుంది. రెండవది అసైన్డ్ లాండ్ ఉన్నాయి. మేము అదే కోరాము. ఆ రోజు SC, ST ల కోసం మేము అసైన్డ్ భూములు ఇచ్చాం. ఆ రోజు ఎందుకు అసైన్డ్ భూములు ఇచ్చామంటే ఆ భూములన్ని వారు వేరే వారికి అమ్మేసుకుని వేరేవారికి ట్రాన్సఫర్ అయినా వారికి తిరిగి వచ్చే విధంగా అసైన్డ్ భూముల పేరుతో ఇచ్చాం. ఈ రోజు ఈ భూములన్ని లాగేసుకో వడానికి ప్రయత్నం చేస్తున్నారు. అది కరెక్టు కాదు. ఇది కూడా యస్‌సి ల కోసం మాట్లాడుతున్నాం కాబట్టి ఆ భూములు వేరే వారి దగ్గర ఉంటే అవి వెంటనే తీసుకుందాం. తీసుకుని యస్‌సి, యస్టీలకు అసైన్డ్ భూముల పేరుతో కాకుండా పర్మినెంట్‌గా పట్టాలు ఇద్దాం. ఆ విధంగా వారికి ఉపయోగపడుతుంది. మరో ప్రక్కన ఇంటి జాగాలు లేకుండా వారు చాలా అవస్థలు పడుతున్నారు. ఇంటి జాగాలైతే ప్రభుత్వం ఆక్షన్ వేస్తున్నారు. ఫస్ట్ మీరు పేదవారికి ఇంటి స్థలాలు ఇవ్వడానికి ఆలోచన చేయండి. ఇచ్చిన తరువాతనే మిగిలిన స్థలాలను వేలం వేయండి. ఎక్కడా ఎవ్వరికి భూములు ఇవ్వలేదు. హైదరాబాద్‌లో అయితే మీరు అన్ని స్థలాలు అమ్ముకుంటున్నారు. అమ్ముకోవడం మానండి. పేద వారికి ఇళ్ళు ఇవ్వండి. ఇంటి జాగాలు ఇవ్వండి. తరువాత మీరేమైనా ఆలోచించండి, అది చేయకుండా ఉండడం మంచిది కాదు. అందుకొని చాలా స్పష్టంగా ప్రభుత్వాన్ని నేను కోరేది ఒకటే. మీకు ఎంత సిన్సియారిటి ఉందో మీ మెంబర్సు చూపిస్తున్నారు. ముఖ్యమైన సబ్జెక్టు గురించి ఇక్కడ మాట్లాడుతుంటే మీరందరు వెళ్ళిపోయారంటే దానిని బట్టి మీకు అర్ధమౌతుంది. మీకు సిన్సియారిటి లేదు. అందుకని నేను ఒక నోడల్ ఏజన్సీని క్రియేట్ చేయమని, Finance Secretary ని మెంబరుగా పెట్టమని ఇవ్వన్ని కూడా carry forward క్రింద వారి యొక్క జనాభా ప్రాతిపదిక క్రింద వాళ్ళకు funds create చేయాలని, ఖర్చు పెట్టాలని, ఖర్చు కాకపోతే రాబోయే సంవత్సరానికి re-appropriation లో ఆ డబ్బును automatic గా తీసుకురావాలని నేను కోరుతూ ఎక్కడికక్కడ కమిటీలు పెట్టి వాటి ద్వారా మానిటర్ చేయాలని మరొక్కసారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : మేడమ్, ఒక వైపు ఈ అణ గారిన వర్గాలకు సంబంధించిన వారి అభ్యుదయం కోసం, వారి ఆర్ధిక పరిస్థితి మెరుగుదల కోసం చర్చ జరుగుతుంది. నోడల్ ఏజెన్సీ క్రింద జీవో నెం. 117, 118 ఇచ్చారు. ఇంతకు ముందే నేను చెప్పినట్లు అసలు ఏ విధంగా ఇది ఉపయోగపడుతుంది? పనులు లేవు. నిరుపయోగంగా ఉంటుందని, KVPS కుల వ్యవస్థ నిర్మూలన కోసం తదితర ధళిత సంఘాలు అందరు కలసి హైదరాబాదు వస్తే వారిని పాపం జానారెడ్డి గారు ఉక్కు పాదం పెట్టి తొక్కే విధంగా విపరీతమైన లాఠి చార్జి చేయించి , అరెస్ట్‌లు చేయించి నానా బీభత్సం చేస్తున్నారు. అన్నం పెట్టమని అన్న వస్త్రాలు కోసం వాళ్ళు వస్తే ఉన్న వస్త్రాలు ఊడపీకించే కార్యక్రమంలో జానారెడ్డి గారి డిపార్టుమెంటు తయారైతే ప్రభుత్వం ఎటువైపు పోతుందమ్మా. ఇది చాలా అన్యాయంగా వుంది. ఒక వైపు అసలు వారు ప్రకటన చేసినారు. ముఖ్యమంత్రి గారు సభలో లేరు. ఇది అన్యాయంగా ఉన్న ది. అసలు ఈ దళితుల మీద ఈ రకమైన వంటి ప్రేమ ఉంటే ధృత రాష్ట్రకవి లాగా ఉంది. ఏమిటమ్మ ఇది.

శ్రీ పి. సుభాస్‌చంద్రబోస్ : మేడమ్, సభలో వివిధ పక్షాలకు చెందినటువంటి నాయకులు , అదే విధంగా మాపార్టీకి చెందిన ధళిత శాసన సభ్యులు ఉన్నారు.

మేడమ్ డిప్యూటి స్పీకర్ : మంత్రి గారు సమాధానం చెబుతున్నారు వినండి. ఎవ్వరో ఒకరు మాట్లాడండి.

(తెలుగు దేశం, సిపిఐ పార్టీ సభ్యులు పోడియం వద్దకు వెళ్ళి ముఖ్యమంత్రి గారు రావాలి అంటూ నినాదాలు చేశారు)

ఇక్కడ నిలబడి అరిస్తే సమాధానం వస్తుందా. మీరు కూర్చోండి. ఇక్కడెందుకు? మర్యాద గా మాట్లాడం నేర్చుకొండి.

శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్ : సోషల్ వెల్‌ఫేర్ మంత్రి గారూ ఉన్నారు. మేము మాట్లాడిన తరువాత అప్పటికి సాటిస్‌ఫై కాకపోతే అప్పుడు ముఖ్యమంత్రి గారు సభకు వచ్చి మాట్లాడుతారు.

(అంతరాయం)

మేడమ్ డిప్యూటి స్పీకర్ : దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

సభను రేపటకి వాయిదా వేస్తున్నాను.

(The House then adjourned at 2.18 P.M. to meet again at 8.30 A.M. on Friday, the 16th November, 2007. )